# MIDDLECLASS MELODIES

(Telugu)




**Story - Dialogues**

**Janardhan Pasumarthi**

**Screenplay**

**Janardhan Pasumarthi - Vinod Anantoju**

1 EXT/INT. GRUHAPRAVESAM HOUSE - MORNING 1

Black Screen మీద Titles పడుతున్నాయి.

Background లో Sound story start అవుతుంది. ఒక ఇంట్లో గృహప్రవేశం జరుగుతున్న atmosphere సౌండ్స్ వినిపిస్తున్నాయి.

పిల్లలు పైకి కిందకి అవుటిచ్చుకునే ఆట ఆడుకుంటున్నట్టు, అప్పుడే ఇంటికి వచ్చిన వాళ్ళు "ఎంత square ft వచ్చింది ఇల్లు? బానే చేయించారే వుడ్ వర్క్ ఎంత పడింది మొత్తం?" అని మాట్లాడుకుంటున్నట్టు వినపడుతూ ఉంటాయి.

ఇంతలో శీను గొంతు కొంచం హడావడిగా నడుస్తున్నప్పుడు మాట్లాడుతున్నట్టు ఉంటుంది.

శీను
రేయ్ కిరణు, కాస్త ఆ youtube లో మేళం బెట్టరాదు అట్టా గేములుబోములు ఆడుకునేబదులు? పద్మా ఆ ఆదిలష్మి ఏంజిమ్మిందే అసలు?

మేళం Music starts.

శీను (CONT'D)
కసువంతా అట్టగే పడి చచ్చింది. ఇంకోసారి చిమ్మిచ్చు. కొండల్రావ్ వాళ్ళు ఇంకా టిఫెన్ తేలా?? ఏడవుతుంటే!! ఫోన్ చెయ్యి ఒకసారి...

పద్మ
ఆ పనులు నేను చూస్కుంటా గాని ముందక్కడ ఆవు పేడ వెయ్యట్లేదు. దాని సంగతి చూడండి.

"వీళ్ళ దుంపలు తెగ" అని గొణుక్కుంటూ మెట్లు గబగబా ఎక్కుతున్న శబ్దం. సడన్ గా గొంతు పెద్దది చేస్తాడు.

శీను
ఏందీ ఇయ్యాల ఎస్తదా ఇది పేడ? అవతల టయిం దాటి పోతంటే ఇది ఇంకా పేడ ఎయ్యక పోతే ఎట్టా? సరిగా మేత బెట్టావా అసల?

ఆవు తెచ్చిన వాడు
ఏందీ అట్టా మాట్లాడతారు? బరీతుగా పెట్టా రాత్రే.

అతను మాటలు పూర్తి కాక ముందే మధ్యలో ఎవర్నో చొక్కా పట్టుకుని లాగినట్టు

శీను
రేయ్ కిరణు, ఏడికి రా పోతన్నావ్?

కిరణు
పెదనాన్న, అర్జెంటు పెదనాన్న. bathroom కి వెళ్ళాలి

శీను
ఆవు పేడ ఎసేదాక పైన బాత్రూంలు వాడకూడదు. కిందకి పో

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

ఆవు తెచ్చిన వాడితో

శీను (CONT'D)
పేడ వెయ్యకపోతే ఏదో పుల్ల పెట్టి పొడుస్తారు
కదా.. పోడువ్..!

ఆవు తెచ్చిన వాడు
ఏందండె, గదుముతారు అట్టా? దానికోచ్చినప్పుడు
ఏస్తది.

శీను
దానికోచ్చినప్పుడు వేసే కాడికి నీకు
డబ్బులియ్యడం ఎందుకు దండగ? ముహూర్తం
టైం దాటిపోతంటే!

ఆవు తెచ్చిన వాడు
ఇంక అట్టంటే ఏం చెవుతాం? మీరు ఇప్పుడు
తింటే ఎప్పుడు దొడ్డికి పోతారో చెప్పగలరా?

శీను
ఎందుకు చెప్పలేనూ?? పొద్దున్నే ఎనిమిది కల్లా
వచ్చేస్తది నాకు.

ఆవు తెచ్చిన వాడు
మరి దాన్నే అడగండి ఎప్పుడు వస్తదో దానికి

గొడవ లాగా వాయిస్ పెద్దవి అయిపోతాయి. ఫంక్షన్ కి వచ్చిన ఒకాయన
మధ్యలో కలగజేసుకుని

పర్సన్ 1
ఇయన్నీ ముందు చూసుకోవాలి కదా? అన్నాయ్
డబ్బులియ్యబాకు ఈడికి.

ఆవు తెచ్చిన వాడు
ఆవు ని తెచ్చేసాక డబ్బులు ఇయ్యకపోతే ఎట్టా?

పర్సన్ 1
తీసుకుబో నీ ఆవుని. టయంకి పేడ ఎయ్యదు
గాని టైంకి డబ్బులు మాత్రం కావాలి. ఇంకో
ఆవుని తెచ్చుకుంటాం

ఈ గొడవ మధ్యలో ఎవరో అరుస్తారు

సత్యం
ఆగండాగండి ఇది పేడేస్తంది

Black screen మీద titles అయిపోయాయి. Sound story అయిపోయి
Visual start అవుతుంది.

Visual open చేస్తే ఆవు రెండు కాళ్ళ సందు లో నించి పేడ పిచ్క్ అని
పడుతుంది. అందరూ ఆత్రంగా ఎదురు చూస్తున్న expression ఇస్తారు.

సత్యం (CONT'D)
సరే ఇంక అసలు పని అయిపోయింది గా..
కొత్తింట్లో కాలు బెడుతూ కొట్టుకోడాలు ఎందుకు
కానీండి ఇంకా

(CONTINUED)

Created using Celtx

అంటూ ఆవుని ఇల్లంతా తిప్పిస్తారు. ఆవు ని తిప్పుతూ ఉన్నప్పుడు ఆ ఇంటి atmosphere అర్థమవుతుంది. పూజ మొదలవుతుంది. కిరణు గాడు బాత్రూం కి పరిగెడతాడు.

మొదటి అంతస్తులో గృహప్రవేశం. కింద ఆల్రెడీ ఉన్న పాత ఇంటి మీద పైన ఇంకొక ఇల్లు వేసారు.

ఆవును తిప్పేసి కిందకి తీస్కెల్తూ ఉంటారు. మెట్లు చాలా ఇరుకు గా ఉంటాయి. ఆవు అతి కష్టం మీద పడుతుంది. అది దిగడానికి పెద్ద టాస్క్ లా ఉంది.

కింద ఇంట్లో సామాన్లు పైకి తీసుకొచ్చి లోపల పెడుతున్నారు. చిన్న చిన్న సామాన్లు మెట్ల మీద తీసుకెళ్తున్నారు. పెద్ద సామాన్ల కోసం ఒక బల్ల తాళ్ళతో కట్టి, పైకి లాగుతున్నారు.

పూజ పూర్తయ్యింది. మేళం music stops.

శీను, సత్యం మెట్లు దిగుతున్నారు. సత్యం శీను తో అంటాడు..

సత్యం (CONT'D)
ఎరా శీను, ఈ సామాన్లూ అయ్యి రేప్పు సర్దుకోవచ్చు కదా! ఇయ్యాలె పెట్టుకున్నావే డబల్ పని!

శీను
రేపంటే కూలోళ్ళని పెట్టాలి.. ఇవ్వాళయితే మనోళ్ళున్నారుగా..

అని.. గృహప్రవేశానికి వచ్చిన చుట్టాల కుర్రాళ్ళతో పనులు చేయిస్తుంటాడు.

శీను (CONT'D)
రేయ్ ఎంకటేశూ.. పైకి బోయి తాడు లాగు పో..

అని మళ్ళీ సత్యం వైపు చూసి

శీను (CONT'D)
అందరం కలిసి చేసుకుంటే గంటలో అయిపోద్ది!

కింద ఇంటి గుమ్మంలోంచి ఒక బామ్మ ఒక పిల్లోడి చెయ్యి పట్టుకుని రొప్పుతూ బయటికి వచ్చింది. ఆవిడ 100kg ఉంటుంది. భారి శరీరం. వచ్చి అక్కడే ఉన్న కుర్చీలో కూలబడుతుంది.

ఆ పిల్లాడు బీరువాని పైకి లాగుతున్న బల్ల వైపు చూస్తున్నాడు. ఆమె చేతి కర్రతో వాడి ముడ్డి మీద పొడిచి

బామ్మ
రేయ్.. ఆ మంచినీళ్ళు సీసా ఇటు దే

పిల్లోడి చేతిలో ఉన్న సీసా ఇస్తాడు.

సత్యం బామ్మ వైపు, మెట్లవైపు చూసి

సత్యం
మెట్లన్నా కొంచెం పెద్దయి కట్టిస్తే నీసొమ్మేం పోయింది రా? మీ అమ్మని ఎట్ట తీసుకెళ్తావు పైకి? ఆవుకే కష్టం అయింది దూరటం. ఇంకా ఆమ యాడ పట్టుద్ది ఈ బుడ్డి సందులో..

(CONTINUED)

CONTINUED: 4

శీను నడుస్తున్నవాడు ఆగి, బామ్మ ని చూసాడు. మెట్లని చూసాడు. నిజమే సత్యం చెప్పింది. ఆవిడ ఆ సన్న మెట్ల సందులో పట్టదు. ఒకవేళ పట్టినా అన్ని మెట్లు ఎక్కలేదు.

శీను పక్కన బీరువా ని పైకి లాగుతున్న బల్లని చూసాడు. ఎదో ఐడియా వచ్చింది. శీను అక్కడే ఉన్న ఒక కుర్రాడికి బామ్మని చూపిస్తూ ఎదో చెప్పాడు.

శీను తన గురించే ఎదో దిక్కుమాలిన ఆలోచన చేస్తున్నాడు అని బామ్మకి అర్థం అయ్యింది.

ఆ కుర్రోడు బామ్మ దగ్గరికి వచ్చి,

కుర్రోడు
బామ్మ లేస్తావా ఇంక? కుర్చీ బల్ల మీద వెయ్యాలి

వెంటనే కర్ర వాడి వైపు చూపించి అక్కడే ఆగ మన్నట్టు పెట్టి

బామ్మ
కాళ్ళు విరుగుతాయ్ ముండా కొడుకుల్లారా దగ్గరికి వచ్చారంటే

రొప్పుతుంటుంది. కర్ర వాడ్ని దగ్గరికి రానీకుండా పెడుతుంది.

బామ్మ (CONT'D)
నేనేమైనా బీరువా అనుకున్నారా తాడు కట్టి పైకి లాగటానికి? మీ తాడు ముడి పెట్ట. ఆమైన పడితే పట్టుకునేదేవరు.

మొహం లో కంగారు. మంచినీళ్ళు తాగుతుంది మళ్ళీ. ఇంతలో శీను కూడా వచ్చి

శీను
అమా, మేవంతా ఉన్నాం కదా పట్టుకోడానికి. అయినా ఈపైదాకే గా. ఎంతెత్తుంది పా

అంటూ లేపుతాడు. కుర్రోడు కుర్చీ తీసుకుని బల్ల మీద పెట్టి తాడు కడుతూ ఉంటాడు.

బామ్మ
ఈ పైకి కాదు. పూర్తిగా పైకి పంపేలా ఉన్నారు. కొంచెం గట్టి వాళ్ళనన్నా పెట్టండి. ఈ బక్క పీనుగలు ఎం ఆపుతారు రా నన్ను?

గోనుకుతూ ఉంటుంది ఇంకా. బామ్మని బల్ల మీద కూర్చోపెడతారు.

బామ్మ (CONT'D)
నేను కాశి చూడకుండా పైకి పోయేది లేదు చెప్తున్నా.

శీను
సరే మా. ఈ సెలవలకి పోదాం లే కాని

బామ్మ
అంటే నన్ను పైకి పంపాలని అంత తొందరగా ఉందా మీకు

(CONTINUED)

శీను
మా. నీతో ఏ మాటన్నా పేచీలే. రేయ్
రాహులూ..

పై నుంచి రాహుల్ కిందకి తొంగి చూసాడు.

రాహుల్
ఆ నానా..

శీను
గట్టిగ పట్టుకోండ్రా తాడు.. ఆ.. జాగర్తగా
లాగండి.. వదలమాకండి.

పైన నలుగురు కురాళ్ళు కలిసి పైకి లాగడం మొదలెడతారు.

రాహుల్
బామ్మా.. నువ్వు బరువు తగ్గాలే!!

వణుకుతున్న గొంతుతో అంటాడు. అందరు నవ్వారు. బామ్మ విష్ణు సహస్రనామం చదువుకుంటూ ఉంటుంది.

బామ్మ
"శాంతాకారం భుజగశయనం పద్మనాభం
సురేశం... విశ్వాధారం గగనసదృశం మేఘవర్ణం
శుభాంగమ్"

బల్ల నేల మీద నుంచి గాల్లోకి లేవగానే ఒక్కసారిగా కుదుపు వస్తుంది. బామ్మ ఆ సహస్రనామంలో ఉన్న పదాలు తిడుతున్నట్టు నొక్కి చెప్తుంది voice pitch high చేసి.

ఇలా కుదుపులు వచ్చినప్పుడు pitch పెంచుతూ చదువుతూ ఉంటుంది.

పిల్లలు వాళ్ళు బామ్మా ని చూసి నవ్వుకుంటూ ఉంటారు. Photographer బామ్మని ఫోటోలు తీస్తున్నాడు.

Frame లోంచి బామ్మ కూచున్న బల్ల ఊగుతూ ఊగుతూనే పైకి వెళ్తుంది. అదే style లో ఊగుతూ ఊగుతూ కింద నించి "Middle Class Melodies" టైటిల్ కూడా పడుతుంది.

Background Music Full on.

2 EXT/INT. KONDALARAO HOUSE - MORNING 2

కొలకలూరు. సూర్యుడు అప్పుడే వస్తున్నాడు.

కొండలరావు ఇంటి ముందు ఒక ఆటో ఆగి ఉంది. బయట వసార్లో ఒక మూల కుక్క పడుకుని ఉంది.

లక్ష్మి హడావడిగా బయటికి వచ్చి ఆటో లో పెద్ద హాట్ బాక్స్ లు పెట్టి లోపలి వెళ్ళింది. లోపల్నించి పెద్ద పెద్ద అరుపులు వినిపిస్తూ ఉంటాయ్.

కొండలరావు
టయం ఏడు దాటతన్నా.. ఇంకా చట్నీ
అవ్వలా... టిఫెన్ లు భోజనాల టైం కి
తీస్కెల్లండి. అవతల మల్లికార్జునరావోల్లకి
పార్సెల్లు

(MORE)



Created using Celtx

కొండలరావు (CONT'D)
వేళ్ళలా.. ఇవతల గృహప్రవేశానికి అవ్వలా..

ఏద్దైనా పెద్ద ఆర్డర్లు ఉన్నప్పుడే ఇంట్లో అందరికీ బద్ధకాలు పుట్టుకొస్తాయ్.

రాఘవ లోపల కిచెన్ లో పెద్ద బాండీలో బొంబాయి చట్నీ చేస్తూ ఉంటాడు. గెంట తిప్పుతూ ఉంటాడు. అది కొండలరావు చూసి.. వాడి వైపు వెళ్తూ

కొండలరావు (CONT'D)
గంట నించి తిప్పుతున్నాడు ఆ గెంట.. ఆరింటికి కరెంటు పోద్దని తెలీదు నీకు? నీ పాటికి నువ్వు ఆ బొంబాయి చట్నీ చేస్తా కూర్చుంటే మిగతా పన్లు ఎవడు చేస్తాడు?

రాఘవ
నువ్వు చెయ్యొచ్చుగా!? నిద్ర పోకపోతే ఏం?

గంటె తిప్పుతూనే చాలా నార్మల్ గా చెప్తున్నాడు

కొండలరావు
నేనేసే కాడికి ఇక నువ్వెందుకు! నిద్రపోతానే ముప్పై ఏళ్లు నడిపానా హొటల్ ని? చాల్లే తాలింపు వెయ్యింక.

రాఘవ
బొంబాయి చట్నీ గురించి నువ్వు నాకు చెప్పక్కర్లా.. నువ్ పోయి నీ పని జూస్కో

కొండలరావు
అబ్బో చేసావ్ లేవయ్యా బోడి చట్నీ.. నువ్వు నేర్చుకున్నదే మీ అమ్మ దగ్గర.. నాకు చెప్పకు.

బయట్న అంజయ్య పాల క్యాన్ లు సైకిల్ మీద పెట్టుకుని వచ్చాడు. ఆయన పై జేబులో ఉన్న ఫోనులోంచి ఏదో పాత పాట వస్తోంది.

లక్ష్మి ఇంటి వెనక రోట్లో నుంచి పిండి గిన్నె లోకి తోడి వంట గదిలో పెట్టి, పాల గిన్నె బయటికి తీసుకెళుతూ..

లక్ష్మి
అరవబాకు పొద్దున్నే!! ఇంత గొంతేస్కోని ఆడి మీద బడ్డావ్!

కొండలరావు
నువ్ పో.. నీ తల్ల పెడతా రోట్లో... చట్నీ కాదు. నా సంగత్తెలీదు.. ఎవనుకున్నావ్

లక్ష్మి
తెలీకేం.. ఊరంతా తెలుసు నీ సంబడం

గొణుక్కుంటూ వెళ్తుంది లక్ష్మి. అంజయ్య పాల గిన్నెలో పాలు పోస్తూ

అంజయ్య
పొద్దున్నే మొదలుబెట్టినట్టున్నాడుగా కొండల్రావ్..

లక్ష్మి నవ్వుతుంది..

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

అంజయ్య (CONT'D)
ఊళ్ళో ఎవరూ కోడి కూతకీ అలారం మోతకీ నిద్ర
లేవట్లా.. ఈన గొంతుకు లేస్తన్నారు.

అని నవ్వుతాడు. లక్ష్మి ఏదో అనే లోపు లోపల్నించి

కొండలరావు
ఎరా అంజియ్య.. ఎదో అంటన్నావు ఏందీ??

అంజయ్య
నీ ఎమ్మా నేనేవన్నాను?? నీ గొంతు ఊళ్ళో వాళ్లకి
సుప్రభాతం లాగా అంటన్నా అంతే.

CUT

3 EXT/INT. GRUHAPRAVESAM HOUSE - MORNING 3

గృహప్రవేశం బయట షామియానా కింద కుర్చీల్లో కూచుని నాగేశ్వరావు, కమల,
పద్మ తో మాట్లాడుతూ ఉంటారు. Background లో సామాను shifting
జరుగుతోంది. పిల్లలు ఆడుకుంటున్నారు.

నాగేశ్వరావు
మేవూ మా ఇంటి పైన ఇట్లగే వేద్దాం
అనుకుంటున్నాం.

కమల
ఆ రెండేళ్లుగా అనుకుంటూనే ఉన్నాం.
అయినప్పుడు సంగతి

ఇంతలో శీను కంగారు గా వచ్చి పద్మతో

శ్రీను
ఏవే.. టిఫెన్ లకి ఫోను చెయ్యమన్నా. చేసా!?

పద్మ ఒక చేతిలో చీపురు, ఇంకో చేతిలో బకెట్ పట్టుకుని ఉంటుంది.

పద్మ
ఉన్న రెండు చేతుల్లతో ఎన్ని పన్లని చెయ్యాలి?
గృహప్రవేశానికి పెళ్లి చేసినంత హడావడి చేస్తారు
ఈయన..

అని నాగేశ్వరావు వైపు చూసి అంటుంది

శ్రీను
చేసే పని కంటే చెప్పే సాకులు ఎక్కువ దీనికి.

అని గొణుక్కుంటూ ఫోన్ తీస్తూ వెళ్తాడు. నాగేశ్వరావు శ్రీను వెనక వెళ్తాడు.

4 EXT/INT. KONDALARAO HOUSE - MORNING 4

కొండలరావు ఫోన్ మోగుతుంది.

కొండలరావు
లక్ష్మి.. ఇట్రా.. మాట

(CONTINUED)

లక్ష్మి
ఉండన్నియ్యి.. ఈ నెల డబ్బులు తెస్తా..

లక్ష్మి లోపలికి వెళ్తుంది. రాఘవ బొంబాయి చట్నీ చెయ్యటం అయిపోయింది. దాన్ని గిన్నెలోకి తీసుకుని బయటికి వెళ్తాడు ఆటో లో పెట్టడానికి.

కొండలరావు లక్ష్మికి ఫోన్ ఇస్తూ

కొండలరావు
శీను. నువ్వు మాట్లాడు.

అని ఇచ్చేసి.. స్పీకర్ ఆన్ చేసి నవారు మంచం మీద కూర్చుంటాడు.

లక్ష్మి
హలో... ఆ శీను చెప్పు

శ్రీను
ఎందోదినా చెప్పేది. ఇంత లేట్ అవుతున్నా టిఫెన్లు రాకపోతే ఎట్లా? ఉన్నాడా..

కొండలరావు సైగ చేస్తాడు. తలనొప్పి అని చెప్పు అంటాడు.

లక్ష్మి
ఈనకి ఒంట్లో బాలేక పడుకున్నారు. అయిపోయింది లే. మా రాఘవ వస్తున్నాడు. ఓ అరగంట లో వచ్చేస్తాడు.

శ్రీను
సరే.. తొందరగా పంపండి..(అయిష్టంగా)

అని పెట్టేస్తాడు. అప్పటికే అన్నీ ఆటోలో సర్దేసి ఉంటారు రాఘవ. గోపాల్ బండి వేసుకుని వస్తాడు అప్పుడే.

లక్ష్మి
అన్నీ వచ్చినట్టేనా? తొందరగా పొండి. అసలే లేట్ అయ్యింది. ఇంక మాట రాకూడదు మళ్ళీ

కొండలరావు
ఏందీ అంత తొందర ఆడికి. ఊరికే హడావడి తప్ప ఏమి లేదు..

అంజయ్య నవ్వుతాడు. లక్ష్మి వచ్చి డబ్బులిస్తుంది. సైకిల్ ఎక్కి బయలు దేరతాడు.

రాఘవ వాళ్ళు బైక్ ఎక్కి స్టార్ట్ అవుతారు. వెనక ఆటో follow అవుతూ ఉంటుంది. కుదుపుకి ఆటో లో ఉన్న గిన్నెలు ఒకదానికి ఒకటి కొట్టుకుని సౌండ్ వస్తాయి.

కొండలరావు (CONT'D)
చిన్నగా పోయి చావండి.. అన్నీ ఈడే పడేసేలా ఉన్నారు.

ఆ అరుపుకి కుక్క లేచి కూచుంది.

లక్ష్మి
కాసేపు అరవకుండా పడుకో పో. ఒకటే నస.

5 EXT. VILLAGE ROADS - MORNING 5

రాఘవ వాళ్ళు రోడెక్కి వెళ్తున్నారు. దూరంగా కొండలరావు గొంతు వినపడుతూనే ఉంది.

కొండలరావు
ఏందీ పడుకునేది!? ఒకటేమైన దోవలు కుడతంటే?? ఉన్న ఒక్క దోవతెర ఆడు పట్టుకుపోయాడు గా పైకి

రాఘవ
సందుల్లు దాటతన్నా మా నాన గొంతు చూడు.. ఎంత క్లియర్ గా ఇనిపిస్తందో!

6 EXT. VILLAGE ROADS - MORNING 6

ఊరి సెంటర్ మీదగా వెళ్తారు. ఊర్లో పొద్దున్నే ఉండే వాతావరణం establish అవుతుంది. Drone shot.

7 EXT. VILLAGE NEW ROADS - MORNING 7

రాఘవ వాళ్ళు ఊరి బయటికొచ్చారు. ఆ ఊరి నుంచి గుంటూరు వెళ్ళే highway కి వెళ్ళే దారి బాగా గతుకులు గా ఉంది. ఆ రోడ్ మీద రాఘవ వాళ్ళ బండి వెళ్తుంటే వెనక మొత్తం దుమ్ము లేస్తోంది.

సగం దూరం అంతా గతుకులు గతుకులు ఉంటుంది రోడ్. మిగతా సగం దూరం తార్ రోడ్ వేసేసి ఉంటారు. అక్కడే ఒక చోట మల్లికార్జునరావు, కాంట్రాక్టర్ కుర్చుని ఉంటారు.

మల్లికార్జునరావు
చతురు కాదు సుబ్రహ్మణ్యం... ఇంకో నెల్లాగితే వర్షాకాలం వచ్చేస్తది. ఇట్టాగే ఆలస్యం చేస్తే ఈ ఏసిన సగం రోడ్డు కూడా కుడిసి పోద్ది. బూతని కాదు.. వాస్తవం చెప్తున్నా

కాంట్రాక్టర్
కరెక్టే కాని.. గవర్నమెంటు పని.. ఒక్కోసారి ఫండ్స్ తొందరగా రిలీజ్ అవ్వవు..

రాఘవ వాళ్ళు అక్కడ ఆగుతారు. గోపాల్ రాఘవ బైక్ దిగుతూ

గోపాల్
పెదనానా.. ఏందీ కూలోళ్లు ఇంకా రాలా?

అని పార్సెల్ రెండు పొట్లాలు ఇచ్చి మిగతావి పక్కన పెడుతూ ఉంటాడు.

మల్లికార్జునరావు
ఆళ్ళు కూడా మనూరి రోడ్డు లాగే తయారయ్యార్రా. ఎప్పుడూ లేటే..

అని పక్కన కాంట్రాక్టర్ వైపు చూసి..

మల్లికార్జునరావు (CONT'D)
రండి మనం తినేద్దాం

అని పొట్లం విప్పి తీస్తూ.. రాఘవ వైపు చూసి

(CONTINUED)

CONTINUED: 2

మల్లికార్జునరావు (CONT'D)
ఎరా రాఘువా.. ఏంది సంగతి.

అని పక్కన కాంట్రాక్టర్ వైపు చూసి

మల్లికార్జునరావు (CONT'D)
నేను చెప్పానే.. మా వూర్లో బొంబాయి చట్నీ
అదిరిపోద్దని.. ఈడే చేసేది... రాఘువ

రాఘువ Face లో సిగ్గు + గర్వం. తన చూపంతా కాంట్రాక్టర్ తినే దాన్ని మీదే ఉంటుంది. కాంట్రాక్టర్ దోస తీస్కోని బొంబాయి చట్నీ లో ముంచి నోట్లో పెట్టుకుని... నములుతూనే

కాంట్రాక్టర్
బావుంది..

గోపాల్ బండి దగ్గరికి వెళ్తూ

గోపాల్
సరే పెదనానా, మేము బయలుదేరతాం.

రాఘువ వెనక ఎక్కబోతూ ఉంటాడు.

మల్లికార్జున
ఒరై.. నా ఫోన్ రిపేర్ అయిపోయిందా?

గోపాల్
ఆ అయిపొయింది పెదనాన్నా.. ఆనిక్క
తెచ్చిస్తా..

అని బండి స్టార్ట్ చేస్తారు. మల్లికార్జునరావు జేబులో చెయ్యి పెట్టి డబ్బులు తీస్తూ

మల్లికార్జునరావు
రాఘువా.. డబ్బులు..

రాఘువ
ఆనిక్క నాన్న చిట్టి కట్టడానికి వచ్చినప్పుడు
తీసుకుంటా అన్నాడు. మొన్న కూడా
ఇయ్యాలంట కదా!

మల్లికార్జునరావు
ఆహా.. సరే పొండి.. ఏంది గుంటూరు
ఇపుడు... హొటల్ చూస్కోడానికేనా?

రాఘువ షాక్

రాఘువ
అబ్బే.. అదేం లేదే.. ఫంక్షన్ ఒకటుంటే..
దానికోసం

కంప్లీట్ చేసే లోపు

మల్లికార్జునరావు
నాకు తెలుసులేరా...

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

అని నవ్వి కాంట్రాక్టర్ కి ఎదో చెప్తూ ఉంటాడు. వీళ్ళు స్టార్ట్ అవుతారు అక్కడ్నించి.

8 EXT. VILLAGE TO GUNTUR ROADS - MORNING 8

గోపాల్ బైక్ నడుపుతూ ఉంటె వెనక కూర్చుని రాఘవ ఎదో ఆలోచన లో ఉంటాడు. బైక్ మీద వెళ్తూ ఉంటారు కాబట్టి పెద్దగా మాట్లాడుతూ ఉంటారు. అరుస్తూ. గాలి డామినేట్ చేస్తుంది వాయిస్ ని.

రాఘవ
అరేయ్.. మీ పెదనాన కి ఎలా తెలిసిందిరా హోటల్ గురించి? నువ్వు చెప్పేసావా

గోపాల్
ఇది మరీ బావుంది. నాకేం పని. నీకు గుంటూరు లో హోటల్ పెట్టే ప్లాన్ ఉందన్ని ఊరందరికీ తెలుసు. అయినా ఇపుడు తెలిస్తే ఏమైంది...

రాఘవ
నీదేం బోయింది.. ఇది ఇలాగే మా నాన్న కి తెలిస్తే .. అంతే.. ఇంక అవ్వాయ్సువాయ్ లా లేస్తాడు

గోపాల్
అరేయ్.. కరెక్టు కంపారిసన్ రా... మీ నాన్న అవ్వయ్సువ్వాయ్ లాంటోడే...

అని నవ్వి...

గోపాల్ (CONT'D)
ఎంత ఫాస్ట్ గా కోపం తో లేస్తాడో అంటే ఫాస్ట్ గా తుస్సు మని దిగుతాడు.

రాఘవ
ఆ కాసేపయినా ఆ తిట్లు భరించలేం రా బాబూ. (కొంచెం pause ఇచ్చి) అయినా ప్రాబ్లం అది కాదులే. ఆయనకి నా చట్నీ మీద నమ్మకం లేదు.

గోపాల్
బొక్క లే రా.. మీ నాన్న భయమల్లా ఎక్కడ ఫెయిల్ అయిద్దో నువ్వు పెట్టాలనుకునే హోటల్ అని.. నేను సెల్ఫోన్ షాప్ పెట్టినప్పుడు కూడా ఇదే గోల. బ్రెయిన్ దొబ్బింది ఎవడు కొంటాడు ఆ చైనా ఫోన్ లు అన్నారు. మా పెదనాన ఒక్కడే నా వైపు నిలబడ్డది. పాతికెలు కూడా ఇచ్చాడు తెల్సా షాప్ కి.. ఇప్పుడు చూడు.. ఊళ్ళో ఎవడికి ఫోను కావాలన్నా మన దగ్గరికి రావాల్సిందే ఇంకోసారి మీ నాన్న ఏమైనా అంటే నా example ఎ చెప్పు.

రాఘవ
ఆల్రెడీ చెప్పా.. ఆడు ఉచ్చ తాగుతాడు.. నువ్వు కూడా తాగుతావా అన్నాడు.

గోపాల్ షాక్ అవుతాడు. నీ ఎబ్బా... అని తొడ మీద కొడతాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గోపాల్
మీ నాన్న గొంతుకి అడ్డు అదుపు లేదు.. ఏది బడితే అది మాట్లాడతాడు... అందరూ మీ నాన్న లాగా ఉంటారా? ముడ్డి కిందకి నీళ్లొచ్చినా అయ్యే ఆరతాయి లే అనుకుంటాడు కాని లేవను కూడా లేవడు.. రేపు షాప్ కి ఫోన్ కోసం వచ్చినప్పుడు చెప్తా..

రాఘువ
ఎడిసావ్ లే ముందు షాప్లు ఎతుకుదాం పదా...

గోపాల్
నేన్రాను దొబ్బెయ్

రాఘువ
ఎహే పదరా

గోపాల్
ఇంకోసారి నీతో వస్తే అప్పుడడుగు.. నువ్వూ మీ నాన్నా వెళ్లి ఎతుక్కోంది షాపులు.

9 EXT. GUNTUR NTR CIRCLE - MORNING 9

గుంటూరు enter అయ్యారు. బస్టాండు దగ్గర NTR Circle దగ్గర బండి ఆపాడు గోపాల్.

రాఘువ దిగి ఆటో వాడికి ఎదో చెప్పి డబ్బులిస్తాడు. ఆటో Old Club Road వైపు వెళ్తుంది. రాఘువ వాళ్ళు Jinnah Tower Center వైపు వెళ్తారు

Background మ్యూజిక్ స్టార్ట్ అవుతుంది.

( "The Guntur Song" - గుంటూరుని పరిచయం చేసే బిట్ సాంగ్ వస్తుంది)

10 EXT. GUNTUR ROADS - MORNING 10

రాఘువ గుంటూరులో హోటల్ పెట్టడానికి కావాల్సిన Commercial sheds వెతుకుతున్నారు.

11 EXT. GUNTUR ROADS SHED 1 - MORNING 11

అన్ని మెయిన్ సెంటర్స్ లో తిరిగి రేట్ లు కనుక్కుని హవాక్కవుతారు.

ఒక షెడ్ దగ్గర రేట్ కనుక్కుని తిరిగి వచ్చి బండి ఎక్కుతూ

రాఘువ
అరేయ్ ఏందీ రా ఈడు మరీ అంత చెప్తున్నాడు?

గోపాల్
ఆస్తులు కూడా రాయిచ్చుకున్టాదేమో

12 EXT. GUNTUR ROADS SHED 2 - MORNING 12

ఇంకొక షెడ్ దగ్గర

(CONTINUED)

CONTINUED: 2

రాఘువ
రాజధాని ఎక్కడో తుళ్ళూరు దగ్గర కదండీ?

షెడ్ ఓనర్
తుళ్ళూరుల్లో ఏముందయ్యా development అంతా
గుంటూరులో ఉంటె?

మొహం మాడ్చుకుని వెనక్కి తిరిగారు.

13 EXT. GUNTUR ROADS - MORNING 13

కాఫీ/టీ/లెమన్ టీ తాగుతారు. ఎండ కి చెమటలు. గుంటూరులోని రకరకాల food joints, అని major landmarks ని montages లాగా చూపిస్తాము. గుంటూరులోని జనాన్ని వాళ్ళ లైఫ్ స్టైల్ ని వీలైనంత పరిచయం చేస్తాము.

14 EXT. GRUHAPRAVESAM HOUSE - MORNING 14

ఆటో వాడు టిఫెన్ సామాన్లు గృహప్రవేశం లో పెట్టేసి వెళ్ళిపోతాడు.

15 EXT. GUNTUR ROADS - MORNING 15

గోపాల్ కి గుంటూరు కొట్టిన పిండి. సెంటర్లు అన్ని తిప్పి చూపిస్తున్నాడు. ఒక చోట రాంగ్ రూట్ లో పోనిస్తాడు. రాఘువ వెంటనే.

రాఘువ
నీయమ్మ.. గుంటూరులో మనుషుల కంటే ఆటోలే
ఎక్కువ ఉన్నాయిరా.. రేయ్ రాంగ్ రూట్ లో
ఎల్తన్నావ్ బే

గోపాల్
ఇది గుంటూరు రా.. ఇక్కడింతే!

16 EXT - RAGHAVA HOTEL - MORNING 16

ఒక 3-4 ప్లేస్ లు చూసాక ఒక షెడ్ ముందు ఆగుతారు. లో అంగెల్ లో చుస్తే ఆ షెడ్ ముందు ఒక చెట్టు అడ్డు ఉంది. ఏ విధంగా హోటల్ పెట్టుకోడానికి తీసుకునేదిగా లేదు. రాఘువ, గోపాల్ పక్క పక్కనే నిలబడి ఒకేసారి

రాఘువ
బావుంది

గోపాల్
బాలేదు

గోపాల్ షాక్ అయ్యి రాఘువ వైపు చూస్తాడు.

గోపాల్ (CONT'D)
ఇది నచ్చిందా? ఎం బావుంది రా అసలు. చెట్టు
అడ్డు ఉంది.. చూసావా... హోటల్ ఒకటి
ఉందని కూడా తెలీదు ఎవరికి. పైగా సెంటర్ లో
కూడా లేదు. మూలకి విసిరేసినట్టు ఉంది

రాఘువ
మొన్న మనం ఒక హోటల్ లో బిర్యాని
తిన్నాం. ఏంటది?

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్
బిలాల్

రాఘవ
ఆ బిలాల్. అదెక్కడుంది? సందులు గొందుల్లో ఉంది.. జనం చూసావ్ గా.. ఎట్లున్నారో? ఎగబడి తింటున్నారు. ఫుడ్ బావుంటే చెట్టు పుట్ట ఎదడ్డున్నా క్లిక్ అవుద్ది... నా చట్నీ బాగుంటద్ది ఆ డౌట్ అక్కర్లే.. అయినా మన budget లో ఇంక ఇలాంటివే వస్తాయ్ రా.

గోపాల్
నీయబ్బ.. తొందరపడకు. ఆకలేస్తుంది.. తిందాం పా..

రాఘవ ని అక్కడ నుంచి లాక్కుని వెళ్ళాడు.

17 EXT. SANKAR VILAS - MORNING 17

తిరిగి తిరిగి శంకర్ విలాస్ దగ్గరికి వస్తారు. లోపలికి వెళ్లేముందు బయటే నిలబడి ఇన్స్పిరేషన్ కోసం తల ఎత్తి ఆ పేరుని చూస్తాడు రాఘవ. Low angle shot.

("The Guntur Song" - సాంగ్ ఎండ్)

18 EXT. GRUHAPRAVESAM HOUSE - MORNING 18

రాహుల్ వాళ్ళు గిన్నెలన్నీ టేబుల్ మీద వరసగా పెట్టారు. అందరూ టిఫిన్ ల కి పైకి వస్తారు.

సత్యం
తొందరగా పెట్టండయ్యా ఆకలేస్తుంటే..

చూస్తే గిన్నెల్లో ఇడ్లీలు ఉన్నాయి, గారెలు ఉన్నాయి, బొండాలు ఉన్నాయి.. చట్నీ లేదు.

సత్యం (CONT'D)
ఒరేయ్ శీను.. చట్నీ లేదు ఇక్కడ చూడు!

శ్రీను కంగారుగా వస్తాడు.

19 INT. KONDALARAO HOUSE - MORNING 19

కొండలరావు అయిపోయిన paste tube ని బాగా మడిచి రాయితో దంచుతున్నాడు.

ఫోన్ వస్తుంది. ఈసారి కొండలరావే ఎత్తుతాడు

INTERCUTS BETWEEN KONDALARAO HOUSE AND GRUHAPRAVESAM HOUSE

శ్రీను
అన్నయా.. ఇంకోసారి మీ దగ్గర టిఫెన్లు ఆర్డర్ ఇస్తే నా చెప్పు తో నన్ను కొట్టు

కొండలరావు
సరే అలాగే చేద్దాం గాని.. ఏమైందో చెప్పు

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

శ్రీనుకి కోపం వచ్చేస్తుంది

శ్రీను
ఆ!!? ఏంటి తమాషాగా ఉందా? ఇడ్లీలు ..దోసలు పంపారు.. అందులోకి చట్నీ ఏది?

కొండలరావు షాక్. వెంటనే లక్ష్మి వైపు తిరిగి మెల్లగా

కొండలరావు
ఎవే.. చట్నీ ఆటో లో ఎల్లలేదా?

లక్ష్మి
ఎల్లిందే.. నేనే ఆటోలో బెట్టా..

కొండలరావు
వచ్చే ఉంటది శ్రీను.. ఓ సారి మా రాఘవ కి ఇయ్యి

శ్రీను
ఏడి? అసలు వస్తేగా వాడు. ఆ ఆటో వాడెవడో వచ్చాడు ఐటమ్స్ అన్నీ ఆడ పడేసి పోయాడు.

కొండలరావు సీరియస్.

శ్రీను (CONT'D)
అయినా నాదే తప్పు లే. ఏదో పాత గొడవలు మర్చిపోయి, మనోళ్ళని చెప్పి.. గుంటూరు లో ఇన్ని హొటల్స్ ఉన్నా.. మీకిచ్చా చూడు

కొండలరావు
ఉండు ఉండు.... నేను కనుక్కుంటా ఇప్పుడే..!

ఫోన్ కట్ అయినట్టు సౌండ్. పక్కనే నాగేశ్వరావు ఉంటాడు.

నాగేశ్వరావు
ఏమైంది శ్రీను ఇప్పుడు. ఎవర్నైనా పంపుతున్నాడా... కారప్పొడితో కానియ్యాలా

వెనక రాహుల్ వాటర్ గ్లాస్ పట్టుకుని ఫోన్ జేబులో పెట్టుకుని వస్తూ ఉంటాడు.

శ్రీను
అది చెప్తే గా. రాఘవ వచ్చాడు అంటాడే.

రాహుల్ వచ్చి..

రాహుల్
అమ్మ నిన్ను bp టాబ్లెట్ వేస్కోమంది. నేను ఇందాకే రాఘవ తో మాట్లాడా నాన్నా..

శ్రీను టాబ్లెట్ వేసుకుంటున్నాడు.

రాహుల్ (CONT'D)
వాడేదో హొటల్ పెట్టడానికి షెడ్ చూస్తున్నాడంట.. ఫంక్షన్ కి రాట్లేదు అన్నాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

శ్రీను
ఫంక్షన్ కి రాకపోడం ఎందసలు... అసలు లెక్క లేకుండా పోయింది అబ్బా కొడుకులకి... నేనంటే.. ఏం పద్ధతిది??

నాగేశ్వరావు
హోటల్ కోసం షెడ్ ఆ.. మనది ఉందిగా రాహులు. చెప్పకపోయవా వాడికి?

ఒక్కసారిగా శ్రీను కోపం గా చూస్తాడు.

శ్రీను
ఎవడి బాధ వాడిది

అని లేచి వెళ్ళిపోతాడు. రాహుల్ ని కూర్చోమని సైగ చేస్తాడు నాగేశ్వరావు.

20 INT. SANKAR VILAS - MORNING 20

రాఘవ గోపాల్ శంకర విలాస్ హోటల్ లో తింటూ ఉంటారు.

రాఘవ
దీనేమ్మ. అంత గొప్ప టేస్ట్ కూడా ఎం లేదు కదరా.. ఎందుకింత పేరు దీనికి.. దీనికంటే నేనే బాగా చేస్తా చట్నీ..

గోపాల్ సాంబార్ ఇడ్లీ చీకేస్తూ తాగుతూ ఇష్టంగా తింటూ ఉంటాడు.

గోపాల్
జనాలంతా పిచ్చోళ్ళు అయ్యి తింటున్నారా.. దశాబ్దాల నుంచి నడుస్తుంది ఈ హోటల్..

రాఘవ
వేరే ఆప్షన్లు లేక తింటారు.. ఎప్పుడు చూడు పల్లీ చట్నీ, టమాటా చట్నీ.. మన హోటల్ పెట్టాక వీళ్ళకి అసలు టేస్ట్ అంటే ఏంటో తెలుస్తుంది.. గుంటూరుకి బొంబాయి చట్నీ ని పరిచయం చేసిన వాడు రాఘవ అని చెప్పుకుంటారు.

ఇంతలో ఫోన్ వస్తుంది.

రాఘవ (CONT'D)
రేయ్.. నాన్న రా

గోపాల్
ఎత్తు.. మళ్ళీ డౌట్ వస్తుంది

ఎత్తుతాడు. స్పీకర్.

21 INT. KONDALARAO HOUSE - MORNING 21

INTERCUT BETWEEN KONDALARAO HOUSE AND SANKAR VILAS

కొండలరావు
ఎరా.. ఎక్కడున్నావ్?

గోపాల్ సైగ చేస్తాడు. tyre puncture అని. రాఘవ కి అర్థం కాదు.

(CONTINUED)

రాఘవ
ఇక్కడే.. గృహప్రవేశం లోనే ఉన్నా నాన్నా..

గోపాల్ తల బాదుకుంటాడు

కొండలరావు
అవున్నా.. సరే ఓ సారి శ్రీను బాబాయ్ కి ఇయ్యి ఫోన్

రాఘవ
ఏందీ నానా..? శ్రీను? కట్ అవుతోంది నీ వాయిస్

ఫోన్ అడ్డు బెట్టి

రాఘవ (CONT'D)
దొరికిపోయాం రా

గోపాల్
tyre puncture అని ఎందుకు చెప్పలేదురా

రాఘవ
అది.. tyre puncture అయింది నాన్నా..

కొండలరావు
చెప్పు తో కొడతా తప్పుడేదవ.. ఎక్కడ తగలబడ్డావో నాకు తెలీదు. అక్కడ చట్నీ వెళ్ళలేదంట... 10 నిమిషాల్లో నువ్వు చట్నీ తో సహా అక్కడ లేకపోతే ఒంగోపెడతా చెప్తున్నా

ఫోన్ పెట్టేసి టెన్షన్ గా లేస్తూ

రాఘవ
ఈ ఆటో నాకొడుకు చట్నీ ఇచ్చినట్టులేడు.

అని ఫోన్ చేస్తూ ఉంటాడు.

22 EXT. RANDOM ROAD SIDE - MORNING 22

ఆటో వాడు ఎక్కడో రోడ్ పక్కన ఆపుకుని వెనక్కి వాలి పడుకుని ఉన్నాడు.

AUTO వాడు
ఆ అన్నా చెప్పు.

రాఘవ
రేయ్... అక్కడ చట్నీ ఇవ్వలేదంట. ఎక్కడ చచ్చావ్?

AUTO వాడు
అన్నీ ఇచ్చేసా అన్నా

అని ఆటోలోనే అటూ ఇటూ చూసి, డ్రైవింగ్ సీట్ కింద చూసి

AUTO వాడు (CONT'D)
అయ్యో.. చట్నీ నా సీటు కిందే ఉండిపోయిందన్నా.. చూస్కోలేదు.

(CONTINUED)

Created using Celtx

రాఘువ
పూజ చేస్కో దరిద్రుడా.. అర్జెంటుగా తీసుకురా దాన్ని

AUTO వాడు
కొలకలూరు కా అన్నా?

రాఘువ
ఫంక్షన్ కి రా తింగర నా యాల

అని స్టార్ట్ అవుతారు. కౌంటర్ లో బిల్లు కడుతూ

గోపాల్
ముందు ఫంక్షన్ కెళ్ళి, తరవాత మన పని చూస్కోని ఉంటె ఇంత గొడవ ఉండేది కాదు గదరా..

రాఘువ
అక్కడ సంధ్య వస్తది రా.. తెలుసుగా.. ఇప్పుడు తనని ఫేస్ చెయ్యలేను నేను..

ఎదో ఇబ్బంది ఉంది రాఘువకి సంధ్య కి ఎదురు పడటంలో.

23 EXT. GRUHAPRAVESAM HOUSE - MORNING 23

రాఘువ ఆటోలోంచి చట్నీ గిన్నె తీసుకుని లోపలికి వస్తాడు. రాహుల్ మధ్యలోనే వచ్చి..

రాహుల్
రారా బాబూ తిట్టేస్తున్నాడు మా నాన్న

రాఘువ
బాబాయ్.. సారీ బాబాయ్.. గోపాల్ బామ్మ కి మందులు తీస్కోవాలని ఆగాం

అని పని స్టార్ట్ చేస్తాడు. శ్రీను ఎం మాట్లాడడు. గోపాల్ షాక్.

రాఘువ, గోపాల్ అందరికి టిఫెన్ దగ్గరుండి పెడుతూ ఉంటారు.

లైన్ లో నలుగురి తరవాత కమల, సంధ్య వస్తారు. సంధ్య రాఘువ ని చూడగానే ఆశ్చర్యపోతుంది. తను అక్కడ ఉంటాడు అని expect చెయ్యలేదు. కళ్ళు పెద్దవి చేసుకుని రాఘువ నే చూస్తుంది.

కాని రాఘువ ముఖం ఇబ్బందిగా పెడతాడు. తల దిన్చుకుంటాడు.

రాఘువ reaction కి సంధ్య deject అయ్యింది. తను కూడా తల దించుకుని ఇడ్లీ పెట్టించుకుని వెళ్ళిపోయింది.

ఇంతలో నాగేశ్వరావు చట్నీ కోసం వస్తాడు. గోపాల్ సైలెంట్ గా ముఖం దాచుకుంటూ పక్కకి తప్పుకుంటాడు

నాగేశ్వరావు
ఎరా రాఘువ.. ఏందీ.. ఎదో హొటల్ షెడ్ కోసం చుస్తున్నావంటగా!

(CONTINUED)

CONTINUED: 2

రాఘవ
ఆ అవును మావయ్యా..

మీకెలా తెలుసు అన్నట్టు expression

నాగేశ్వరావు
రాహులు చెప్పాడ్లె ఇందాక. మనది ఒక షెడ్ ఉంది రా. చూస్తావా?

కొంచెం ఇబ్బందిగా ముఖం పెడతాడు. ఆయన షెడ్ తీసుకోవడం రాఘవ కి ఇష్టం లేదు.

నాగేశ్వరరావు
హోటల్ కి బాగా సెట్ అవుతుంది. పైగా సెంటర్ లో నే. నచ్చితేనే తీసుకో..

మొహమాటానికి సరే అంటాడు రాఘవ

రాఘవ
సరే మావయ్య. చూస్తా.

నాగేశ్వరావు
ఆనిక్క ఇంటికొచ్చేయ్ రా మరి.. షెడ్ చూపిస్తా.

రాఘవ సరే అన్నట్టు తల ఊపుతాడు. గోపాల్ పక్కకి వచ్చి.

గోపాల్
నన్నెక్కడ గుర్తుపట్టేస్తాడో అని భయమేసిందిరా బాబూ.. ఏమంటున్నాడు?

రాఘవ
ఆయనదేదో షెడ్డు ఉందంట.. చూడమంటున్నాడు.

గోపాల్
మరింకే?

రాఘవ
పోరా.. మళ్ళీ సంధ్య ఇదంతా దానికోసం చేస్తున్నా అనుకుంటుంది.

గోపాల్
రేయ్.. చెరువు మీద అలిగి ముడ్డి కడుక్కోకపోతే ఎవడికి నష్టం? నీకు షెడ్డు కావాలి.. మూస్కుని చూడు.. నచ్చితే అప్పుడాలోచిద్దాం.!

కట్.

24 EXT/INT. CELLPHONE SHOP - DAY 24

గోపాల్ రాఘవ ఒక cellphone Wholesale షాప్ దగ్గర ఆపుతారు. గోపాల్ కొంచం జుట్టు సవరించుకుని షాప్ లోకి వెళ్ళగానే కౌంటర్ దగ్గర ఉన్న కృష్ణ ని చూసి

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్
ఎం క్రిష్ణ.. ఎలా ఉన్నావ్?

కృష్ణ
బావున్నా గోపాలు. ఏందీ చాలారోజులకి?

ఆ చివరి మాట కంప్లీట్ అవ్వకముందే..

గోపాల్
ఏందీ పాప పుట్టిందంటగా? లక్ష్మి వచ్చింది పో...

వాడు సిగ్గు పడతాడు.

కృష్ణ
అంతే అంటావా!

గోపాల్ కి కృష్ణ రెస్పాన్స్ మీద ఫోకస్ లేదు. చూపు వేరే వైపు చూస్తోంది. అక్కడ గౌతమి (salesgirl) ఎవరో కస్టమర్ తో మాట్లాడుతోంది. గోపాల్ మొహం లో సిగ్గు క్లియర్ గా కనిపిస్తోంది.

మళ్ళీ కృష్ణ వైపు చూసి జేబులోనించి ఫోన్ తీసి

గోపాల్
ఈ ఫోన్ మదర్ బోర్డు చిప్ పోయింది.. వేసివ్వు..

అని నవ్వుతూ మళ్ళీ గౌతమి వైపు చూస్తాడు. గౌతమి దగ్గర కస్టమర్స్ వెళ్ళగానే తన దగ్గరికి వెళ్తాడు. కృష్ణ గమనిస్తున్నాడు.

గోపాల్ గౌతమి దగ్గరికి వచ్చి... face లోనే కాదు మాట లో కూడా సిగ్గు చూపిస్తూ..

గోపాల్ (CONT'D)
కొత్త మోడల్ ఫోన్లు ఏమొచ్చాయ్.. చూపిస్తారా?

Face లో టెన్షన్ కనపడుతుంది. అది వింత టెన్షన్. excitement అనుకోవచ్చు.

గోతమి ఫోన్ లు వెతుకుతూ ఉంటె, గోపాల్ ఆ అమ్మాయి ఎటు వెళ్తే అటు చూస్తూ ఉంటాడు.. రాఘవ తల మీద చెయ్యి పెట్టుకుని..

రాఘవ
పొద్దు తిరుగుడు పువ్వు లాగా.. ఆ పిల్ల ఎటు వెళ్తే అటు చూడకు.

గోపాల్ వెంటనే సిగ్గు పడతాడు.

రాఘవ (CONT'D)
బాబూ.. నువ్వు ఆ సిగ్గు పడటం ఆపు సామి..

గోపాల్
ఏందీ రా.. తెలిసిపోతోందా?

అవునన్నట్టు తల ఊపుతాడు రాఘవ.

వెంటనే సిగ్గు కవర్ చేసుకుంటాడు గోపాల్. ఇంతలో గౌతమి ఫోన్ లు పట్టుకుని వస్తుంది. మళ్ళీ వెంటనే సిగ్గు వచ్చేస్తుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

గౌతమి వచ్చి

గౌతమి
ఇయి చూడండి.

అని తీసి చూపిస్తుంది.

గోపాల్
ఇయ్యోక పది ఫోన్లు ఇచ్చేయండి

అని కౌంటర్ దగ్గరికి వెళ్తాడు. purse చూస్తే అందులో డబ్బులు ఉండవు. కృష్ణ దగ్గరికి వెళ్లి...

గోపాల్ (CONT'D)
డబ్బులు తేడం మర్చిపోయినట్టున్నా కృష్ణా.
మళ్ళి వస్తా లే.

రాఘవ
నా దగ్గర ఉన్నాయ్ రా.

అని purse తీయబోతుంటే.. వెంటనే గోపాల్ రాఘవ కాలు తొక్కి మెల్లగా

గోపాల్
నేను అడిగానా...

అని నొక్కి చూస్తాడు. రాఘువ కి అర్థమయ్యి నీ... అన్నట్టు expression ఇచ్చి నవ్వుతాడు. ఇంతలో కృష్ణ

కృష్ణ
కావాలంటే తీస్కెళ్ళు గోపాలు. తరవాత ఇద్దువు లే.. ఏవుంది. రెగ్యులర్ కస్టమర్ ఎ కదా నువ్వు

గోపాల్
ఎందుకు లే కృష్ణ నీ దగ్గర అప్పు.. చిన్న పని ఉంది, సాయంత్రం మళ్ళి వచ్చి తీసుకుంటా

గౌతమి ని చూస్తూ అన్నాడు.

బయటికి వచ్చి బండి ఎక్కగానే

రాఘువ
నీ పత్తి నాటకాలూ.. నువ్వూ.. థు

గోపాల్
ఉండు బె..

కట్.

25 EXT/INT. NAGESWARA RAO HOUSE - EVENING 25

నాగేశ్వరరావు ఇంట్లో చిన్నా గట్టిగా చదువుతున్నాడు. కమల ఇంట్లో పని చేసుకుంటూ అటు ఇటు తిరుగుతోంది.

ఇంటి బయట పిల్లలు క్రికెట్ ఆడుతున్నారు. ఆ అల్లరి లోపలి వినిపిస్తోంది. చిన్నా గాడి ధ్యాస అంతా క్రికెట్ మీదే ఉంది.

(CONTINUED)

CONTINUED: 2

చిన్నా
Friction is a force that opposes the motion.. Friction is a force that opposes the motion..

కమల అలా వంటగది లోకి వెళ్ళగానే, తొంగి చూసి బుక్ పక్కన పడేసి క్రికెట్ బ్యాట్ తీసుకోబోయాడు. కమల లోపలి నుంచే

కమల
రేయ్.. ఇవ్వాళ అది అప్పజెబితేనే ఆడుకోడానికి పంపించేది నిన్ను. సంధ్య.. ఆడి చేత అప్పజెప్పిచ్చుకో.

సంధ్య లోపలి నుంచి వచ్చి వాడి చేతిలో బుక్ తీసుకుంది. డోర్ బెల్ మోగింది.

సంధ్య వచ్చి డోర్ ఓపెన్ చేస్తుంది. ఎదురుగా రాఘవ గోపాల్. సంధ్య షాక్ అయ్యింది. రాఘవ సంధ్య ని చూసి ఇబ్బందిగా తల దించాడు. గోపాల్ పలకరింపుగా నవ్వి ఎదో అనేలోపు లోపల నుంచి కమల వచ్చి

కమల (CONT'D)
రాఘవ? రండి లోపలకి

ఎందుకొచ్చారు అనే question మార్క్ తన face లో ఉంటుంది. అది గమనించి

రాఘవ
మావయ్య రమ్మన్నారు. షెడ్ ఎదో ఉందట కదా.. చూద్దామని

ఓహో అని expression ఇచ్చి

కమల
ఆఫీస్ నించి ఇంకా రాలేదే.. ఫోన్ చేస్తా ఉండు..

అని కిచెన్ లోపలికి వెళ్లి ఫోన్ చేస్తుంది.

సంధ్య బెడ్ రూమ్ లోపలికి వెళ్ళిపోతుంది కానీ హాల్ లో ఎం జరుగుతోందో గమనిస్తోంది. చినా చిన్నగా bat తీసుకుని జారుకున్నాడు.

26 INT. R AND B OFFICE - EVENING 26

నాగేశ్వరరావు ఆఫీసులో ఎదో పని హడావిడిలో ఉన్నాడు. ఫోన్ మోగింది.

నాగేశ్వరరావు
ఆ చెప్పు.

కమల
(P.V) రాఘవ వచ్చాడండి షెడ్ చూడటానికి.

INTERCUT BETWEEN NAGESWARA RAO HOUSE AND R AND B OFFICE.

వంటగదిలో కమల కాఫీ పెడుతూ నాగేశ్వరావు తో మాట్లాడుతుంది. ఫోన్ స్పీకర్ లో ఉంటుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

కమల (CONT'D)
అది హొటల్ కి ఎం పనికోస్తున్దండీ... ఇంతక
ముందు barber షాప్ ఉండేది కదూ

నాగేశ్వరావు
(P.V) అవన్నీ మనకెందుకు.. వాడు
చూస్కుంటాడు. చిన్న పిల్లోడా ఏందీ?

వెంటనే కమల అలెర్ట్ అవుతుంది. ఎవరైనా విన్నారేమో అని

కమల
పెద్దగా అరవబాకండి. ఇది స్పీకర్ లేకుండా పని
చెయ్యట్లేదు గా..

నాగేశ్వరావు నాలిక కరుచుకుని

నాగేశ్వరావు
(P.V) రాక రాక ఒక బేరం వస్తే.. చేడగోట్టేలా
ఉన్నావ్.. వెళ్లి వాడికి ఇవ్వు

కమల కాఫీ ట్రే లో ఫోన్ పెట్టి, హాల్ లోకి వచ్చి కాఫీతో పాటు ఫోన్ ఇస్తుంది.

రాఘవ
ఆ మావయ్య...

నాగేశ్వరావు
(P.V) ఆ రాఘవ.. నాకూ కొంచం పని పడ్డి
ఇప్పుడు రాలేకపోతున్నా.. అడ్రస్ చెప్తాను కీస్
తీసుకుని వెళ్లి చూసి రా.. ఆదిత్య నగర్ రెండో
లైనులో సాయి బాబా గుడి..

రాఘవ
అంటే.. గుంటూరు అంతగా తెలీదు మావయ్య
నాకు.

నాగేశ్వరావు
(P.v) అదేంది రా..

pause.

నాగేశ్వరరావు
(p.v) సరే... పక్కన సంధ్య ఉందా? మా
అమ్మాయ్

రాఘవ
సంధ్య అట

అని కమల కి ఇస్తాడు. ఎవరో తెలీదు అన్నట్టు.

సంధ్యని పిలుస్తుంది కమల. లోపల నుంచి రాగానే ఫోన్ ఇస్తుంది. స్పీకర్ లో
ఉంటుంది. రాఘవ Face లో టెన్షన్

నాగేశ్వరావు
అమ్మాయ్... రాఘవ వాళ్లకి మన షెడ్ చూపిచ్చి
రా పో.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

సంధ్య
ఆ.. (pause) నేనా..

నాగేశ్వరావు
పర్లేదు లే.. అన్నయ్యే లే వెళ్ళు

అంటాడు. రాఘవ Face మాడిపోతుంది. గోపాల్ కి నవ్వు ఆగదు.

కట్.

27 EXT. RAGHAVA HOTEL - EVENING 27

రాఘవ, గోపాల్, సంధ్య, చిన్నా నడుచుకుంటూ షెడ్ దగ్గరికి వెళ్తున్నారు. రాఘవ ఏమి మాట్లాడట్లేదు కొంచం దూరంగా ముభావంగా నడుస్తున్నాడు.

గోపాల్ సంధ్య ని చూసి మొహమాటం గా నవ్వి

గోపాల్
ఎలా ఉన్నావ్ సంధ్యా ?

సంధ్య మొహమాటంగా నవ్వి.. బానే ఉన్నా అన్నట్టు తల ఊపుతుంది

గోపాల్ (CONT'D)
ఎం చేస్తున్నావ్ ఇప్పుడు?

సంధ్య
Btech అయిపోయింది. Job trails లో ఉన్నాను.

రాఘవ వైపు చూస్తాడు. వాడు దిక్కులు చూస్తున్నాడు.

Same ఇంతకు ముందు వీళ్ళు చూసిన షెడ్ దగ్గరికే సంధ్య తీసుకొస్తుంది. వాళ్ళ నాన్న షెడ్ ఏ ఇంతకుముందు రాఘవకి నచ్చింది.

గోపాల్
ఓ ఇదా !!

విరక్తిగా మొహం పెట్టాడు. రాఘవ వైపు చూసాడు. వాడు దాన్ని చూసి కూడా ఏమి మాట్లాడకుండా ఎదో ఇబ్బందిలో ఉన్నట్టు ఉన్నాడు.

సంధ్యని చూసాడు. తను కూడా తల దించుకుని ఉంది మౌనంగా.

గోపాల్
అరేయ్ నేను ఆ పక్క పరిసరాలు పరిశీలించి వస్తా ఉండు

అని వెళ్ళాడు. వాళ్లకి స్పేస్ ఇద్దాం అని. వాడు వెళ్ళాక ఇద్దరి మధ్య సైలెన్స్. చెట్టు గాలి సౌండ్స్. ఒక్క pause తర్వాత రాఘవ సంధ్య దగ్గరికి వచ్చి

రాఘవ
నువ్వేం కంగారు పడకఅమ్మాయ్. మావయ్య కి నేనే హోటల్ తీసుకోను అని చెప్పేస్తాలే. ఎదో అడిగాక కూడా చూడకపోతే బాగోదని వచ్చా అంతే.

సంధ్య షాక్ ఎక్స్ప్రెషన్ ఇస్తుంది, తాను ఎదో చెప్పాలి అనుకుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

కానీ చెప్పలేకపోయింది. రాఘవ చెప్పాల్సింది చేపేసి దూరం నడిచాడు.

కట్.

28 INT. NAGESWARA RAO HOUSE - EVENING 28

నాగేశ్వరరావ్ ఇంట్లో ఉంటాడు. ఎదురుగా రాఘవ, గోపాల్ కూర్చుని ఉంటారు. నాగేశ్వరరావు గోపాల్ ని చూసి.

నాగేశ్వరరావు
నిన్ను ఎక్కడో చూసినట్టుంది అబ్బాయ్..?

గోపాల్
అబ్బే లేదండి.. నేను ఇదే first time
గుంటూరు రావడం.

రాఘవ కలగజేసుకుని

రాఘవ
ఈ షెడ్ వద్దనుకున్టున్నాం మావయ్య

నాగేశ్వరావు
అదేంట్రా.. నచ్చలేదా?

రాఘవ
ఆ అంటే.. షెడ్ ముందు పెద్ద చెట్టు అడ్డు
ఉంది.. పైగా సెంటర్ లో కూడా లేదు. మూలకి
ఉన్నట్టు ఉంది

గోపాల్ ఒక్క చూపు చూస్తాడు. సంధ్య వెనకే దూరంగా కూచుని ఉంది. జరిగేదంతా మౌనంగా చూస్తోంది.

నాగేశ్వరావు
ఇంతవరకూ ఆ షెడ్ చూసి బాలేదు అన్నవాళ్లు
లేరు రాఘవ. క్లిక్ అయితే రేపు దాన్నే చెట్టు
ఎనక హోటల్ అంటారు.

రాఘవ
అయినా.. కొంచెం సెంటర్ లో ఉంటేనే రిస్క్
తక్కువ.

నాగేశ్వరావు
కాని రేట్ ఎక్కువైపోద్ది కదా... నీ budget
ఎంతనుకుంటున్నా అసల?

రాఘవ
అలా ఏమి అనుకోలేదు మావయ్యా.. lease
తీస్కుందాం అనుకుంటున్నా... రెండేళ్ళకి.. ఓ
నాలుగు లో వస్తే బావుంటుంది అని

నాగేశ్వరావు
నాలుగా.. నాలుగయితే మనది కూడా రాదు.
గుంటూరు ఇది. కొలకలూరు కాదు.

pause ఇచ్చి... కన్విన్సింగ్ గా

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

నాగేశ్వరరావు
ఇదుగో.. మనోడివి గాబట్టి చెప్తున్నా.. మర్యాలుగా రెండేళ్ళు lease కి ఇస్తే... రెంటు 25 వేలు చొప్పున 6 లక్షలు చెప్తున్నా బయట. సరే నువ్వు కాబట్టి 5 కి అయితే ఇస్తా. ఆలోచించుకో.. రేటయినా.. ప్లేస్ అయినా అన్ని విషయాల్లో ఇంతకు మించి మంచిది దొరకదు చెప్తున్నా

రాఘవ
ఆ లేదు లే మావయ్య.. వద్దనే అనుకున్నాం లే. ఒకవేళ ఆలోచన మారితే ఫోన్ చేసి చెప్తా

అని లేస్తారు. రాఘవ సంధ్య చూపులు ఒక glimpse పాటు కలిసాయి మళ్ళీ విడిపోయాయి. బయటికి వచ్చేసారు.

29 EXT. NAGESWARA RAO HOUSE - EVENING 29

సంధ్య తన గదిలో అల్మారా లో ఒక చోట దాచి పెట్టుకున్న inter hall ticket తీసి చూసింది. పాత జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి.

[Lead to FLASHBACK]

30 INT. INTER EXAM HALL - AFTERNOON 30

సంధ్య హాల్ టికెట్ పక్కన పెట్టుకుని రాస్తూ exam హాల్ లో రాస్తూ ఉంటుంది. తనకి క్రాస్ గా ముందు వరస లో రాఘవ కూచుని ఉన్నాడు.

సంధ్యకి exam కంటే రాఘవ మీదే ధ్యాస ఎక్కువ ఉంది. రాస్తూనే మధ్య మధ్యలో తల ఎత్తి రాఘవ ని చూస్తోంది.

రాఘవ పెద్దగా రాయట్లేదు. దిక్కులు చూస్తున్నాడు. ఆవులిస్తున్నాడు. సంధ్య నవ్వుకుంది. రాఘవ టైం చూసుకుని లేచి పేపర్ ఇచ్చేసాడు.

సంధ్య సగం para లో ఉంది. రాసేది కాస్తా ఆపేసి లేచి పేపర్ ఇచ్చేసి బయటికి వచ్చింది.

31 EXT. INTER EXAM HALL - AFTERNOON 31

బయటికి రాగానే.. బాగ్ సర్దుకుంటున్న రాఘవ దగ్గరికి వస్తుంది సంధ్య...

రాఘవ
అప్పుడే అయిపోయిందా?

పక్కనే ఉన్న తన బాగ్ తీసుకుంటూ అవును అన్నట్టు తల ఊపింది.

సంధ్య
ఎలా రాశావ్?

బాగ్ తగిలించుకుని కదులుతూ

రాఘవ
బా రాశా.

చాలా confident గా చెప్పాడు. సంధ్య నవ్వుతుంది.

(CONTINUED)

CONTINUED: 2

సంధ్య
బా రాశావ్?

కొంచం sarcastic గా. అవునన్నట్టు తల ఊపుతాడు రాఘవ.

ఇద్దరి కళ్ళలో మంచి attraction ఉంది. సంధ్య ఇంకా ఏదో చెప్పాలి అనుకుంటోంది. కాని మాట బయటికి రావట్లేదు. రాఘవ కి అది ముందే తెలుసు. తనే చెప్తుంది అని చూస్తున్నాడు.

ఇద్దరిమధ్య ఒక awkward సైలెన్స్.

సంధ్య (CONT'D)
కాసేపు ఉంటావా? ఇక్కడే!

అప్పుడే జనాలు పేపర్స్ ఇచ్చేసి వస్తూ ఉంటారు...

సంధ్య (CONT'D)
ఎం ఏమైనా మాట్లాడాలా!?

సంధ్య సైలెన్స్.

సంధ్య (CONT'D)
అదేం లేదు. ఊరికే!

రాఘవ కి తెలుసు సంధ్య ఎం చెప్పాలని తాపత్రయ పడుతోందో. అయినా బయటపడకుండా ఉన్నాడు. 'సరే చెప్పు' అన్నట్టు expression ఇచ్చాడు. ఇద్దరు నడవడం మొదలుపెట్టారు.

సంధ్య (CONT'D)
ఏంటి next plan?

రాఘవ
హాస్టల్ ఖాళి చేసి ఊరెళ్ళిపోవడమే.

సంధ్య
నేనన్నది తరవాత ఏమి చదువుతావని?

రాఘవ
నాకు ఎంసెట్ లో ర్యాంక్ రాదు.. డిగ్రీ జాయిన్ అవుతానేమో.. నువ్వు?

సంధ్య
ఏమో.. మా నాన్న ఎందులో చేర్పిస్తే అందులో..

రాఘవ విని ఊరుకున్నాడు. సంధ్యే మళ్ళీ సైలెన్స్ ని బ్రేక్ చేస్తూ

సంధ్య (CONT'D)
మళ్ళీ ఎప్పుడు కలుస్తామో కదా?

Background song మొదలుఅవుతుంది.

32 EXT. INTER EXAM HALL - AFTERNOON 32

(సంధ్య కి రాఘవ పట్ల ఉన్న ఇష్టాన్ని చెప్తూ, అది express చెయ్యడానికి అడ్డుపడుతున్న సిగ్గు ని చెప్తూ సంధ్య పాట.

(CONTINUED)

CONTINUED: 2

రాఘువ కి సంధ్య చెప్తే వినాలని ఉంది. ఎందుకు ఆగుతోంది సంధ్య అని ఆలోచిస్తున్నట్టు రాఘవ పాట.)

33 EXT. INTER EXAM HALL - AFTERNOON 33

గేటు బయటికి వచ్చి ఆగారు. ఎదురు ఎదురుగు గా నిలబడ్డాడు. ఆ moment వచ్చేసింది. సంధ్య prepare అయ్యింది చెప్పడానికి సిద్ధపడింది. రాఘవ వినడానికి సిద్ధపడ్డాడు.

సంధ్య
నీతో ఒకటి చెప్పాలి..

రాఘవ చిన్న smile పెట్టుకుని సంధ్యనే చూస్తున్నాడు.

ఇంకా ఏదో చెప్పబోయింది. ఇంతలో నాగేశ్వరరావు బండి మీద అక్కడికి వస్తు కనపడ్డాడు. సంధ్య "ఛా.." అనుకుంది.

సంధ్య పక్కకి తిరిగి నిలబండింది. నాగేశ్వరరావు రాగానే మౌనంగా బండి ఎక్కి కూచుంది. రాఘవ ముఖం లో ఎందుకో ఇంకా చిరునవ్వు పోలేదు.

బండి కదిలింది. సంధ్య రాఘవ వైపు బాధగా చూస్తోంది. రాఘవ మాత్రం చిరునవ్వుతో చూస్తూ నిలబడ్డాడు. సంధ్య దూరంగా వెళ్ళిపోయింది.

ఇంతలో గోపాల్ వస్తాడు

గోపాల్
ఏరా! చెప్పిందా?

లేదు అన్నట్టు తల ఊపుతాడు. వెళ్తున్న సంధ్య నే చూస్తూ

గోపాల్ (CONT'D)
ఇంకెప్పుడు చెప్తుంది రా పిచ్చిది?

రాఘవ అదే స్మైల్ తో

రాఘవ
సైకిల్ తీయ్

Fast గా cycle తీసి గట్టిగా పెడల్ తొక్కి సంధ్య వెళ్ళిన వైపు బయలుదేరతారు.

34 EXT. GUNTUR ROADS - DAY 34

Fast గా cycle తొక్కి సంధ్య వాళ్ళని ఫాలో అవుతారు రాఘవ గోపాల్. ఆయాసం వస్తున్నా తొక్కుతాడు.

35 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 35

ఫాస్ట్ గా తొక్కి తొక్కి సంధ్య వాళ్ళ ఇంటి దగ్గరికి వస్తాడు.

అప్పటికి సంధ్య వాళ్ళ నాన్న బండి దిగి లోపలికి వెళ్తాడు. సంధ్య అప్పుడే లోపలి వెళ్ళబోతూ ఎందుకో వెనక్కి తిరిగి చూస్తుంది.

షాక్, రాఘవ రొప్పుతూ అక్కడే ఉంటాడు... వెనక గోపాల్. వెంటనే లోపలికి వెళ్తుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

సంధ్య చున్నీ తీసి, exam పాడ్ పక్కనే పెట్టి, మంచినీళ్ళు తాగి... కాసేపు టెన్షన్ పడుతుంది .. తరవాత కర్టెన్ ఓపెన్ చేస్తే ఇంకా అక్కడే ఉన్నాడు. సంధ్య కి ఏమి అర్థం కాదు...

వెంటనే.. చున్నీ వేసుకుని..

సంధ్య
అమ్మా.. యామిని exam ఎలా రాసిందో
కనుక్కుని వస్తా

అని బయటికి వస్తుంది. రాఘవ ని చూసి ఒక వైపు వెళ్తుంది. రాఘవ వెంటనే ఫాలో అవుతాడు. ఒక చిన్న సందులోకి జనాలు పెద్దగా తిరగని ప్లేస్ కి వెళ్తుంది.

36 EXT. NAGESWARA RAO HOUSE NEARBY LANE - DAY 36

రాఘవ సందు చివర గోపాల్ ని ఉంచి సంధ్య దగ్గరికి వెళ్తాడు.

టెన్షన్ పడుతూ

సంధ్య
ఏంటి ఇక్కడికి వచ్చావ్?

రాఘవ
ఇందాక ఎదో చెప్పబోయావ్?

సంధ్య పిచ్చ కంగారు లో ఉంది.

సంధ్య
రాఘవా ఇక్కడ కాదు ప్లీజ్..

రాఘవ
పర్లేదు చెప్పు.. ఎదో చెప్పబోతు ఆగావ్? నాకు
వినాలని ఉంది.

సంధ్య చుట్టూ పక్కల చూసింది. ఎవరైనా చూస్తారేమో ని భయం గా ఉంది.

సంధ్య
ఇక్కడంతా మాకు తెలిసిన వాళ్ళే ఉంటారు..
ప్లీజ్ వెళ్ళిపో..

రాఘవకి సంధ్య చెప్పేది బుర్రకి ఎక్కట్లేదు.

రాఘవ
ఏం కాదు.. నువ్వేం చెప్పాలనుకుంటున్నావో నాకు
తెలుసు.. నువ్వు చెప్పు చాలు.. నేను ఒకే
చెప్పేస్తా..

సంధ్య
అబ్బా.. ప్లీజ్.. వెళ్ళిపో..

రాఘవ
Just చెప్పు చాలు.. నేను ok చెప్పేస్తా..

ఇంతలో నాగేశ్వరరావు సరుకుల సంచి పట్టుకుని అటు వైపు వచ్చాడు. గోపాల్ ఆయన్ని చూసి కంగారు పడిపోయి సైకిల్ ఎక్కాడు. ఆయన కూడా

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్ ని చూసాడు.

గోపాల్ రాఘవ సంధ్య దగ్గరికి fast గా వచ్చి

గోపాల్
ఒరేయ్... వాళ్ళ నాన్న వస్తున్నాడు. రా..

సంధ్య భయపడిపోయింది.

రాఘవ కి కంగారు స్టార్ట్ అవుతుంది.. వెంటనే ఏం ఆలోచించకుండా, సంధ్య ని గట్టిగా హాగ్ చేసుకుని

రాఘవ
ఐ లవ్ యు టూ సంధ్య

అని కంగారు గా చెప్పేసి ఫాస్ట్ గా సైకిల్ ఎక్కి వెళ్ళిపోతాడు. సంధ్య ఉలిక్కి పడింది ఆ పనికి.

సంధ్య వాళ్ళ నాన్న వచ్చే సరికి... ఎవరో ఒకబ్బాయి సంధ్య ని రోడ్ మధ్యలో హాగ్ చేసుకుని, సైకిల్ ఎక్కి వెళ్ళిపోవడం కనిపించింది. ఆయన దిగ్భ్రాంతి చెంది సంధ్య దగ్గరికి వచ్చాడు.

సంధ్య భయంతో బిగుసుకుపోయి నిలబడి ఉంది.

రాఘవ excitement లో నవ్వుతూ, సైకిల్ మీద సందు మలుపు తిరుగుతూ వెనక్కి తిరిగి చూస్తాడు. నాగేశ్వరరావు చాలా కోపం గా చూస్తున్నాడు సంధ్య ని.

రాఘవ కి ఏదో తప్పు జరిగిపోయింది అని అర్థమయ్యింది. వెంటనే రెండు సందులు దాటి ముందుకి వెళ్లి సైకిల్ తిప్పుకుని వెనక్కి వచ్చి సంధ్య వాళ్ళ ఇంటి సందు చివర ఆగాడు. ముఖం లో కంగారు కనపడుతోంది.

37 EXT. NAGESWARA RAO HOUSE - DAY 37

దూరంగా నాగేశ్వరరావు సంధ్య ని చెయ్యి పట్టుకుని కోపంగా ఇంటి లోపలి లాక్కుని వెళ్తున్నాడు. సంధ్య నిస్సహాయంగా మౌనంగా వెళ్తోంది. రాఘవ వైపు చూసింది.

రాఘవకి తప్పు చేసాను అనే భావన కలిగింది. అతన్ని ఆ తరవాత చాలా రోజుల పాటు సంధ్య చూసిన చూపు haunt చేస్తుంది.

38 EXT. VILLAGE ROADS - NIGHT 38

PRESENT

రాఘవ బండి మీద దీర్ఘంగా ఆలోచిస్తూ డ్రైవ్ చేస్తున్నాడు.

39 EXT/INT. KONDALARAO HOUSE - NIGHT 39

కొండలరావు అప్పుడే తిని బెడ్ మీద కూర్చున్నాడు. లక్ష్మి కంచాలు గిన్నెలు తీసి బయట దొడ్లో గాబు దగ్గర వేసి, మిగిలిపోయిన అన్నం ముద్ద కుక్కకి పెట్టి, గిన్నెలు తోమడం మొదలుపెట్టింది. వెనక రాఘవ ఇంటి లోపలి వెళ్ళాడు.

ఒక్కసారిగా లోపల్నించి పెద్ద అరుపు

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

కొండలరావు
తప్పుడు ముండా కొడకా!!!

అంతే. వెంటనే లక్ష్మి లోపలికి పరిగెడుతుంది.

లక్ష్మి
మళ్ళీ ఎం బుట్టింది మీకు??

కొండలరావు
ఆ మాట ఆడ్నడుగు. గృహప్రవేశానికి పోయి రారా
అంటే యాడికి పోయాడో అడుగు..

కొండలరావు అరుస్తున్నాడు. రాఘవ మాత్రం కోపం తెచ్చుకోకుండా లక్ష్మి కి సమాధానం చెప్తున్నాడు.

రాఘవ
అమ్మా, నేను గుంటూరు లో హొటల్ పెట్టుకోవాలి
అనుకుంటున్నా. ఇక్కడే ఉండిపోడం ఇష్టం
లేదు.

కొండల్లరావు
ఏందీ గుంటూరు బోయి నువ్వు పొడిస్సేది. ముడ్డి
కిందకి పాతికేళ్ళు వచ్చాయ్. బుర్రలో గుజ్జు
మాత్రం లేదు

తన మాట పూర్తి కాక ముందే లక్ష్మి అడ్డొచ్చి

లక్ష్మి
అరవబాక.. చెప్పేది సొంతం ఇన్నివే?

రాఘవ మాట continue చెయ్యబోయాడు కానీ, కొండలరావు మధ్యలో దూరి

కొండలరావు
ఏంద్దీ యినేది... సందు దొరికింద్ది కదా అని...
ఆ శ్రీను గాడు ఫోన్ చేసి ముక్క చీవాట్లు బెట్టాడు.
ఆ ఎదవ తో మాటలు పడాల్సి వచ్చింది
ఆఖరికి... ఈ ఎదవ వల్ల... గుంటూరు
పోతాడంట గుంటూరు..

రాఘవ కి ఇంక కోపం వచ్చింది.. కొండలరావు వైపు తిరిగి...

రాఘవ
అవును.. వెళ్తాను... అయితే ఏంటి ఇప్పుడు?
అయినా ఇంత రుచిగా బొంబాయి చట్నీ చేసి
పెడుతుంటే ఒక్కడైనా తిన్తన్నాడా ఇక్కడ? ఊళ్ళో
పనీపాటా లేని వాళ్ళు కూచొని ముచ్చట్లు
పెట్టుకోడానికి మనం హొటల్ నడుపుతున్నట్టు
ఉంది..

కొండలరావు
ఆ... గుంటూరు పోతే తెగ గుర్తింపు
వచ్చేస్తదనా!?.. కలల్లు.. ఆడ హొటల్ అంటే
తేలిక కాదు. నీ లాంటోడు సందుకొకడు
ఉంటాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

రాఘువ
ఉన్నా నష్టమేం లేదు. అక్కడ ఎవడూ బొంబాయి చట్నీ చెయ్యడుగా. నేను నిలబడగలను. నా మీద నాకు నమ్మకం ఉంది. ఇక్కడే ఉంటె ఎదుగు బొదుగు ఉండదు. ఆ నమ్మకం కూడా ఉంది.

కొండలరావు
ఎదగడానికేం... ఎదిగావ్ గా గడబొంగులగా ఆరడుగులు

రాఘువ కి వెటకారం చేయడంతో కాలిపోద్ది. Face చిరాగ్గా పెట్టి ఫాస్ట్ గా డాబా పైకి వెళ్ళిపోతాడు

లక్ష్మి
ఒరేయ్ అన్నం తినెళ్ళు.. వండా నీకోసం

మెట్లు ఎక్కుతూ వాయిస్ మాత్రం వినిపిస్తుంది. low లో.

రాఘువ
అడుక్కుతినే వాళ్లకి ఎయ్ రేపు

కొండలరావు
తాలింపన్నం చేసి రేపొద్దున ఆడికే పెట్టు

లక్ష్మి
నువ్వుండూ.. నీకేమి తెలీదు. అబ్బ కి మట్లాడటం రాదు. కొడుక్కి మాట పడటం రాదు. ఎగలేకపోతున్నా మీతో. ఏటన్నా బోతే బావుండు అనిపిస్తోంది

అని గిన్నెలు సర్దుతూ ఉంటుంది. ఆమె అది అంటూ ఉన్నప్పుడు కొండలరావు మంచం మీదకెళ్ళి పడుకుని

కొండలరావు
ఎవే.. కాళ్ళు నొప్పులుగా ఉన్నాయ్. కొంచెం నొక్కుతా?

లక్ష్మి Face పిచ్చ కోపం expression.

40 EXT. KONDALARAO HOUSE - NIGHT 40

రాఘువ డాబా పైన పిట్టగోడ మీద కూచుని కోపం control చేసుకుంటున్నాడు.

41 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - NIGHT 41

"సంసారం.. ఒక చదరంగం" పాట వస్తోంది ఎక్కడో దూరంగా.

మల్లికార్జున రావు ఇంటి ముందు వసారాలో పడకుర్చీ లో పడుకుని ఆ పాత పాట వింటూ ఉంటాడు. లోపల మల్లికార్జునరావు భార్య చపాతి చేస్తోంది. సురేంద్ర టీవీ చూస్తున్నాడు.

గేటు తీసుకుని గోపాల్ లోపలికి వస్తాడు. గోపాల్ రాగానే ఒక స్మైల్ ఇచ్చి

గోపాల్
ఫోన్ బానే పనిచేస్తుంది పెదనాన్న ఇపుడు..

(CONTINUED)

CONTINUED: 2

అని కుర్చీ లో కూర్చోబోతుంటే

మల్లికార్జునరావు
ఏది ఒకసారి కలుపు.. ఇందాం

కొంచెం confusing గా చూసి ఫోన్ తీసి చేస్తాడు. మల్లికార్జునరావు ఎత్తుతాడు.

గోపాల్
హలో. హలో పెదనాన్న ఇనిపిస్తందా

మల్లికార్జునరావు
హలో. ఒరేయ్.. నా గొంతు నాకే ఇనిపిస్తంది..
ఆ రూమ్ లోకి బో

గోపాల్ లేచి వంటగది లోకి వెళ్తాడు. పెద్దమ్మ చెవిలో పెట్టి మాట్లాడు అని సైగ చేస్తాడు.

మల్లికార్జునరావు భార్య
చేపాతి లో టమీటా పచ్చడి ఎయ్యనా? పప్పా

మల్లికార్జునరావు
పప్పే పప్పే.. ఆ బానే ఇనపడతంది రా.

అంటాడు. గోపాల్ రెండు ప్లేట్ లలో చపాతీలు పట్టుకొచ్చి

గోపాల్
నీకు నా మీద నమ్మకం లేదు పెదనాన్న

మల్లికార్జునరావు
ఎడిసావ్ లేవోయ్

అని తన జేబు దగ్గరికి వెళ్తాడు

గోపాల్
పెదనాన దీనిక్కూడా డబ్బులు ఎందుకు లే...
దా

మల్లికార్జునరావు
తీస్కోవాయ్... రేపు మళ్ళీ నాకు ఫ్రీ గా చేశా
అంటావ్. నీ డబ్బులు నాకెందుకు

అని గోపాల్ జేబులో డబ్బులు పెడతాడు.

గోపాల్
నీతో గెలవలెం అసల

అని ఒక ప్లేట్ ఇచ్చి కుర్చీలో కూచుని తింటూ

గోపాల్ (CONT'D)
ఆమ్మా, ఉల్లిపాయుంటే తే..

అని.. నోట్లో చేపాతి ఉండగానే, పెదనాన్నతో

గోపాల్ (CONT'D)
ఆ అన్నట్టు.. ఊళ్ళో అంతా రోడ్ల గురించే
మాట్లాడుకుంటున్నారు. మల్లికర్జునరావ్
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

గోపాల్ (CONT'D)
మాట మీద నిలబడ్డాడు అని...

మల్లికార్జునరావు భార్య
నిలబడీ నిలబడీ కాళ్ళు నొప్పులొచ్చాయ్..
అయినా ఎవడిమ్మన్నాడు మాట?

ఉల్లిపాయ గోపాల్ ప్లేట్ లో పెడుతూ అంది.

గోపాల్
(నవ్వుతూ) ఏమైంది పెదనాన్నా

మల్లికార్జునరావు
సగం రోడ్డు ఏసాక డబ్బులు ఆపేశారు రా
గోవేర్నమెంటు వాళ్ళు. అస్సలైతే పనులన్నీ
ఆగిపోయేవే.. మన జేబులోనించి పెట్టాల్సి
వస్తోంది.

మల్లికార్జునరావు భార్య
అంతా కలిసి నిన్ను ప్రెసిడెంటు ని చేస్తున్నప్పుడే
అన్నా.. ఇట్లానే జరుగుతది అని... వింటేగా..
రాజకీయాల్లో నెట్టుకురావాలంటే లోక్యం
ఉండాల.. ఇట్టా అమాయకంగా ఉంటె
కుదరదు..

అనేసి మల్లి వంటగదిలోకి వెళ్ళింది.

గోపాల్
నువ్వుండామ్మా. మిగతా వాళ్లకి పెదనాన్నకి అదే
గా తేడా మరి.. ఈయన ప్రెసిడెంటుతో ఆగడు..
ఈయన జాతకం లోనే ఉంది.. mla
అవుతాడని.. ఈయన లాంటోడు mla అయతే
అదిరిపోద్ది.

లోపల్నించి పెద్దమ్మ...

మల్లికార్జునరావు భార్య
చాల్లే నాయన సంబడం. ప్రెసిడెంటు కే
ఉన్నదంతా ఊడ్చేలా ఉన్నాడు. mla లేదు బోడి
లేదు

గోపాల్ తిన్న ప్లేట్ పక్కన పెట్టి.

గోపాల్
నువ్వంతే అంటావ్ లే ఎప్పుడూ. నేను
ఎల్తన్నా..

అని వెళ్లబోతుంటే... మల్లికార్జున రావు కూడా లేచి కొంచం low voice లో

మల్లికార్జునరావు
ఒరేయ్. నిజంగానే mla అవుతా అని ఉందా?
ఊరికే అన్నావా?

గోపాల్
నిజం పెదనాన్నా.. రేపు షాప్ కాడికి రా..
online లో చూపెడతా.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 4

పెద్దమ్మ లోపలి నుంచి చపాతి ఏసే అట్లకాడ పట్టుకుని అరుస్తూ వస్తుంది

మల్లికార్జునరావు భార్య
రేయ్.. లేనిపోంది పెట్టబాకు గోపాలు..
అట్లాకాడేసి వాత బేడతా.

గోపాల్
ఉండు ఉండు.. పోతన్నా.. నాకెందుకు

గోపాల్ పారిపోతాడు.

మల్లికార్జునరావు భార్య
నీకు mla కావల్సొచ్చిందా??

అని మల్లికార్జునరావు వైపు చూస్తుంది కోపంగా.

42 EXT/INT. KONDALARAO HOTEL - MORNING 42

Next day morning.

కొండలరావు, లక్ష్మి హొటల్ లో పనులు చేసుకుంటున్నారు. పెద్దగా జనం లేరు. మూర్తి, ఇంకో ఇద్దరు కూచుని పేపర్ చదువుకుంటూ రాజకీయాల గురించి చర్చించుకుంటూ ఉంటారు. ఎవరూ తినట్లేదు.

మూర్తి
ఈ ట్రంప్ గాడు రోజుకో బాంబు పేలుస్తాడు
ఏందయ్యా? పిచ్చి పట్టినట్టు వాగుతా ఉంటాడు.

సలాం
ఆ.. మీ అబ్బాయి ఆడున్నాడు కాబట్టి మీరట్టా
అంటున్నారులే పంతులుగారు. మనోళ్ళు ఎల్లి
ఆళ్ళ కడుపులు కొడితే ఆళ్ళు మాత్రం ఎందుకు
ఊరుకుంటారు?

మూర్తి
దేనికయినా టాలెంట్ ఉండాలయ్య.. మనోళ్ళు
కష్టపడినట్టు ఆళ్ళు పాడగలరా చెప్పు?

రాఘవకి రాత్రి కోపం ఇంకా తగ్గలేదు. నీట్ గా రెడీ అయ్యి బయటికి వస్తాడు.

మూర్తి వాళ్ళని చూసి చిరాకుగా కొండలరావు వైపు తిరుగుతాడు. హేళనగా ఒక look ఇచ్చి చొక్కా సర్దుకుంటూ బయటికి వెళ్ళిపోతాడు.

కొండలరావు అది చూసి లక్ష్మి వైపు తిరిగి

కొండలరావు
రోషానికేం తక్కువలేదు అయ్యగారికి.

43 EXT/INT. GOPAL HOUSE - MORNING 43

రాఘవ గోపాల్ వాళ్ళ ఇంటికి వచ్చాడు.

బయట అంజయ్య పాలు పోయడానికి అప్పుడే వచ్చాడు.

లోపల డాక్టర్ సురేష్ గోపాల్ వాళ్ళ బామ్మ కి చెకప్ చేస్తున్నాడు. గోపాల్ గుమ్మంలోనే నిలబడి ఉన్నాడు.

(CONTINUED)

దుగ్గుతూ ఆయాస పడుతున్న బామ్మని చూసి

రాఘువ
ఎట్లా ఉందిరా మీ బామ్మ కి ఇపుడు.

గోపాల్ ఇంట్లోంచి బయటికి వస్తూ low voice లో

గోపాల్
ఎదో మన ప్రయత్నం మనం చెయ్యడమే గానీ.. లాభం లేదు రా.. ఇంక ఇదే ఆఖరి సంవత్సరం. ఉన్న ఈ ఒక్క ఇయర్ బాగా చూస్కోవాలి..

రాఘువ
అదేంట్రా!! వేరే డాక్టర్ కి చూపించండి.. ఈ సురేషు RMP గా

గోపాల్
ఉహు.. డాక్టర్ కాదు రా. మా బామ్మా జాతకం లో 78 మార్క్స్ రా. 74 నించి నడవలేదు అని ఉంది. అలానే జరుగుతంది

రాఘువ
(గట్టిగా) రేయ్.. ఆపరా బాబ్బూ.. నోట్లోనించి మంచి మాట ఒక్కటి రాదు నీకు.

గోపాల్
నేనేమన్నారా.. ఉన్నమాట చెప్పా అంతేగా.. నువ్వేంటి ఇంత పొద్దున్నే వచ్చా?

రాఘవ తన ఫోన్ లో ఒక మెసేజ్ చూపిస్తాడు. సంధ్య నించి ఉంటుంది.

సంధ్య
నావల్ల నువ్ హోటల్ మానుకోవద్దు. నీకు నచ్చితే తీస్కో. నాకేం ప్రాబ్లం లేదు.

గోపాల్
ఓ.. అనుకున్నా ఇలాంటి మెసేజ్ ఎదో వస్తదని

ఒకరకమయిన నవ్వుతో అంటాడు.

రాఘువ
అయినా ఎందుకులే.. దానికి ఇబ్బంది లేకపోతే నిన్న ఎందుకు ఎలా అంటుంది.

గోపాల్
అర్రేయ్ బాబూ.. నీ ఎదవ డౌట్ లు ఆపు. ఆ పిల్లే పెట్టింది కదా నాకేం ప్రాబ్లం లేదు అని. నీకు నచ్చితే తీస్కో. నాకైతే నచ్చలా..!

రాఘవ ఆలోచిస్తాడు. ఫోన్ తీసుకుని నాగేశ్వరావు కి చేస్తాడు.

రాఘువ
ఆ మావయ్య.. ఆలోచిస్తే మీరు చెప్పింది కరెక్ట్ అనిపిస్తోంది.. తీస్కుందాం అనుకుంటున్నా షెడ్.

(CONTINUED)

CONTINUED: 3

రాఘవ ఫోన్ మాట్లాడుతూ అలా పక్కకి వెళ్ళాడు.

ఇంతలో.. అంజయ్య షాలు పొయ్యడానికి ముందుకి వంగుతాడు, పై జేబులో ఉన్న ఫోన్ కాస్తా పాలల్లో పడిపోతుంది.

అంజయ్య
ఓసి దీని దుంప తెగ. మళ్ళీ పడిపోయింది

అని ఫాస్ట్ గా పాలల్లో పడ్డ ఫోన్ తీస్తాడు. అద్ది బయటికి తీసేపటికి పాటలు రాట్టం ఆగిపోయి ఉంటుంది. తుండు గుడ్డ తో తుడిచి.. ఉఫ్ అని గట్టిగ ఊది మళ్ళీ ట్రై చేస్తాడు.

అంజయ్య (CONT'D)
ఒరే ఒరే ఒరే!! తేడా పడ్డట్టుందే మళ్ళీ ఎవ్వారం...

గబాలున గోపాల్ దగ్గరికి వచ్చి

అంజయ్య (CONT'D)
గోపాలూ... పాలల్లో పడిపోయింది.. ఎదో అయ్యింది చూడు.

గోపాల్
ఎప్పుడూ పాలల్లోనే పడేస్కున్తావెంది? అప్పుడప్పుడు నీళ్ళలో కూడా ఏస్కో

అని ఫోను తీసుకుని చూసి

గోపాల్ (CONT'D)
ఈ ఫోను పోయింది ... కొత్తది తీస్కోవాల్సిందే

అంజయ్య
అదేంది ఒక్క సారి పడేస్కుంటే పొతే ఎట్టా?

గోపాల్
అందుకే ఒకేసారి మంచిది తీసుకోవాలి. ఆనిక్క షాప్ కాడికి రా.. వెయ్యి రూపాయల్లో ఉన్నాయి మంచివి.

అంజయ్య
వెయ్యి రూపాయలా.. ఈ ఫోనుల మీద డబ్బులు పెట్టి దండగ.. ఊరికే పోతున్నాయి.. నాలుగొందలలో ఓ మంచి ఫోన్ ఇప్పించు గోపాలు

గోపాల్
నాలుగొందలలో మనదగ్గర ఉండవంజయ్య.. మళ్ళీ గుంటూరు పోయిరావాలి నీ ఒక్క దానికోసం

విసుగ్గా అన్నాడు. అంజయ్య వదలట్లేదు. ఇంతలో

సురేష్ డాక్టర్
గోపాలు.. గుంటూరు ఏమైనా వెళ్తున్నావా?

గోపాల్
ఎందుకండీ?

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 4

సురేష్ డాక్టర్
మీ బామ్మ కి ఈ మందులు తీసుకురా వెళ్తే..
మనూళ్ళో దొరకట్లా

సరే అని తీసుకుంటాడు చీటీ.

అంజయ్య
ఆ.. ఆ పనితో పాటు నా పని కూడా చూడు
బాబు.

గోపాల్
ష్.. సరే.. చూస్తాలే గోల జేయ్యబాక

అంటూ బయటికి నడుస్తాడు. రాఘవ అప్పుడే ఫోన్ పెట్టేసి

రాఘవ
చెప్పేసా రా.. అడ్వాన్సు ఇచ్చి రావాలి

గోపాల్
ముందు మీ నాన్న ఒప్పుకోవాలిగా..

కట్

44 INT. KONDALARAO HOUSE - NIGHT 44

రాత్రికి రాఘవ ఇంటికి వచ్చేటప్పటికి లక్ష్మి మంచం మీద పడుకుని ఉంటుంది
నీరసం గా.

రాఘవ
ఏందీ మా, పడుకున్నావ్? బాలేదా?

లక్ష్మి
ఏవి లేదు.. ఊరికే అట్లా నడుం వాల్చా. అన్నం
బేడతా చేతులు కడుక్కో.

రాఘవ
నేను తినేసోచ్చా మా. నువ్?

లక్ష్మి
తిన్నాలే గానీ.. ఏందీ, నాయస్సురావ్ వాళ్ళ
షెడ్ తీసుకుంటున్నావా??

ఎలా తెలిసింది అన్నట్టు expression ఇస్తాడు.

లక్ష్మి (CONT'D)
ఫోన్ చేసాడులే మీ నాన్న కి ఇందాకే.

రాఘవ
ఏమైనా అన్నాడా నాన్నా

అని కోపం గా అంటాడు.

లక్ష్మి'
ఎందుకంత ఆవేశం? నువ్వేమన్నా మినిష్టర్
కలెక్టర్ అనుకున్నావెంది? అన్నీ అడగ్గానే
ఇవ్వడానికి.

(CONTINUED)

CONTINUED: 2

రాఘువ
అబ్బో.. ఎదో నిజంగానే ఇచ్చేస్తున్నట్టు

అని నవ్వుతాడు వెటకారం గా

లక్ష్మి
ఇవ్వక ఎం తగ్గిందయ్యా నీకు?

అని ఎదో చెప్పబోతే దొడ్లో నుంచి అడుగుల చప్పుడు విని కొండలరావు వస్తున్నాడని గమనించి

లక్ష్మి (CONT'D)
ఇప్పుడు ఈ గొడవెందుకు లే. పడుకో పో రేపు మాట్లాడదాం

అంటుంది. సరే అని రాఘువ పైకి వెళ్ళాడు. సరిగ్గా అప్పుడే కొబ్బరి నూనె సీసా పట్టుకుని కొండలరావు వస్తాడు ఇంట్లోకి.

కొబ్బరి నూనె డబ్బా లో నూనె చేతిలో పోసుకుని మంచం మీద కూర్చుని లక్ష్మి కి మోకాళ్ళు కి రాస్తూ మర్దన చేస్తూ ఉంటాడు. చెయ్యి పెట్టి కాళ్ళు నొక్కగానే, లక్ష్మి ఏడుపు + నవ్వు తో కలిపిన expression తో

లక్ష్మి (CONT'D)
అమ్మో.. నా వల్ల కాదు.. అబ్బో

అని అంటుంది. కొండలరావు ఒక నవ్వు expression ఇచ్చి

కొండలరావు
హహ. ముసల్దానివి అయ్యోయావ్ అప్పుడే! డాక్టర్ కింద కూర్చోవద్దు మోకాళ్ళు నొప్పులకి అని చెప్పాడు కదా. అయినా నువ్వు యినవ్. నువ్వు నీ కొడుకు ఎ రోజూ నేను చెప్పింది విన్న పాపాన బోలా..

లక్ష్మి
పెద్దగా అరవబాకు. విన్నాడంటే గొడవ మళ్ళీ

అని మెల్లగా అంటుంది.

కొండలరావు
ఏందే అరవబాకు??? సొంతంగా హొటల్ పెట్టుకునేంత పెద్దోడయిపోయాడు!!

అని కాలు గట్టిగా నొక్కుతాడు. లక్ష్మి కి నొప్పొచ్చి

లక్ష్మి
అమ్మో..చిన్నగండీ..

అని pause ఇచ్చి

లక్ష్మి (CONT'D)
పెద్దోడు కాక పిల్లోడా? మొన్నటిదాకా గాలికి తిరుగుతున్నాడని తిట్టావ్. ఇపుడు వాడే ఎదో ప్రయత్నం చేస్తున్నాడు కదా... వాడిది వాడు చూసుకోడానికి వదిలేయాలి..

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

అని కొంచెం జరుగుతుంది.

కొండలరావు
అవును కదా.. సరే మరి డబ్బులు కూడా వాడ్నే చూసుకోమను. నా నించి రూపాయ కూడా ఇవ్వను

అని కాలి వెళ్ళు విరుస్తూ ఉంటాడు. చిటుక్ మని

లక్ష్మి
అబ్బో.. (హ్) కానీ నాయన..(హ్) ఎదో మూట దాచిపెట్టినట్టు అకడ మరి!

చిటుక్ సౌండ్ వచ్చినప్పుడు ఆ చిటుక కి react అవుతూ మాట్లాడుతుంది.

కొండలరావు నవ్వుతాడు. చిలక నవ్వు

లక్ష్మి (CONT'D)
ఏందీ లేకపోతే. ముప్పైయేల్లకి ముందు మనం ఈ ఊరు ఒచ్చినప్పుడు ఏమన్నావ్ నువ్వు...

మా నాన్న ఎం దాచలేదు. మీ నాన్న ఎం ఇవ్వలేదు. ఎవరైనా ఒక చెయ్యేసుంటే వేరే లా ఉండేది అన్నావా లేదా?

మరిప్పుడు.. వాడూ అంతే అనుకుంటాడు గా.

కొండలరావు
అప్పుడు ఉత్తి చేతులతో వచ్చాం ఊరు. ఇప్పుడు వాడికి ఊళ్ళో హోటల్ ఉంది గా.. అది చూసుకోమను!

లక్ష్మి
అప్పుడు మనకి పడితే పట్టుకోడానికి ఎవరూ లేరు. రేపు ఈడికి గుంటూరు లో పోతే మనం ఉన్నాం గా.

అయినా నీకు చెప్పి దండగ. నువ్వు ముడ్డి కదిలిచ్చవు ఇంకోల్లని కదిల్చనీయవు.

కొండలరావు ఎదో ఆలోచనలో బడ్డాడు.

కొండలరావు
ఇపుడూ, నేనైనా వాడి మంచికేగా చెప్పేది. ఎప్పుడూ నేను కానోడ్ని అవుతాగాని, నా బాధ ఎవడికీ పట్టదు

లక్ష్మి
నీ బాధ తరవాత చూద్దాం లే గానీ, రేపు ఆ చిట్టి కోసం ఉన్న డబ్బులు ఇచ్చేసి అడ్వాన్సు ఇమ్మనండి

కొండలరావు కి కోపం వస్తుంది.

కొండలరావు
ఏమో పో. నేనీయను.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 4

అని లేచి వెళ్తాడు

లక్ష్మి
ఒక కాలే ఒత్తి పోతావెంది? రా

కొండలరావు
నాకు నిద్రొస్తోంది పో

అని వెళ్లి చిన్న పిల్లోడు అలిగినట్టు వెళ్లి పడుకుంటాడు. ఎదో ఆలోచన!

45 EXT. KONDALARAO HOUSE - NIGHT 45

పైన రాఘవ కూడా ఎదో ఆలోచన!! నిద్రపోరు ఇద్దరూ!

46 EXT/INT. KONDALARAO HOUSE - DAY 46

Next day morning.

రాఘవని ఎవ్వరూ లేపలేదు. హోటల్ పని అయిపోతుంది అప్పటికే.

లేచాక రాఘవ కోపం తగ్గినట్టుంది. వెళ్లి సామాన్లు సర్దడం లో హెల్ప్ చేస్తున్నాడు. మాటలు మాత్రం లేవు. ఇంతలో లక్ష్మి

లక్ష్మి
ఆ పనులు మేం చూస్తాం లే స్నానం చేసి రా పో. హీటర్ పెట్టా

రాఘవ స్నానం చేసి వస్తాడు. దేవుడికి దండం పెట్టుకోమంతుంది. ప్చ్ అంటాడు. లక్ష్మి దేవుడి గూట్లో ఉన్న డబ్బులు చేతిలో పెడుతుంది.

లక్ష్మి (CONT'D)
నాగేశ్వరరావు కి వెల్లి అడ్వాన్సు ఇచ్చి రా పో.

రాఘవ SHOCK!

రాఘవ
ఏండీ మా రాత్రికి రాత్రి ఈ మార్పు.. దేవుడు కల్లోకొచ్చి చెప్పాడా!

అని నవ్వుతాడు.

లక్ష్మి
నీదేం బోయింది సొమ్ము నీది కాదుగా. ఒక దాని మీద పెట్టాలంటే అన్నీ ఆలోచించాలి మేవు. వెళ్ళు.

కొండలరావు మంచం మీద మూతి ముడుచుకుని కూర్చుని ఉంటాడు. గుంభనంగా.

రాఘవ వెళ్తూ వెళ్తూ కొండలరావు బుగ్గ గట్టిగా గిల్లి పారిపోతాడు.

కొండలరావు
డబ్బులు జాగర్త ముండా!!

అని గట్టిగా అరిచి లక్ష్మి వైపు చూసి చిలక నవ్వు ఇస్తాడు.

47 EXT. VILLAGE NEW ROADS - DAY 47

రాఘువ గోపాల్ బైక్ మీద మల్లికార్జునరావు వేయించిన కొత్త రోడ్ల మీదుగా గుంటూరు వెళ్తారు. (Single shot)

48 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 48

నాగేశ్వరావు డబ్బులు లెక్కబెడుతూ మాట్లాడుతూ ఉంటాడు. ఎదురుగా రాఘువ గోపాల్ ఉన్నారు.

నాగేశ్వరరావు
మీ నాన్న ఒప్పుకోడం గ్రేట్ రాఘువా! నిన్న ఇష్టం లేదన్నట్టు మాట్లాడాడే!

రాఘువ
అన్నీ ఆలోచించాలిగా మావయ్య! రూపాయ్ రెండ్రూపాయలు కాదు గా.

అంటూ ఉండగా సంధ్య ఇల్లు ఊడుస్తూ అటు వైపు వస్తుంది.

నాగేశ్వరరావు
ఏదైనా.. మంచి పని చేస్తున్నావు రాఘువ.. ఇవ్వాళ రేపు ఉద్యోగాల కంటే బిజినెస్ లే బెటర్..

రాఘువ modest గా ఒక నవ్వు నవ్వుతాడు.

సంధ్య ఈ మాటలు వినింది. మంచి feeling కలిగింది. ఊడుస్తూనే వేరే గదిలోకి వెళ్ళిపోయింది.

నాగేశ్వరరావు (CONT'D)
అన్నట్టు.. అడ్వాన్సు ఇచ్చాక మళ్ళీ ఇచ్చేది లేదు రాఘువ.

అంటాడు. రాఘువ "అదేంటి?" అన్నట్టు చూస్తాడు.

నాగేశ్వరరావు (CONT'D)
ఆహ్.. ఏం లేదు.. ఎప్పటి నుంచో పైన ఒక పోర్షన్ కట్టి రెంటుకి ఇద్దాం అనుకుంటున్నాను.. ఇప్పుడు మీరు మిగతా మొత్తం డబ్బులు ఇస్తారు కదా.. దానితో వేద్దాం అని.. మళ్ళీ వర్షాకాలం వచ్చేలోపు పూర్తి చేసెయ్యాలి కదా..

రాఘువ
ఆ.. దానిదేముంది మామయ్య.. ఓ వారంలో డబ్బులు రావల్సినయి ఉన్నాయి.. అయి రాంగానే మొత్తం ఇచ్చేస్తా..

నాగేశ్వరరావు "మంచిది" అన్నట్టు తల ఊపుతాడు. రాఘువ గోపాల్ బయటికి వస్తారు.

49 EXT. NAGESWARA RAO HOUSE - DAY 49

బయటికి వచ్చాక రాఘువ బండి ఎక్కాక

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గోపాల్
నిన్ను బస్టాండ్ దగ్గర దింపుతా.. బస్సు ఎక్కి ఎల్లిపో మనూరు

రాఘువ
ఎరా? ఏమైంది?

గోపాల్
చిన్న పనుంది పోరా !

కట్

50 EXT/INT. CELLPHONE SHOP - DAY 50

గోపాల్ హీరో లాగా బిల్డ్ అప్ ఇచ్చుకుంటూ cellphone షాప్ దగ్గర దిగుతాడు. లోపలికి వచ్చి

గోపాల్
ఏం కృష్ణ, మీ లక్ష్మి ఎలా ఉంది?

అని డైరెక్ట్ గా గౌతమి ఉన్న దగ్గరికి వెళ్తాడు. కృష్ణ ఎదో చెప్తున్నాడు అది పట్టించుకోడు. 'ఇంక నన్ను అడిగి ఎందుకు బొక్క' అన్న expression ఇస్తాడు కృష్ణ.

గోపాల్ గౌతమి దగ్గరికి వెళ్ళగానే ముగ్గేయడం మొదలెడతాడు.

గోపాల్ (CONT'D)
నాలుగు వందల్లో ఏమైనా ఫోన్ లు చూపించండి

అని సిగ్గు పడుతూ అడుగుతాడు. గౌతమి కింద సొరుగు లోంచి ఒక్కొక్క ఫోన్ తీసి టేబుల్ మీద పెడుతోంది.

గౌత్తమి
నాలుగు వందల్లో లేవు.. ఏడు వందల నుంచి ఉన్నాయి.. ఇవి చూడండి..

ఒక ఫోన్ తీసి చూస్తూ.

గోపాల్
మాట బానే వినపడుతుందా అండి?

వెంటనే low వాయిస్ లో

గోపాల్ (CONT'D)
కొంచెం మాట్లాడాలి బయటికి వస్తారా?

ఫోన్ తీయడానికి కిందకి వంగిన గౌతమి షాక్ అయ్యి గోపాల్ ని చూస్తుంది.

పక్కన ప్రమీల (sales girl) గమనిస్తూ ఉంటుంది ఈ conversation.

గోపాల్ (CONT'D)
ఎంత ఇది?

గౌతమి
రెండువేలు

(CONTINUED)

గోపాల్
కెమెరా బానే ఉందా?

అని ఫోన్ కెమెరా ఓపెన్ చేసి చూస్తాడు. తనని ఫోన్ లో చూస్తూ మాట్లాడతాడు.

గోపాల్ (CONT'D)
బట్టలు రంగు మారదు గా? ఫోటో తీస్తే

అర్థం కాలేదు అన్నట్టు expression ఇస్తుంది గౌతమి. వీడు low వాయిస్ లో..

గోపాల్ (CONT'D)
బయట బట్టల కొట్టు ఎదురు ఉంటా

అని మళ్ళీ

గోపాల్ (CONT'D)
మొన్నొకటి ఇలాంటిదే తీస్కెళ్లా! బ్లూ డ్రెస్ తీస్తె బ్లాకు వచిందంట.. కస్టమర్ కంప్లయింటు.

అని ఒక నవ్వు నవ్వి.

గోపాల్ (CONT'D)
సరే.. మళ్ళీ వస్తాను.. (low voice) బట్టల కొట్టు..!

అని బయటికి వెళ్తాడు.

51 EXT. KOTHAPET CLOTH MARKET - DAY 51

గోపాల్ గౌతమి కోసం ఎదురుచూస్తూ వుంటాడు. ఎంతకీ రాదు. ఎందుకు రావట్లేదో అని విసుక్కుంటూ ఉంటాడు.

52 INT. CELLPHONE SHOP - DAY 52

గోపాల్ ధైర్యం చేసి మళ్ళీ లోపలికి వస్తాడు. కృష్ణ వింతగా చూస్తూ ఉంటాడు.

గోపాల్
ఏదీ ఇందాక చూపించిన ఫోన్ ఒకసారి చూపించండి

అని గౌతమి దగ్గరికి వస్తాడు. మెల్లగా low voice లో మళ్ళీ

గోపాల్ (CONT'D)
ఎంటండి రాలేదు? కోపమొచ్చిందా?

గౌతమి ఫోన్ లు అన్నీ ఒక చోట పెట్టి

గౌతమి
వీటిల్లో ఇందాక ఏది చూపించింది?

అని low tone లో.

గౌతమి (CONT'D)
వీధంతా బట్టల కోట్లే .. ఎక్కడికని రావాలి?

(CONTINUED)

Created using Celtx

అంటుంది. గోపాల్ మొహం వెలిగిపోతుంది.

low tone లో

గోపాల్
వెంకటేశ్వర fashions

అని బిల్ కట్టి వెళ్ళిపోతాడు.

53 EXT. KOTHAPET CLOTH MARKET - DAY 53

లైన్ గా అన్నీ బట్టల కొట్లే ఉన్నాయి అక్కడ.

గౌతమి వెతుక్కుంటూ వస్తోంది. షాప్ కి షాప్ కి మధ్య ఉన్న చిన్న corridor లో గోపాల్ ఎదురు చూస్తున్నాడు. గౌతమి రాగానే పిలిచాడు.

ఇద్దరూ సిగ్గు పడుతూ ఉంటారు. కొంత సైలెన్స్.

గౌతమి
ఏంటి రమ్మన్నారు?

గోపాల్ ధైర్యం తెచ్చుకుని

గోపాల్
నేనూ, మిమ్మల్ని ఎప్పట్నుంచో ఒకటి
అడగాలనుకుంటున్నాను

గౌతమి
అవునా, నేను కూడా

గోపాల్
మీరేం అడగాలనుకుంటున్నారు?

గౌతమి
ముందు మీరు చెప్పండి

సిగ్గు పడుతూ.. అడగాలో వద్దో అర్థం కాక మొత్తానికి అడిగేస్తాడు.

గోపాల్
మ్... మీ.. డేట్ అఫ్ బర్త్ ఇస్తారా?!!!

తను confuse అవుతుంది. మళ్ళీ మాములుగా

గౌతమి
జనవరి 16, 95. ఎందుకు

అంటుంది.

గోపాల్
హా ఒకే. చిన్న పనుంది. మళ్ళీ చెప్తా.

అని బయలుదేరతాడు. తను వెనక్కి తిరిగి వెళ్లబోతుంటే..

గోపాల్ (CONT'D)
గౌతిమి గారు



Created using Celtx

CONTINUED: 2

వెనక్కి తిరిగి చూస్తుంది. ముఖం లో చిన్న ఆశ.

గోపాల్ (CONT'D)
టైం చెప్పలేదు!!

అంటాడు.

గౌతమి
7.40 పొద్దున్న

అంటుంది. ఆ సరే అని బండి ఎక్కి వెళ్తాడు. తత్తర లో గౌతమి ఏం అడగాలి అనుకుందో కూడా అడగలేదు వాడు.

గౌతమి కి గోపాల్ ప్రవర్తన సరిగా అర్ధం కాలేదు. కుదురుగా రెండు నిమిషాలు కూడా మాట్లాడలేదు అతను.

మళ్ళీ షాప్ వైపుకి నడిచింది.

54 INT. CELLPHONE SHOP - DAY 54

గౌతమి కొంచెం డల్ గా లోపలికి వస్తుంది. ప్రమీల ఆత్రంగా దగ్గరికి వచ్చి

ప్రమీల
ఏమన్నాడు?

గౌతమి మౌనం గా తనపని తను చేస్కున్తోంది

ప్రమీల (CONT'D)
propose చేసాడా?

తన ముఖంలో curiosity.

గౌతమి
అంత లేదు. డేట్ అఫ్ బర్త్ అడిగాడు.

ప్రమీల
అవునా. ఇంకేం. ఒకేసారి ముహూర్తాలు పెట్టుకుని వస్తాడేమో

గౌతమి ఒక చిన్న చిరునవ్వు ఇచ్చింది కానీ ఆమె మనసులో ఇంకా ఏదో ఆలోచన ఉంది.

గౌతమి
నువ్వన్నదే నిజమయితే బావుండు.

ప్రమీల
అవ్వక ఏముంది లే. లేకపోతె నీ డేట్ అఫ్ బర్త్ తీస్కుని అతనేం చేస్కుంటాడు. చూస్తూ ఉండు మీ ఇంటికి డైరెక్ట్ గా వచ్చేస్తాడు పెళ్లి సంబంధానికి

గౌతమి
ఇప్పుడున్న పరిస్థితుల్లో మా ఫ్యామిలీని వదిలేసి వెళ్ళలేనే. పెళ్లయిన తర్వాత కూడా వాళ్ళని నేనే చూస్కోవాలి. ఆ విషయం చెప్దామనుకున్నా కాని ఆ అబ్బాయ్

(MORE)

(CONTINUED)

CONTINUED: 2

గౌతమి (CONT'D)
వినకుండా వెళ్ళిపోయాడు. (pause)

ప్రమీల
గోపాల్ అర్థం చేసుకుంటాడేమో లే.. అయినా మీ నాన్న తెచ్చిన ఆ ఆటో డ్రైవర్ గాడికంటే గోపాల్ వంద రెట్లు నయం.

గౌతమి Face లో.. 'నిజమే కాని ఎం చెయ్యాలి' అనే హెల్ప్లెస్స్ expression ఉంటుంది.

Stay on Goutami Expression.

కట్

55 INT. GOPAL CELLPHONE SHOP - DAY 55

[గోపాల్ షాప్ ముందు బోర్డులు పెట్టి ఉంటాయి. "మెమొరి కార్డులో పాటలు డౌన్లోడింగు చెయ్యబడ్డును - 50/-", "కొత్త సినిమాలు ఫోనులో ఎక్కించబడును - 50/-", "ఆన్ లైన్ లో ఆర్డర్లు పెట్టబడును"]

గోపాల్ హడావిడిగా తన షాప్ కి వచ్చి, Shutter open చేసి, Computer On చేసి, onlinejyothisham.com open చేసి తన Date of birth, గౌతమి Date of birth ఇచ్చి చూస్కుంటాడు.

18% వస్తుంది.

షాక్ అవుతాడు.

వెంటనే ఇంకో tab ఓపెన్ చేసి astrosage.com లో చూస్తాడు. అందులో కూడా 18% వస్తుంది.

చాలా డిసప్పాయింట్ అవుతాడు.

ఇంతలో కస్టమర్ ఒకడు వచ్చి స్టూల్ మీద కూర్చుంటాడు.

కస్టమర్
ఇదుగో గోపాలూ.. ఇందులో పాటలు ఎక్కిచ్చి ఇయ్యి

గోపాల్ ఎదో ఆలోచించుకుని.. తల అడ్డంగా ఆడించి.. tabs close చేసి లేచి..

గోపాల్
కొత్తయ్యా పాతయ్యా?

కట్

56 EXT/INT. KONDALARAO HOTEL - DAY 56

మూర్తి వాళ్ళు పేపర్ చదువుకుంటున్నారు. దాని మీద పక్కన వాళ్ళతో డిస్కషన్ జరుగుతోంది...

లక్ష్మి దోస లు వేస్తూ ఉంటుంది. రాఘవ పార్సెల్ కడుతూ ఉంటాడు.

గోపాల్ బండి వేసుకుని వచ్చాడు.

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్
రెండు బొండా పెట్టరా

వెనక కొండలరావు ఇస్త్రీ చొక్కా వేస్కుంటూ బయటికి వెళ్తున్నాడు.

కొండలరావు
ఎవే నేను చిట్టీ పాడేస్తా.. కూరలేవైనా కావాలా?

లక్ష్మి
ఉహు. ఉన్నాయ్ అన్నీ

సరే అనుకుని కొండలరావు వెళ్తాడు. రాఘవ బొండా పెట్టి ఇస్తూ

రాఘవ
ఎరా నిన్నేం మాట్లాడావ్ ఆ పిల్ల తో

గోపాల్
పర్సనల్ రా

రాఘవ
నీ ముడ్డి రా. చెప్పు మూసుకుని.

గోపాల్
వదిలేయ్ రా.. అవన్నీ వర్కౌట్ అయ్యేవి కాదు.

రాఘవ
రేయ్.. సొల్లాపి విషయం చెప్పరా..

గోపాల్
ఎక్కువేం మాట్లాడలా!. డేట్ అఫ్ బర్త్ అడిగా..

ఆ మాట చెప్పగానే రాఘవ తిడతాడు అని తెలుసు గోపాల్ కి. ఒక విధంగా
తల దించుకుని చెప్తాడు.

రాఘవ
ఏందీ!!! ఎడ్డి నాయాల సిగ్గు లేదు రా నీకు!?
చదువుకున్నవా అసలు? పాపం ఆ పిల్ల ఎంత
ఫీల్ అయి ఉంటుంది?

గోపాల్
ఆపు సామి... అసలు ఫీల్ అవడానికి ఏముంది?
నేనేమైనా ఆమ కులం అడిగానా? పోనీ పార్కులకి
రమ్మన్నానా, సినిమాకి రమ్మన్నానా? పద్ధతిగా
జాతకాలు కలిస్తే మాట్లాడి పెళ్లి చేస్కుందాం
అనుకుంటున్నా, తప్పేముంది అంటాడు.
కలవలేదు వదిలేసా.

రాఘవ
తప్పేం లేదు రా బాబు. నువ్వు గోప్పోడివి

అని లక్ష్మి వేసిచ్చిన దోసని ప్లేట్ లో పెట్టి మూర్తి దగ్గరికి వెళ్లి పెడతాడు.

మూర్తి
ఏందీ రాఘవా మకాం గుంటూరు లో పెట్టుకుంటా
అన్నావంటా??

(CONTINUED)

CONTINUED: 3

రాఘవ
అవును!!

రాఘవ కొంచం పొగరుగానే అన్నాడు. దోస ఇచ్చేసి వెనక్కి వెళ్ళాడు.

సలాం
చక్కగా ఊళ్ళో ఉండక ఎందుకబ్బా నీకు.
అందరికి సిటీలకి పోవడం ఫ్యాషనయిపోయింది.
ఈడ ఎం నచ్చలేదు నీకు?

రాఘవకి చిర్రెత్తుకొచ్చింది. ఎన్నో రోజుల నుంచి అణిచి పెట్టుకున్న కచ్చి బయటికొచ్చింది.

రాఘవ
ఏవుంది నచ్చడానికి ఈడ? ఒక్కడన్నా సరిగా తినేవాడున్నాడా? పొద్దున్నే పాచినోళ్లేస్కోని తయారవడం తప్ప. రెండు గంటలు పేపర్ చదివి, రెండు గంటలు ముచ్చట్లు బెట్టి, రెండు ఇడ్లీ తిని పోతారు.. తిండం చేతగానోళ్లకి వండి పెట్టడం ఎందుకు దండగ..? అసలు ఆ పేపర్ మాన్పించేస్తే మీలో సగం మంది రాను కూడా రారు.

ఒకడు
వార్నీ.. ఏందిరా అట్ల మాట్లాడతావ్.. మీ నాన్న కూడా ఈడ ఎదిగినోడే.. అది మర్చిపోబాక.

వెంటనే వెనక్కి తిరిగి.. tone పెద్దది చేసి

రాఘవ
ఈడ ఉన్నాడు కాబట్టే ఇక్కడే ఉండిపోయాడు. వేరే చోటయితే ఇంకోలా ఉండేది మా పరిస్తితి. దోస రేట్ రూపాయ్ పెంచితే వారం మూలిగారు. 5 రూపాయలకి ఎవడిస్తాడు దోస!!? గుంటూరు పో.. అసలు రేట్లు తెలుస్తాయి. ఎంత అద్భుతంగా చేస్తా బొంబాయి చట్నీ. ఏరోజైనా తిన్నారా సరిగ్గా? అయినా మీకు నా వేల్యూ ఇప్పుడు కాదు.. నేను గుంటూరు పోయాక తెలుస్తది.

అని గొప్పగా చెప్పుకుంటాడు. అక్కడ ఉన్నవాళ్ళు అంతా "ఏం బుట్టింది వీడికి?" అన్నట్టు చూస్తున్నారు. షాక్ లో.

గోపాల్ "ఇంకా నాలుగు తిట్టు" అన్నట్టు నవ్వుతూ నిలబడ్డాడు. లక్ష్మి దోస వేస్తూ ఉంటుంది. తనేం మాట్లాడదు రాఘవ అనేటప్పుడు.

మూర్తి ఎదో అనబోతుంటే గుమ్మం దగ్గరున్న ఒకడు బయటికి చూసి..

ఒకడు
రేయ్ రాఘవ.. మీ నాన్న చూడు..

అని కంగారు గా లేచి పరిగెడతాడు. లక్ష్మి చూసి షాక్. దోస మధ్యలో వదిలేసి పరిగెడుతుంది. అందరూ హొటల్ వదిలేసి అటు పరిగెడతారు.

చూస్తే కొండలరావు బట్టలు చిమ్ముకుని ఆవేశంగా ఆయాస పడుతూ ఊగిపోయి నడుస్తూ ఉంటాడు. అందరూ చుట్టూ మూగి

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 4

లక్ష్మి
అయ్యో.. ఏమైందండీ!

కొండలరావు
ఆ చీటీ పాట లంజోడుకు.. మల్లికార్జునరావు IP
పెట్టేసాడు

అని పెద్దగా అరిచేసి కుప్ప కూలిపోతాడు. రాఘవ, లక్ష్మి మొహాల్లో షాక్.

దోస మాడిపోతూ ఉంటుంది.

57 EXT/INT. CLINIC - DAY 57

కొండలరావు చొక్కా లేకుండా బెడ్ మీద పడుకుని ఉన్నాడు.. డాక్టర్ bp చెక్ చేస్తూ ఉంటాడు. రాఘవ, లక్ష్మి, మూర్తి అక్కడే ఉన్నారు.

సురేష్ డాక్టర్
ఏందీ కొండలరావు ఎందుకంత ఆవేశం నీకు?

కొండలరావు
నీయి ఆరు లక్షలు పోతే అప్పుడు తెలుస్తది నీకు

అని అరుస్తాడు.

సురేష్ డాక్టర్
ఇదుగో నువ్విలా ఆవేసపడితే heart attack
వచ్చి ఇంకో ఆరు లక్షలు పోతాయి ఆపరేషన్ కి
ముందే చెప్తున్నా.

అని రాఘవ వైపు తిరిగి

సురేష్ డాక్టర్ (CONT'D)
రాఘవ, మీ నాన్న కి టెన్షన్ రానీకూడదు

అని ఎదో చెప్ప బోతుంటే.. కొండలరావు ఆవేశం గా bp machine పీకేసి

కొండలరావు
ఎహే తీ బొక్కలో ఆపరేషన్.

అని లేచి..

కొండలరావు (CONT'D)
రేయ్ రాఘువ పద రా! ఇవ్వాళ అటో ఇటో
తేలిపోవాలి.

అని ఫాస్ట్ గా బయటికి కదుల్తాడు. చొక్కా లేకుండా. ఎవరు ఆపినా ఆగకుండా. రాఘువ కూడా ఆవేశంగా వెనకే వెళ్తాడు. లక్ష్మి కొండలరావు చొక్కా లేకుండా వెళ్ళడం చూసి

లక్ష్మి
ఏందీ అఘాయిత్యం. చూడలేకపోతున్నా.

అని వెనక పరిగెత్తి చొక్కా ఇస్తుంది.

58 EXT. VILLAGE ROADS - DAY 58

కొండలరావు ఆవేశం గా ఆ చొక్కా వేసుకుంటూ పెద్ద గొడవకి వెళ్తున్నట్టు వెళ్తున్నాడు. వెనక రాఘవ, మూర్తి, లక్ష్మి, సలాం ఇంకొందరు కూడా ఫాస్ట్ గా నడుస్తూ ఉంటారు.

మల్లికార్జునరావు వాళ్ళ ఇంటి సందు దాకా వెళ్ళగానే అక్కడ పెద్ద గొడవ జరుగుతున్న శబ్దాలు వినపడతాయి.

జనాలు గుమిగూడి ఉంటారు.

అంతే. అప్పటిదాకా గొడవకి నడిచిన కొండలరావు ఇప్పుడు ఏమవుతోంది అని చూడటానికి పరిగేడతాడు.

59 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - DAY 59

జనాల్ని తప్పుకుని చూస్తె అంజియ్య తాగేసి మల్లికార్జున కొడుకు సురేంద్ర ని పిచ్చ బూతులు తిడుతున్నాడు.

గుమ్మం లో మల్లికార్జునరావు భార్య సోష వచ్చి పడిపోయి ఉంది. పక్కన ఉన్న ఆడ వాళ్ళు ఆమెకి సపర్యలు చేస్తున్నారు.

అంజయ్య
నీ ఎమ్మా.. రూపాయ్ రూపాయ దాపెట్టుకున్న సొమ్ము. నా కూతురు సదువు కోసం పెట్టుకున్న సొమ్ము.. కాజేసేసారు కదరా.. లంజా కొడకల్లారా(బీప్)

గోపాల్
రేయ్ అంజయ్య. తాగేసి ఏందీ రా ఆ మాటలు? పెద్దంతరం చిన్నంతరం లేకుండా?

అంజయ్య
రేయ్..

అని అంజయ్య వేలు అతని వైపు చూపించి..

అంజయ్య (CONT'D)
దేన్గేయ్(బీప్) రా. డబ్బులు మొత్తం దొబ్బేసి ఇంకా పెద్దరికం ఏందీ రా..

అని ఆల్మోస్ట్ ఏడుస్తూ ఉంటాడు. తాగేసి ఊగుతూ ఉంటాడు.

కొంతమంది జనాలు నవ్వుతూ ఉంటారు. అదో ఎంటర్టైన్మెంట్ లాగా ఉంటుంది.

60 EXT. KIRANA STORE - DAY 60

వెనక ఒక కిరాణ కొట్టు దగ్గరికి ఒకాయన వచ్చి లోపల ఉన్న అతనికి చెప్తున్నాడు

ఒకాయన
అంజియ్య మల్లికార్జున కొడుకుని అమ్మ లక్కలు తిడతన్నాడు చూద్దాం రా

అని గొడవ చూడటానికి పిలుచుకోస్తాడు.

61 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - DAY 61

గొడవ లో గోపాల్ బాధలో సైలెంట్ గా ఉంటాడు ఆ మాట తరువాత. ఇంకా అంజయ ఎదో అరుస్తూ ఉంటాడు.

ఇంతలో అప్పటిదాకా సైలెంట్ గా ఉన్న సురేంద్ర

సురేంద్ర
ఏందీ రా నీ గోల అన్జియ్యా!! ఓ చెంప మా నాన్న కనపడకుండా పోయాడని మేవు ఏడుస్తుంటే... ఈగల మంద లాగా ఏందీ ఇది

అంజయ్య
నా ఏడుపు నీకు పట్టదు.. నీ ఏడుపు నాకు పట్టదు. ఎవడిది ఆడే...

అని సైగ చేస్తాడు బూతు. He is out of control.

సురేంద్ర
నీ డబ్బులు ఏడికీ పోవు. అర్థమవుతోందా? మా నాన్న లేకపోతే మేము లేవా? దొంగ నా కొడుకుల్లా కనిపిస్తన్నామా?

ఇంతలో వేరే అతను ఒకాయన అందుకుని

ఒకతను
అయినా అంటే గింటే పెద్ద పాట కొండలరావు అనాలి. ఆరు లక్షలు. ఆయనే గమ్మున గా ఉన్నాడు.. నీ ఎమ్మా లక్ష పెట్టి నువ్వేంది రా.

అందరూ కొండలరావు ని చూస్తారు. గొడవకి వచ్చి చొక్కా ఎగేసుకుని ఉన్న కొండలరావు చొక్కా సర్దుకుంటాడు.

సురేంద్ర
ఆయనేం తక్కువ తిన్నా. ఇందాకే ఈరంగ్గం ఎసేసి పోయాడు. ఈడున్న ఎవడి డబ్బులు ఎగ్గొట్టేద్ది లేదు. మా నాన్న తిరిగి రాగానే అందరికీ వడ్డీ తో సహా ఇచ్చేస్తా. రేయ్ అంజియ్యా నెల తర్వాత కనపడు. నీ డబ్బు నాకు రూపాయి కూడా అకర్ల. ఎ జన్మ లో ఎం పాపం చేస్కున్నమో. ప్రతీ అడ్డమైన వాడితో మాటలు పడాల్సి వస్తోంది

అని తిట్టుకుంటూ లోపలి పోతాడు. అంతా సైలెన్స్

DISSOLVE TO BLACK

62 INT. GOPAL CELLPHONE SHOP - NIGHT 62

cellphone షాప్ లో గోపాల్ డల్ గా కూర్చుని ఉన్నాడు. రాఘవ వచ్చాడు. ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూడట్లేదు. ఎదో ఆలోచిస్తున్నారు.

రాఘవ
ఒక్క రోజులో మొత్తం తలకిందులు అయిపోయింది. ఛా...

pause.

(CONTINUED)

CONTINUED: 2

రాఘవ (CONT'D)
అయినా.. మీ పెదనాన్న ఊర్లోంచి పారిపోవడం ఏంట్రా..! అంత డబ్బు ఉన్నపళాన ఇమ్మంటే సురేంద్ర మాత్రం పాపం యాడ్నుంచి తెస్తాడు.. ఇప్పుడు హోటల్ పరిస్తితి ఏంటో అర్ధం కావట్ల.

pause. గోపాల్ నోరు తెరవట్లేదు.

రాఘవ (CONT'D)
అప్పు ఏమైనా పుడుతుందా?

గోపాల్ చూసాడు.

గోపాల్
మన మొహాలు చూసి ఎవరూ రూపాయి కూడా ఇవ్వరు.

Deep sigh రాఘవ

గోపాల్ (CONT'D)
అరేయ్. ఆ హోటల్ ది ఇంక వదిలేసెయ్ రా.. ఈ టైం లో చేసేదేం లేదు.

ఉహు అన్నట్టు expression ఇస్తాడు. ఏదో ఆలోచిస్తూ. Slow zoomin on Raghava face.

63 EXT/INT. KONDALARAO HOUSE - DAY 63

రాఘవ Face close నించి open అవ్వాలి. Slow Zoom out. కొండలరావు తిట్లు వినిపిస్తూ ఉంటాయ్.

కొండలరావు
దరిద్రుడు దొడ్డికెళితే సముద్రం ఎండిపోయింది అంట.. ఈ దరిద్రుడి వల్ల రూపాయి కూడా లాభం లేదు నాకు అంతా నష్టమే. ఏ ముహూర్తాన గుంటూరు అన్నాడో డబ్బులన్నీ పోయాయి..

ముగ్గురూ ఇంటి వెనక దొడ్లో ఉన్నారు. రాఘవ కింద కూచుని ఉన్నాడు. కొండలరావు అటు ఇటు తిరుగుతూ తిడుతున్నాడు. లక్ష్మి బియ్యంలో రాళ్ళు చెరుగుతోంది.

రాఘవ
ఆయన IP పెడితే నేనేం చేసేది? అన్నీ నా మీద పెడతావ్

కొండలరావు
నువ్ మాట్లాడక్కు. ఇంక గుంటూరు లేదు హోటల్ లేదు. మనూర్లోనే చేస్తే పని చెయ్యి. లేదంటే మూస్కొని తిని కూర్చో. నీకు బాగా తెలిసిన పనిగా అది.

లక్ష్మి
అట్లంటే ఎట్టండి? అడ్వాన్సు కట్టాం కదా

(CONTINUED)

CONTINUED: 2

కొండలరావు
పోతే పోనీ.. నిండా మునిగినోడికి చలేంది!?
ఇంకో యాభై ఈ దరిద్రుడి ఖాతా లో పోయినియి
అనుకుంటా.

లక్ష్మి
ఆలోచన లేకుండా ఏందీ నోటికి ఎంత మాటొస్తే
అంత మాట అంటావ్!

కొండలరావు
మరి యాడ్నించి తెమ్మంటావ్ డబ్బులు.. నా
తల తాకట్టు బెట్టా?

అంతా సైలెన్స్. ఇద్దరూ తల దించుకుని ఉంటారు. రాఘవ ఎదో ఆలోచించి..

రాఘవ
అప్పులెం చెయ్యక్కర్లేదు. సంతమాగులూరు లో
ల్యాండ్ ఉంది కదా! అది అమ్మేద్దాం.

కొంచం సంకోచంగానే అన్నాడు.

లక్ష్మి
ఏందీ రా!?

రాఘవ
సంతమాగులూరు లో ల్యాండ్

అని పూర్తి చేయక ముందే..

లక్ష్మి
చీపురు కట్ట తిరగేసి కొడతా.. ఎవనుకున్నావో.
పొలం జోలికొస్తే.. అదొక్కటే మనకున్న ఆస్తి..
నీ హొటల్ అక్కర్ల ఎవక్కర్ల. నోర్మూసుకుని
కూర్చో.

అని తిడుతుంది.

లక్ష్మి అప్పటిదాకా రాఘవకి సపోర్ట్ గా ఉంది. ఆవిడ కూడా ఎదురు
తిరుగుతుంది అని రాఘవ ఊహించలేదు.

రాఘవ ఎదో explain చెయ్యబోతాడు. ఇంతలో కొండలరావు ఆవేశంగా

కొండలరావు
మనం అరిచి లాభం లేదు. వాడికి స్వార్ధం కోసం
మనల్ని కూడా అమ్మేస్తాడు..

అంతే. రాఘవ ఆత్మాభిమానం దెబ్బ తినింది. అతని ముఖం మాడిపోయింది.

Slow zoom in on Raghava face. కొండలరావు వాళ్ళు ఎదో
మాట్లాడుకుంటున్నారు కాని అవి రాఘవకి వినపడట్లేదు. తీవ్రంగా గాయపడింది
అతని మనసు.

లక్ష్మి
ఈ విషయం లో వాడ్ని కాదు మిమ్మల్నే అనాలి.
చిట్టి కడుతున్నప్పుడే చెప్పా..
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

లక్ష్మి (CONT'D)
అన్నీ ఒకళ్ళ దగ్గరే వద్దు అని. మల్లికార్జున రావు నమ్మకస్తుడు అని అన్నీ అక్కడే పెట్టావ్. ఇప్పుడు ఆ నమ్మకాన్ని పెదకాలవలో ముంచేసి పోయాడు.

కొండలరావు
నేనేమైనా కల గన్నాన ఇట్లా చేస్తాడు అని?

కొండలరావు లక్ష్మిల మాటలకి బ్రేక్ వేస్తూ

రాఘవ
నేను నా స్వార్ధం చూసుకుంటున్నాను అని మీకు అనిపిస్తే నాకు అసలు గుంటూరు వద్దు ఏమొద్దు. నేను ఇక్కడే మన హొటల్ చూస్కుంటా.

అని pause ఇచ్చి

రాఘవ (CONT'D)
ఇది నేనేమీ కోపం తో చెప్పట్లా.! ఆలోచించుకునే చెప్తున్నా.. నా గురించి ఇంక మీరు గొడవ పడొద్దు

అని ఇంట్లోంచి బయటికి వెళ్ళిపోతాడు బాధగా.

ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చుస్కుంటారు.

64 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - MORNING 64

అంజయ్య మల్లికార్జున రావు వాళ్ళ ఇంట్లో రోజూ లానే పాలు పోయడానికి వస్తాడు. అతని ముఖంలో అపరాధ భావన కనపడుతూ ఉంటుంది.

ఇంటి వసారాలో సురేంద్ర కుర్చీ ఏసుకుని కుర్చుని ఉంటాడు. ఇద్దరు పెద్దమనుషులు ఎదురుగా కూచుని ఉంటారు.

పెద్దమనిషి
అబ్బాయ్.. మీ నాన లేడుగా మరి.. ఈ ఏడు రథోత్సవం ఎట్లా చేద్దామని?

సురేంద్ర
అయ్యన్నీ ఆలోచించే ద్దాస్లో లేన్నులెండి.. ఉన్నారుగా గుడి ధర్మకర్తలు.. మీరే కానీండి

అని ముభావంగా చెప్తాడు. వెనక మల్లికార్జున వాళ్ళ ఆవిడ పాలు పోయిన్చుకుంటుంది నార్మల్ గానే.

పెద్దమనిషి
ఇట్టాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలబ్బాయ్ ..

అని ఆయన ఇంకా ఎదో చెప్పబోతుంటే అంజయ్య వచ్చి

అంజయ్య
అయ్యా.. మొన్నేదో తాగేసిన మత్తులో తప్పుగా వాగాను. ఎవనుకోబాక!

సురేంద్ర మొహం ఎర్రగా మారిపోతూ ఉంటుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

అంజయ్య (CONT'D)
మీకు లక్ష పెద్ద విష్యం కాకపోయనా.. మాకది
చాలా పెద్దది కదా

అని ఇంకా ఎదో చెప్పా బోతుంటే.. టపీ మని లేచి కుర్చీ తీసుకుని లోపలికి వెళ్తూ

సురేంద్ర
దేన్నేమ్మ జీవితం. బయట కూర్చుంటే చాలు.
ప్రతి అడ్డమైనోడు నీతులు చెప్పేవాడే

పెద్దమనుషులు షాక్. అంజయ్య ఏమీ చేయలేక తల దించుకుని డల్ మొహం పెట్టుకుని వెళ్ళిపోతాడు.

65 EXT/INT. MURTHY HOUSE - MORNING 65

అంజయ్య మూర్తి ఇంటికి వెళ్తాడు.

మూర్తి వాళ్ళ కొడుకు, కోడలు, భార్య తో system లో skype కాల్ లో మాట్లాడుతూ ఉంటాడు. కోడలు కడుపుతో ఉంది.

అంజయ్య రాగానే పాలు పోయిన్చుకుంటూ మాట్లాడుతూ ఉంటాడు.

66 INT. AMERICA - DAY 66

మూర్తి కొడుకు
ఇక్కడ అమ్మ కి కష్టం అవుతోంది నాన్న, మాకు
చేయాల్సింది సేవలు మేమే తనకి చేయల్సొస్తోంది

అని నవ్వుతాడు.

67 EXT/INT. MURTHY HOUSE - MORNING 67

మూర్తి
చెయ్యంండ్రా.. ముప్పై ఏళ్లు మీకు చెయ్యాలా!?
నేను ఈ ఊరొదిలి రావటం అయితే అవ్వదు.
నాకు ఆస్తమా రా. మర్చిపోయావా?

పవర్ పోయింది.

మూర్తి (CONT'D)
పిల్లల్ని కనటం అంత బుద్ధి తక్కువ పని
ఇంకోటుండదు. కన్నాక తప్పదుగా...

అని అంజయ్య వైపు తిరిగి..

మూర్తి (CONT'D)
నీ కూతురుది కాలేజీ ఫీజు ఎట్లా చేద్దామని మరి?

అంజయ్య
అదే అర్థం కాటలా.. అప్పు కూడా ఇచ్చేలా లేరు
ఎవరూ. ఇట్లయితే కష్టం. ఇంక
మాన్పిచ్చేయటమే!

మూర్తి అంజయ్య మాట్లాడుతున్నప్పుడు లోపలికెళ్ళి లోకెర్ ఓపెన్ చేసి తిరిగొస్తాడు.

(CONTINUED)

CONTINUED: 2

మూర్తి
నువ్వేట్లాగూ చదూకోలా... అది మెరిట్
స్టూడెంట్. దాని చదువు ఆపకు

అని చేతిలో డబ్బులు పెడతాడు. అంజయ్య ఒక్కసారిగా ఏడుపు. చిన్న పిల్లోడి లాగా.. చెయ్యి పట్టుకుంటాడు.

మూర్తి (CONT'D)
అప్పు రా.. పెన్షన్ డబ్బులు.. మళ్ళీ
ఇచ్చెయాలి.

68 EXT. MURTHY HOUSE - MORNING 68

అంజయ్య సైకిల్ ఎక్కి కళ్ళు తుడుచుకుంటు బయలు దేరతాడు. అతని expression మీద stay.

(పాట మొదలు - "గమ్మత్తయిన ప్రపంచం" - ఇది గమ్మత్తయిన ప్రపంచం. ఇక్కడ ఎవడూ మంచి వాడు చెడ్డ వాడు అని విడి విడి గా ఉండరు. మనం మంచి వాడు అని నమ్మిన మల్లికార్జునరావు మోసం చెయ్యడమేంటి? ఎప్పుడూ చిరాకు తెప్పించే మూర్తి సాయం చెయ్యడం ఏంటి? పరిస్థితులే మనుషులని నడిపిస్తూ ఉంటాయి - Song essence )

69 EXT/INT. KONDALARAO HOUSE - MORNING 69

ప్రొద్దున లక్ష్మి మాములుగా నిద్ర లేస్తుంది. పెరడ్డులోకి వచ్చే సరికి రాఘవ అప్పటికే లేచి పిండి రుబ్బుతున్నాడు గ్రైండర్ లో. ముభావంగా. లక్ష్మి రాఘవని చూసి అలాగే నిలబడిపోతుంది.

రాఘవ అన్ని పనులు ఏమి చెప్పకుండానే చేసేసుకుంటూ వుంటాడు.

70 INT. KONDALARAO HOTEL - MORNING 70

హోటల్ పెట్టాక మెల్లగా జనాలు వస్తూ ఉంటారు. అందరి టాపిక్ మల్లికార్జున రావు IP గురించే. ఒకడు రాఘవని చూసి వెటకారంగా

సలాం
ఏందీ ఇంకా ఇక్కడే ఉన్నా? గుంటూరు పోలా?
సల్లారిందా?

చుట్టూ ఉన్న వాళ్ళు నవ్వుతారు.

ఆ నవ్వులు రాఘవకి చాలా discomfort create చేస్తాయ్. అయినా అన్నీ భరిస్తాడు.

71 EXT. RICE MILL - DAY 71

కొండలరావు రైస్ మిల్ దగ్గరున్నాడు. ఫోన్ వచ్చింది

72 INT. NAGESWARA RAO HOUSE - DAY 72

నాగేశ్వరరావు
ఆ బావా! నేను నాయస్సరావు ని.

ఫోన్ ఎత్తాడు. మౌనం. ఆ అంటాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

నాగేశ్వరరావు (CONT'D)
వాడెమ్మ కడుపు కాల! ఏందీ బావా అట్టా చేసాడు దరిద్రుడు? కమల, నేను విని ఎంత బాధపడ్డామో.

పక్కనించి డబ్బుల గురించి మాట్లాడు అని సైగ చేస్తుంది కమల. Background లో సిమెంట్ బస్తాలు, ఇటుకలు కనపడుతుంటాయి.

కొండలరావు ఎదో చికాకు లో ఉన్నాడు.

కొండలరావు
ఆ.. విషయం చెప్పు.

pause ఇచ్చి

నాగేశ్వరరావు
అదీ, ఎం లేదు బావా, ఇదీ... రాఘవ షాప్ కోసం అని అడ్వాన్సు ఇచ్చాడు కదా.. మరి దానికి కావాలని చాల మంది అడుగుతున్నారు. lease కోసం అని. మరి ఎం చేద్దాం

అని పూర్తీ చేసే లోపే

కొండలరావు
అమ్ముకో!!!!

అని పెద్దగా అరిచి..

కొండలరావు (CONT'D)
ఈడు ఈడి వంకర మాటలు.

అని గొణుక్కుంటూ పెట్టేస్తాడు.

ఇటువైపు నాగేశ్వరరావు, కమల మొహాలు ఎండిపోతాయ్. సిమెంట్ బస్తాల వైపు చూసి

నాగేశ్వరావు
అనవసరంగా మెటీరియల్ మొత్తం తెప్పించాం.

కమల
అంత డబ్బు పోయింది కదా కోపం లో ఉండి ఉంటాడు. తర్వాత మళ్ళీ చేద్దాం లెండి. ఎం పర్లేదు.

అంటుంది కమల. సంధ్య వింటుంది ఈ మాటలు.

73 INT. NAGESWARA RAO HOUSE - DAY 73

సంధ్య తన ఫోన్ లో రాఘవ కి మెస్సేజ్ టైపు చేస్తుంది. "Dont worry. Everything will be alright" మళ్ళీ ఎదో అనుకుని డిలీట్ చేసేస్తుంది.

74 INT. GOUTAMI HOUSE - DAY 74

గౌతమి డ్యూటీ కి హడావిడి గా రెడీ అయ్యి వెళ్తుంటే వాళ్ళ నాన్న తాగేసి వచ్చి మంచం మీద కూచుంటాడు. వాళ్ళ అమ్మ చెల్లెలిని స్కూల్ కి రెడీ చేస్తుంటుంది.

(CONTINUED)

CONTINUED: 2

గోతమి రెడీ అయ్యి, తన హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న చివరి డబ్బులు తీసి వాళ్ళ అమ్మకి ఇచ్చి వాళ్ళ నాన్న వైపు చూసి అసహ్యించుకుంటూ వెళ్ళిపోతుంది.

75 EXT/INT. KONDALARAO HOUSE - DAY 75

ఊర్లో శివరాత్రి రథోత్సవానికి ఏర్పాట్లు హడావిడి మొదలవుతాయి.

రాఘవ వాళ్ళ ఇంటి ముందు నుంచి జాతరకి జనం వెళ్తూ ఉంటారు.

రాఘవ అక్కడే ఒక పక్కన కూర్చుని ఉన్నాడు. రెడీ అవ్వలేదు. మాములుగా లుంగీ కట్టుకుని, కుక్కని ఒళ్లో పెట్టుకుని ఉన్నాడు.

బయట ఊర్లో పెద్ద హడావిడి, ఉత్సవం జరుగుతూ ఉంటుంది రాఘవ మాత్రం ఇంట్లోనే ఉంటాడు.

76 EXT/INT. ANJAYYA HOUSE - DAY 76

అంజయ్య కూతురు కాలేజీ లో చేరింది. బ్యాగ్ సర్దుకుని కాలేజికి బయలుదేరుతూ వెనక్కి వచ్చి గుమ్మంలో నిలబడి ఉన్న అంజయ్యని హత్తుకుని వెళ్ళింది.

77 EXT. OTHER VILLAGES - DAY 77

ఇంకో వైపు గోపాల్, సురేంద్ర మల్లికార్జున రావు కోసం ఊర్లు తిరుగుతూ వుంటారు. చుట్టూ పక్కల ఊర్లలో ఆగుతూ అక్కడి వాళ్ళని ఫోటోలు చూపించి అడుగుతూ ఉంటారు. ఎవరెవరికో ఫోన్లు చేస్తూ ఉంటారు.

78 EXT. RADHOTSAVAM - DAY 78

కొండలరావు, లక్ష్మి, మూర్తి, సలాం అందరూ రథోత్సవం లో పాల్గొంటారు. పూజ జరిగేటప్పుడు పక్కనే నిలబడతారు. రథం తాడు లాగుతారు. వీధంతా జనంతో కిక్కిరిసిపోతే ఒక పక్కన నిలబడి రధాన్ని చూస్తారు.

79 INT. POLICE STATION - DAY 79

సురేంద్ర, గోపాల్ మల్లికార్జున రావు గురించి పోలీస్ స్టేషన్ లో వాకబు చేస్తూ వుంటారు.

80 EXT. WHOLESALE CELLPHONE SHOP - DAY 80

గౌతమి డ్యూటీకి నడిచి వెళ్తుంటే ఒక ఆటో వాడు వాళ్ళ wholesale cellphone shop దగ్గర నిలబడి ఉన్నాడు. గౌతమి రాగానే వాడు చేతులు ఊపుతూ, దగ్గరికి రమ్మన్నట్టు సైగలు చేతున్నాడు.

గౌతమి కొంచం కంగారు పడి వాళ్ళ షాప్ లోపలి వెళ్ళిపోయింది. వాడు అక్కడే ఉండి వెకిలిగా నవ్వాడు.

81 INT. GOPAL HOUSE - DAY 81

గోపాల్ ఇంట్లో ఒక్కడే కుర్చుని వుంటాడు. వాళ్ళ బొమ్మకి ఏదో సపర్యలు చేస్తూ ఉంటాడు.

82 INT. KONDALARAO HOTEL - DAY 82

రాఘవ హొటల్ లో sincere గా పని చేసుకోవడం. ముభావంగా ఉండటం కొండలరావు గమనిస్తూ వుంటాడు.

(CONTINUED)

("గమ్మత్తయిన ప్రపంచం" - సాంగ్ ఎండ్)

83 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - DAY 83

కొండలరావు, మూర్తి, రాఘువ, సలాం ఇలా ఊరి పెద్దలు అందరూ మల్లికార్జున ఇంటికి వచ్చారు. రాఘువ గోపాల్ కూడా ఉన్నారు అక్కడే. అంజయ్య ఒక మూల నిలబడి ఉన్నాడు.

మల్లికార్జునరావు భార్య ముఖం డల్ గా ఉంది.

మూర్తి
ఏమ్మా, ఏమైనా తెలిసిందా మల్లికార్జున రావు గురించి?

మల్లికార్జునరావు భార్య
ఏవో అన్నయా... మా సురేంద్ర, గోపాలు తిరుగుతానే ఉన్నారు. ఎక్కడా..!

ఒకడు / సలాం
ఊళ్ళో కొంతమంది డబ్బులు కాజేసి ఏటో పారిపోయాడు అనుకుంటున్నారు.

లాస్ట్ లో అనుకుంటున్నారు అనేది పూర్తి గా రాకముందే

మల్లికార్జునరావు భార్య
ఎవడా కూత కూసింది? కడుపుకి అన్నం తినేవాడెవ్వడూ అట్టా మాట్లాడడు. ఉన్న సొమ్మంతా ఆ రోడ్లకే పెట్టాడు.. అవతలోడి సొమ్ము తో మంచినీళ్ళు కూడా మింగింది లేదు ఏవనుకున్తున్నారో. అప్పటికీ మొత్తుకున్నా.. నీకెందుకు ఫండ్స్ రాకపోతే వదిలెయ్యక? అని.. పొయ్యేకాలం మీద బడితే ఎవరేమి చెప్పినా ఎవరింటారు? పోయి పోయి ఆ కాంట్రాక్టర్ గాడి మాట విన్నాడు.

అని కూర్చొని ఎక్స్ప్లయిన్ చేస్తుంది. గోపాల్ ముఖం సీరియస్ గా ఉంది.

మల్లికార్జునరావు భార్య (CONT'D)
ఉన్న డబ్బులతో పాటు చిట్టీ డబ్బులు కూడా తీసుకెళ్ళి వాడి చేతిలో పెట్టాడు. రోడ్లయితే దగ్గరుండి మంచిగా యేయించాడు.. ఫండ్స్ వచ్చాక ఆ కాంట్రాక్టర్ గాడు మసం చేసి పారిపోయాడు.. ఏరోజూ మాట తప్పింది ఎరగడు. మాటా మాటా అన్నాడు. మనిషే కనపడకుండా పోయాడు

అని బాధ పడుతుంటే..

మూర్తి
యెడవబాకంమాయ్.. తప్పొప్పుల గురించి ఇప్పుడు కాదు మాట్లాడాల్సింది. ముందు ఎక్కడున్నాడో కనుక్కోవాలిగా. సింగరకొండ లో మీ అక్కయ్య ఇంట్లో కనుక్కున్నావా?

మల్లికార్జున్నరావు భార్య
అందరి బంధువులిల్లల్లో
(MORE)



Created using Celtx

CONTINUED: 2

మల్లికార్జునరావు భార్య (CONT'D)
కనుకున్నా..ఎక్కడా రాలేదంట. ఎల్లడు కూడా!
అట్లా ఎల్లే మనిషి కాదు.

Voice fade out. రాఘవ Face లో hopelessness. కొండలరావు రాఘవ వైపు చూస్తాడు.

84 EXT/INT. KONDALARAO HOUSE - DAY 84

రాఘవ బయట పూల మొక్కకి అంటు కడ్తుతూ ఉంటాడు. వాళ్ళ కుక్క దగ్గరగా మొహం పెట్టి చూస్తూ ఉంటుంది. ఇంతలో లోపల్నించి కొండలరావు మాట రాఘవ attention grab చేస్తుంది.

కొండలరావు
ఆ నాయస్సర్రావ్... ఆ షాప్ ది ఉందా?
అమ్మేసావా?

నాగేశ్వరరావు
మీ కోసమే అట్టే పెట్టా బావా

కొండలరావు
ఆ అది.. ఉంచు లే.. సంతమాగులూరు దగ్గర
ఓ ఎకరం పొలం ఉంది. అది అమ్మేసి మిగతా
డబ్బులు arrange చేస్తా

వెంటనే రాఘవ లోపలి పరిగేడతాడు. కొండలరావు నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడుతున్నాడు. ఆ పక్కనే లక్ష్మి కూడా ఉంది.

85 INT. R AND B OFFICE - DAY 85

నాగేశ్వర్రావు తన ఆఫీస్ (R and B Office) లో ఉంటాడు. వినగానే తన ఫేస్ లో ఏదో చేంజ్.

నాగేశ్వరరావు
సంతమాగులూరు దగ్గరా!! ఏది ల్యాండ్ ఎక్కడా
ఉంది?

కొండలరావు
మహాలక్ష్మమ్మ చెట్టు ఉంది కదా. దాన్నించి 100
మీటర్లు ఉంటది. ఎందుకు?

నాగేశ్వరరావు
ఆగు నేను ఇప్పుడే ఫోన్ చేస్తా

ఫోన్ పెట్టగానే, రాఘవ అందుకుంటాడు

రాఘవ
నాన్నా ఈ గుంటూరు అదీ వద్దని చెప్పాగా. మళ్ళీ
ఏంటి? నాకోసం మీరు ఆ పొలం అమ్మడం నాకు
ఇష్టం లేదు. వద్దని చెప్పేసెయ్యండి

కొండలరావు
అంత రోషం ఎందుకు? మొన్న అన్నవి ఇంకా
పెట్టుకున్నావా ఏందీ? పెద్దోళ్ళం ఓ మాట
అంటాం. దానికే పౌరుషానికి పోతే ఎట్లా. మేవు
అన్నీ ఆలోచించే చేస్తున్నాం లే..
(MORE)

(CONTINUED)

CONTINUED: 2

కొండలరావు (CONT'D)
నువ్వు గొడవ చేయ్యబాక..

ఇంతలో ఫోన్.

నాగేశ్వరరావు
ఆ బావా. ఆ లాండు రేట్ ఎంత పోద్ది అనుకున్టున్నావ్?

కొండలరావు
ఒక ఆరు లక్షల దాక ఉన్నట్టుంది మొన్నెవరో అడిగారు ఆరుకి.

నాగేశ్వరరావు
ఆహ్.. ఇప్పుడ్యూ.. నువ్ బయటోడు ఎవడికో అమ్మి, వాడు నీకు డబ్బులిచ్చి, అవి నువ్ నాకిచ్చి.. ఇదంతా ఎందుకు.. ఆ ల్యాండ్ ఎదో నాకే అమ్మరాదు? దాని బదులు షెడ్ ఇస్తాను? ప్రాపర్టీ మన మధ్యే ఉంటది కదా

కొండలరావు ఆలోచనలో పడతాడు.

కొండలరావు
ఆ ఎట్లయితే ఏవుంది లే. అలాగే చేద్దాం.

ఫోన్ పెట్టేసాక కొండలరావు రాఘవ వైపు చూస్తాడు.

కొండలరావు (CONT'D)
మంచిరోజు చూసుకుని పోదువు లే గుంటూరు.

రాఘవ మూడ్ చేంజ్ అయ్యింది. నెల రోజుల తర్వాత మొదటిసారి రాఘవ ముఖంల్లో నవ్వు వచ్చింది. లక్ష్మి వైపు చూస్తాడు. తను ఒక స్మైల్ ఇస్తుంది. Face లో ఎక్సైట్మెంట్ కనపడుతుంది.

86 EXT/INT. REGISTRATION OFFICE - DAY 86

రాఘవ వాళ్ళు రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ఉంటారు. చేతిలో ఒక కవర్లో ల్యాండ్ కాగితాలు పట్టుకుని ఉంటాడు రాఘవ.

నాగేశ్వరరావు వీళ్ళని కలవగానే

నాగేశ్వరరావు
ఏందీ ఏమైనా తెలిసిందా ip పెట్టినోడి గురించి?

కొండలరావు
ఉహు.. ఇంకా ఏం తెలీలా..

నాగేశ్వరరావు
లక్ష్మి బావుంద? చాలా రోజులైంది కలిసి. ఓ సారి ఇంటికి రండి భోజనానికి.. గుంటూరు వచ్చినప్పుడు

అని లోపలికి వెళ్తారు రిజిస్ట్రేషన్ కోసం అని.

తనకి ఆఫీస్ లో చాలామంది ఆల్రెడీ తెలిసిన వాళ్ళు ఉంటారు. వాళ్ళతో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉంటారు.

87 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 87

ఇక్కడ ఇంట్లో కూరగాయలు తరుగుతూ ఉంటుంది కమల. సంధ్య నెటీ వేస్కొని ఇల్లు చిమ్ముతూ ఉంటుంది. ఆ సిమెంట్ బస్తాలు నించి వచ్చే దుమ్ము చూసి చిరాకు వచ్చి

సంధ్య
రోజూ ఎన్ని సార్లు చిమ్మినా ఏందీ మా ఈ దుమ్ము. ఈసార్నించి నువ్వే చిమ్ముకో

కమల
చిమ్మవె! ఇప్పుడు వోల్లోన్చకపోతే రేపు వచ్చేవాడు వొంచుతాడు బాగా.

సంధ్య ఏమీ react అవ్వదు. కమల మళ్ళీ తనే అందుకుని

కమల (CONT'D)
ఇవాళ రిజిస్ట్రేషన్ అయిపోతే చక్కగా ఇంటి పని మొదలు పెట్టవచ్చు అంటుంది.

సంధ్య వెంటనే question మార్క్ expression పెట్టి

సంధ్య
అయినా నాన్న కి డబ్బుల్లు కదా కావాల్సింది. రిజిస్ట్రేషన్ ఏంటి మధ్యలో?

కమల
డబ్బుదేముందే లోన్ అయినా పెట్టుకోవచ్చు. ల్యాండ్ అంటే మాటలా. పైగా, ఇప్పుడు ఆ ల్యాండ్ దగ్గర హైవే పడుతోందిట. మీ నాన్న ఆఫీస్ లో కనుక్కున్నాడు. ల్యాండ్ వేల్యూ ఒకేసారి పదింతలు అయ్యిద్దంట. రేట్ తక్కువ ఉన్నప్పుడే కొన్నుక్కుంటే మంచిది కదా. చూస్తూ చూస్తూ ఎలా వొదులుకుంటారు అంత మంచి ల్యాండ్?

కమల చాలా casual గా కూరగాయలు తరుగుతూ చెప్పింది. సంధ్య షాక్.

సంధ్య
ఏందీ మా నువ్ చెప్పేది? నిజంగానేనా..

అని pause ఇచ్చి ఆలోచనలో పడుతుంది.

కమల
నీకు అబద్ధం చెప్తే నాకేమోస్తుందే.. దా బీరకాయ పీచు తీయ్.

అంటుంది కమల.

సంధ్య కంగారుగా బెడ్ రూమ్ లో ఉన్న ఫోన్ తీసుకుని రాఘువ కి ఫోన్ చేస్తుంది.

88 EXT/INT. REGISTRATION OFFICE - DAY 88

రాఘువ వాళ్ళు రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో బయట బల్ల మీద కూచుని తమ వంతు కోసం ఎదురు చూస్తున్నారు.

(CONTINUED)

CONTINUED: 2

రాఘువ కి ఎడమ పక్క కొండలరావు, కుడి పక్క నాగేశ్వరరావు కూచుని ఉన్నారు.

సంధ్య ఫోన్ వస్తుంది. కొంచం గాభరా పడి కట్ చేసాడు.

89 INT. NAGESWARA RAO HOUSE - DAY 89

INTERCUT BETWEEN REGISTRATION OFFICE/NAGESWARA RAO HOUSE

సంధ్య మళ్ళీ చేస్తుంది.

రాఘువ లేవబోతాడు. పక్కనించి కొండలరావు గుర్రు మని చూసి కూర్చో అంటాడు. తప్పక మళ్ళీ కట్ చేస్తాడు.

మెసేజ్ పెడుతుంది. "ఆ ల్యాండ్ అమ్మొద్దు" అని. చుసుకున్నాడో లేదో తెలియదు. వెంటనే హరగోపాల్ కి ఫోన్ చేస్తుంది.

90 EXT/INT. GOPAL HOUSE - DAY 90

గోపాల్ కొలకలూరు లో వాళ్ళింట్లో స్నానం చేస్తున్నాడు. షాంపూ సాచెట్ తడి చేతులతో చింపాలని ట్రై చేస్తున్నాడు అది జారిపోతోంది.

గోపాల్ వాళ్ళమ్మ ఎత్తుతుంది.

గోపాల్ అమ్మ
ఎవరు?

ఆవిడకి ఫోన్ మాట్లాడటం అంతగా చేతవ్వదు. గట్టిగా మాట్లాడుతుంది.

91 INT. NAGESWARA RAO HOUSE - DAY 91

INTERCUT BETWEEN GOPAL HOUSE/NAGESWARA RAO HOUSE

సంధ్య
గోపాల్ ఉన్నాడా అండి?

గోపాల్ అమ్మ
నీళ్ళు బోసుకుంటున్నాడుగా. నువ్వేవురు?

సంధ్య
నా పేరు సంధ్య అండి. కొంచెం పిలుస్తారా అర్జెంటు

గోపాల్ అమ్మ
సంధ్యా? ఎందుకమ్మాయ్.. గోపాల్ తో ఎం పని?

ఆవిడ గొంతులో కొంచం అనుమానం ధ్వనిస్తుంది.

సంధ్య
కొంచెం అర్జెంటు పని ఉందండి. నేను గోపాల్ ఫ్రెండ్ నే.

గోపాల్ అమ్మ
ఆ.. ఉండు. రేయ్ గోపాలు. సంధ్య అంట. ఫోను.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గోపాల్ షాంపూ సాచెట్ నోటితో కొరికి తీస్తాడు. షాంపూ కొంచం నోట్లోకి పొయ్యి చేదుగా మొహం పెడతాడు.

వాళ్ళ అమ్మ అన్నది విని. షాక్ అవుతాడు.

గోపాల్
సంధ్య..?? స్నానం చేసాక చేస్తా అని చెప్పు మా

అంటాడు. గోపాల్ అమ్మ ఫోన్ లో

గోపాల్ అమ్మ
నీళ్ళు బోస్కున్నాక

అంటుండగా ఫోన్ కట్ అవుతుంది

సంధ్య మధ్యలో కట్ అయ్యిందని మళ్ళీ చేస్తుంది. బాలన్స్ అయిపోయింది అని వస్తుంది.

వెంటనే ఫాస్ట్ గా వాళ్ళ అమ్మ వంట గది లో ఉంటె..

సంధ్య
అమా, నీ ఫోన్ ఎక్కడ?

కమల
మీ నాన్న తీసుకుబోయాడు, స్పీకర్ ఏదో బావుచేయిచ్చడానికి.. ఈ బీరకాయ పీచు తీయ్

ఆమె అంటుండగానే "అబ్బా" అనుకుంటుంది సంధ్య. వెంటనే బయటికి వెళ్లబోతుంటే

కమల (CONT'D)
ఒసేయ్. ఎక్కడికే పోతున్నవ్?

సంధ్య
అమా, అర్జెంటు పని ఉంది మా వెళ్ళాలి

కమల
బీరకాయ పీచు తీయమంటే.. అంత కంటే అర్జెంటు పనేముందే నీకు?

ఒక్క చూపు చూస్తుంది సంధ్య. ఓపిగ్గా

సంధ్య
యామిని ఉంది కదా. నా జూనియర్. అది ఫోన్ చేసింది. సెంటర్ దాకా వచ్చిందంట. నా నోట్స్ కావాలంది ఇచ్చోస్తా.

అని బయటికి వెళ్లబోతుంటే మళ్ళీ పిలుస్తుంది.

కమల
మరి చేతిలో నోట్స్ ఏది?

సంధ్య
అబ్బా, మర్చిపోయా

అని లోపలికెళ్ళి ఏదో ఒక నోట్ బుక్ తీస్కుంటుంటే parallel గా

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

కమల
ఏందో.. అయోమయం మేళం

తను వెళ్లబోతుంటే మళ్ళీ పిలుస్తుంది

సంధ్య
అమా.. అన్నీ ఒకసారి చెప్పు. ఏందీ నీ గోల

కమల
ఏందీ ఇట్లాగేనా పోయేది. నైటీ ఏస్కోని.
చెండాలంగా? బట్టలు మార్చుకుని పో.

పక్కనే ఉన్న ఒక టవల్ మీద వేసుకుని "చాలా?" అన్నట్టు expression ఇచ్చి వెళ్తుంది.

92 EXT. NAGESWARA RAO HOUSE COLONY ROADS - DAY 92

సంధ్య పరిగెడుతుంది recharge షాప్ కి సందుల్లో. తను పరిగెట్టడం పక్కింటి ఆంటీ బట్టలు ఆరేసుకుంటూ చూస్తుంది.

93 EXT/INT. RECHARGE SHOP - DAY 93

సంధ్య వీధి చివర ఉన్న కిరాణా కొట్టు కి వెళ్లి.

సంధ్య
అంకుల్.. urgent గా recharge చేయండి.

అంటుంది. చూస్తే అక్కడ ఒక slow motion ముసలోడు ఉంటాడు. వాడు ఆల్రెడీ అక్కడ ఉన్న ఒక కస్టమర్ కి గుడ్లు ఇస్తున్నాడు. "ఒకటి, రెండు, మూడు..." అని లెక్కపెడుతూ అతి జాగర్తగా కవర్లో పెడుతున్నాడు..

రీఛార్జి చెయ్యండి అన్న గంట కి react అవుతాడు.

రీఛార్జి అంకుల్
Number రాసి పెట్టి వెళ్లమ్మ

సంధ్య
కొంచం అర్జెంటు గా కావాలి అంకుల్.. ప్లీజ్

ఆయన ఒక నిట్టూర్పు విడిచి, గుడ్లు పక్కన పెట్టి, నెమ్మదిగా ఫోన్ తీసుకుని

రీఛార్జి అంకుల్
నెంబర్ చెప్పమ్మా

సంధ్య
809067..

అంకుల్ మధ్యలోనే కట్ చేసి

రీఛార్జి అంకుల్
చిన్నగా అమ్మ.. చిన్నగా.. 80..?

సంధ్య కళ్ళు తేలేస్తది.

INTERCUT BETWEEN REGISTRATION OFFICE/RECHARGE SHOP/GOPAL HOUSE

Created using Celtx

94 EXT/INT. REGISTRATION OFFICE - DAY 94

రాఘువ వాళ్లని ఒక అటెండర్ లోపలికి పిలుస్తాడు. వాళ్ళు ముగ్గురు లేచి లోపలికి వెళ్తారు.

95 INT. GOPAL HOUSE - DAY 95

సంధ్య రీఛార్జి అయ్యిన మెసేజ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తూ ఉంటుంది. కుదురుగా ఉండలేకపోతోంది. చివరికి మెసేజ్ వచ్చింది.

వెంటనే గోపాల్ కి ఫోన్ చేస్తుంది.

గోపాల్ అప్పుడే టవల్ తో తుడుచుకుంటూ ఎత్తుతాడు.

గోపాల్
ఆ సంధ్యా.. నేనే నీకు చెయ్యబోతున్నా.

రాఘువ వాళ్ళు ఒక టేబుల్ దగ్గరికి వెళ్లి, అక్కడ ఉన్న ఆఫీసర్ కి నమస్కారం పెట్టి, డాకుమెంట్స్ చెక్ చెయ్యడానికి ఇస్తారు.

సంధ్య గోపాల్ కి ఫోను లో విషయం అంతా చెప్పింది.

గోపాల్ (CONT'D)
అవునా!! మీ నాన్న మావోడికి పెద్ద టెండర్ పెట్టాడు గా. నేను కొండలరావు కి ట్రై చేస్తా నువ్వు రాఘవ కి మళ్ళీ చెయ్

అని గోపాల్ కొండలరావు కి చేస్తాడు.

కొండలరావు ఫోన్ registrar table మీద ఉంది. కొండలరావు అతి వినయంగా registrar కి documents explain చేస్తున్నాడు.

రూమ్ అంతా నిశ్శబ్దంగా ఉంది. కొండలరావు చైనా ఫోన్ కి గోపాల్ కాల్ రాగానే మంచి folk song గట్టిగా మోగుతుంది. గదిలో ఉన్న వాళ్ళంతా కొండలరావు వైపు చూస్తారు.

కొండలరావు ఇబ్బంది గా నవ్వి.. ఫోన్ కట్ చేస్తాడు.

కొండలరావు
ఈ ఎదవకి.. ఎప్పుడు ఎం పని చేయాలో ఎప్పటికి తెలీదు. బుర్ర తకువ ఎదవ

అని తిట్టుకుని జేబులో పెట్టుకుంటాడు.

గోపాల్ చేసేది లేక మళ్ళీ సంధ్యకే చేస్తాడు.

గోపాల్
సంధ్యా.. కొండలరావు మామయ్య కూడా ఫోన్ ఎత్తట్లా.. రాఘవా కే చెయ్యి.

సంధి రాఘవ కి కాల్ చేస్తుంది.

రాఘువ ఏవో డాక్యుమెంట్లు జెరాక్స్ తీయిస్తున్నాడు బయట. లోపల టేబుల్ మీదే ఉండిపోయింది రాఘవ ఫోన్. అది మోగడం మొదలు పెట్టింది. పక్కనే నాగేశ్వరరావు కూచుని ఉన్నాడు.

(CONTINUED)

CONTINUED: 2

ఫోన్ మోగగానే నాగేశ్వరరావు దాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

రాఘవ జెరాక్స్ కాగితాలు తీసుకుని లోపలి వస్తూ ఇది చూసాడు.

నాగేశ్వరరావు రాఘవ ఫోన్ ని ఒక అనుమానపు EXPRESSION తో చూస్తున్నాడు.

రాఘవ కళ్ళు పెద్దవి అయ్యాయి. సంధ్యే అయ్యుంటుంది ఫోను. దొరికిపోయామా అన్నట్టు గాభరాగా దగ్గరికి వచ్చాడు.

నాగేశ్వరరావు ఫోను చేసింది ఎవరా అని చూసాడు. "PICHCHIDI Calling.." అని పడింది. రాఘవా రాగానే ఫోన్ ఇస్తూ..

నాగేశ్వరరావు
రాఘవా.. ఎవరో పిచ్చిదంట.

అనగానే రాఘవ ఫోన్ లాక్కొని కట్ చేస్తాడు.

నాగేశ్వరరావు (CONT'D)
అయినా పిచ్చిదేంటి రాఘవ!

రాఘవ
అదంతే మావయ్యా. అది పిచ్చిదే!

అని జేబులో పెట్టుకుంటాడు.

నాగేశ్వరరావు
సరే .. xerox తీపించావా?

సంధ్య కి ఇంక చిరాకు పుట్టి వదిలేస్తుంది.

రిజిస్ట్రేషన్ సంతకాలు అయిపోయాయి. రాఘవ, కొండలరావు, నాగేశ్వరరావు ముగ్గురు సంతకాలు పెట్టేస్తారు. రిజిస్ట్రార్ స్టాంప్ గుద్దుతాడు.

96 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 96

సంధ్య ఇంట్లో చిరాకుగా బీరకాయ పీచు తీస్తూ ఉంటుంది. వాళ్ళమ్మ బయట బట్టలు జాడిచ్చి ఆరేస్తు ఉంటుంది.

97 EXT/INT. REGISTRATION OFFICE - DAY 97

అంతా అయ్యాక రాఘవ ఆఫీసు లోంచి బయటికి వచ్చి బండి ఎక్కుతూ సంధ్య కి ఫోన్ చేస్తాడు. Face లో టెన్షన్

INTERCUT BETWEEN NAGESWARA RAO HOUSE/REGISTRATION OFFICE

రాఘవ
సంధ్యా..? ఏంటి అన్ని సార్లు చేస్తావ్? రిజిస్ట్రేషన్ పని మీద ఉన్నా... అటు పక్క మీ నాన్న, ఇటు పక్క మా నాన్న. అందుకే ఎత్తలేకపోయా. ఏమైనా అర్జెంటా?

సంధ్య
అయిపోయిందా రిజిస్ట్రేషన్?

రాఘవ
హా.. ఇప్పుడే బయటికి వచ్చా!!

(CONTINUED)

CONTINUED: 2

సంధ్య
అది ఆపిద్దామనే ఫోన్ చేసా.

రాఘువ
ఆపిద్దామనా! అదేంటి? ఎందుకు???

కట్ చేస్తే

రాఘువకి ఫ్యూస్ లు ఎగిరిపోయాయి.

రాఘువ (CONT'D)
ఏంటి సంధ్యా.. నిజమేనా నువ్వు చెప్పేది????

అని pause ఇచ్చి.. మళ్ళీ

రాఘువ (CONT'D)
వామ్మో.. ఇప్పుడీ విషయం మా నాన్నకి తెలిస్తే
సంపిదెంగుతాడుగా..

వెనక నించి కొండలరావు గోపాల్ ని ఫోన్ లో గట్టిగా తిడుతూ వస్తున్నాడు

కొండలరావు
ఏరా! పనికిమాలిన ఎదవ... ఎం అంత ఊడబీకే
పనుందని ఫోన్ చేసావ్? రిజిస్ట్రేషన్ పన్లో ఉంటా
అని తెలుసు కదా! ఊరికి రాగానే ఓసారి కనపడు
నా కొడక

వచ్చి బండి ఎక్కుతాడు. రాఘువ ఫోన్ పెట్టేసి భయంగా

రాఘువ
ఏమైనా చెప్పాడా గోపాలు.. ఎందుకు చేసాడో?

కొండలరావు
వాడి బొంద. ఎందుకు చేస్తాడు.. కొత్త సినిమా
ప్రింటు వచ్చుంటది.. పనికిమాలిన ఎదవ

హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుని బైక్ స్టార్ట్ చేస్తాడు.

98 EXT/INT. KONDALARAO HOUSE - DAY 98

కొండలరావు ఇంటి బయట ఒక ఆటో ఆగి ఉంది.

రాఘువ గుంటూరులో హోటల్ పెట్టుకోవడానికి కావాలిసిన సామాన్లు ఆటో లో ఎక్కిస్తున్నారు. రాఘువ బట్టలు, సూట్ కేసులు కూడా పెడుతున్నారు. గోపాల్ కూడా ఉన్నాడు అక్కడ.

కొండలర్రావు బయట వసారాలో కూచుని ఫోన్ చూసుకుంటున్నాడు. పక్కనే మూర్తి పేపర్ చదువుతున్నాడు.

ఇంతలో కొండలర్రావు కి ఒక whatsapp మెసేజ్ వస్తుంది. చూస్తాడు. ఒక సాయి బాబా ఫోటో ఉండి, దాని మీద..

"ఈ ఫోటో 10 సెకండ్స్ లోపు 10 మందికి ఫార్వర్డ్ చేస్తే ఒక శుభవార్త వింటారు." అని ఉంటుంది. వెంటనే బుడికి బుడికి అని అందరికి ఫార్వర్డ్ చేసి కూర్చుంటాడు.

(CONTINUED)

CONTINUED: 2

మూర్తి జిల్లా ఎడిషన్ తెరుస్తాడు.

మూర్తి
ఇదో.. కొండ(లావ్... మీకు సంతమాగులూరు దగ్గర ల్యాండ్ ఉన్నాలి కదా.

కొండలరావు
ఉంది ఎం?

రాఘవకి వినపడింది. బాంబు పేలబోతోందని అర్ధం అవుతుంది. అలెర్ట్ అయ్యాడు.

మూర్తి
దాని గురించి పేపర్ లో పడిందయ్యా

రాఘవ సామాన్లు సర్దడం ఆపేసి. గోపాల్ ని ఆటో ఎక్కమన్నాడు. కొండలరావు అది చూస్తూనే మూర్తి తో

కొండలరావు
అవునా.. ఏం పడింది?

మూర్తి
అక్కడ ఎదో హైవే పడుతోంది అంటగా.. ల్యాండ్ రేట్ లు ఆకాశానికి ఎల్లిపోయాయ్ అంట.

ఒక్కసారిగా కొండలరావు షాక్. గొంతులో గిలక్కాయ్ పడ్డట్టు.

కొండలరావు
ఏందీ మీరనేది?

అని పేపర్ లాక్కుంటాడు. పేపర్ న్యూస్ ఫాస్ట్ గా చదువుతూ ఉంటాడు. పక్కనే ఉన్న లక్ష్మికి మూర్తి చెప్తాడు.

మూర్తి
5 లక్షల ఉండే ల్యాండ్ 50 లక్షలు దాక పోతోందంట ఇపుడు.

అంటాడు.

రాఘవ గబగబా ఆటో ఎక్కి ఆటో వాడిని స్టార్ట్ చెయ్యమని అరుస్తాడు.

రాఘవ
పద పద పోనీ తొందరగా

కొండలరావు మొహం కంద గడ్డలాగా అయిపోతుంది. పైకి లేచి లుంగీ పైకి ఎగేస్కుని రాఘవని చూస్తూ

కొండలరావు
దొంగ నా కొడకా...

కొండలరావు ఎదో గట్టి గట్టిగా అరుస్తూ ఉంటాడు. రాఘవ వాళ్ళు పారిపోతారు.

99 EXT. VILLAGE NEW ROADS - DAY 99

ఆటో మల్లికార్జునరావు వేయించిన కొత్త రోడ్డు మీదుగా గుంటూరు వెళ్తూ ఉంటుంది.

(CONTINUED)

CONTINUED: 2

INTERVAL

100 EXT. OUTSIDE ENGINEERING COLLEGE - DAY 100

(FLASHBACK)

(ఇది ఒక సంవత్సరం క్రితం జరుగుతున్న సీన్)

RVR (or VVIT) college బయట రాఘవ ఎదురు చూస్తున్నాడు. అతనికి గడ్డం లేదు. సంధ్య బయటికి వచ్చి రాఘవ ని చూసి నిట్టూర్పు విడిచి వెళ్లిపోబోయింది

రాఘవ సంధ్య ఎదురుగా వచ్చి నిలబడ్డాడు. వెనకాల దూరంగా గోపాల్ ఉన్నాడు.

రాఘవ
సంధ్య ఒక్క నిమిషం ఆగు.

సంధ్య ఆగింది. చాలా pleasing గా

రాఘవ (CONT'D)
ఏంటి సంధ్యా.. ఇంకా ఎన్ని రోజులు నా మీద కోపం?

సంధ్య nonchalant గా.

సంధ్య
నాకు నీ మీదేం కోపం లేదు రాఘవ.

రాఘవ
నేను చేసింది తప్పే.. కానీ మూడు సంవత్సరాలు అయిపోయింది కదా.. ఇంక క్షమించు సంధ్యా..

సంధ్య వాళ్ళిద్దరిని ఎవరైనా చూస్తున్నారేమో అని అటు ఇటు చూసి నడవడం మొదలు పెట్టింది.

రాఘవ (CONT'D)
సారీ సంధ్యా.. అన్నీ మర్చిపోదాం.. మళ్ళీ మామూలుగా ఉందాం..

రాఘవ కూడా వెనక నడుస్తున్నాడు. వదలట్లేదు.

రాఘవ (CONT'D)
నాకు నువ్వంటే ఇష్టం సంధ్యా.. పెళ్లి చేసుకుందామే..

Genuine గానే చెప్పాడు.

కానీ సంధ్య వినేదాంట్లో లేదు. సంధ్య కి రాఘవకి ఎలా చెప్తే అర్థమవుతుందో తెలీట్లేదు. పెళ్లి చేసుకుందాం అనగానే ఆగి వెనక్కి తిరిగి.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

సంధ్య
పెళ్లి గురించి ఎలా ఆలోచిస్తున్నావ్ రాఘవ నువ్వు?... నిన్ను మా నాన్న ముందుకి ఎలా తీసుకెళ్లగలను అనుకున్నావ్? ఏం చేస్తున్నావ్ అని అడిగితే ఏం చెప్తావ్? నా వెంటపడి తిరుగుతుంటాను అని చెప్తావా? ఉద్యోగం లేదు. సంపాదన లేదు. నీకంటూ సొంతంగా ఏముందని? పెళ్ళికి మాత్రం తయారయిపోయావా?

సంధ్య గొంతులో కోపం గానీ ద్వేషం గానీ లేవు.. బాధ, అసహనం మాత్రమె ఉన్నాయి.

రాఘవ ముఖం మాడిపోవడం మొదలయింది. అతని ఆత్మాభిమానం దెబ్బ తింటోంది సంధ్య మాటలకి.

సంధ్య (CONT'D)
వెళ్లి ఏదైనా పనికొచ్చే పని చేసుకో రాఘవా.

అని వెళ్ళిపోతుంది. తన కళ్ళలోనించి నీళ్లు. సంధ్య అంత కతవుగా చెప్పాలని అనుకోలేదు. కానీ మాటలు అలాగే వచ్చాయి.

రాఘవ humiliate అయ్యాడు. కోపం వస్తోంది అతనికి. సంధ్య వెళ్ళిపోయింది అని కూడా పట్టించుకోలేదు. Close Up.

అప్పటిదాకా దూరం గా ఉన్న గోపాల్ రాఘవ దగ్గరికి వచ్చాడు.

రాఘవ
జీవితంలో ఎదో ఒకటి సాధించేదాకా మళ్ళీ తన జోలికి వెళ్ళను రా..

(FLASHBACK ENDS)

101 EXT/INT. RAGHAVA HOTEL - DAY 101

(PRESENT)

రాఘవ తీసుకున్న షెడ్ ముందు ఆటో ఆగింది. షెడ్ ఓపెన్ చేస్తారు. ఇంతకు ముందు barber షాప్ నడిచినట్టు ఉంటుంది. లోపల అంతా బూజు పట్టి ఉంటుంది. రాఘవ గోపాల్ క్లినింగ్ స్టార్ట్ చేస్తారు.

102 EXT/INT. RAGHAVA HOTEL - DAY 102

"New Beginnings" - SONG STARTS

పైన వెంటిలేటర్ లో పావురాలు గూడు పెట్టుకుని ఉంటాయి. గోపాల్ దాన్ని కూల్చబోతే రాఘవ వద్దంటాడు.

103 EXT/INT. RAGHAVA HOTEL - DAY 103

బూజులు దులపి, ఊడ్చి, నీళ్ళు పెట్టి కడుగుతారు. పెయింట్స్ వేస్తారు.

104 EXT/INT. PATNAM BAZAR - DAY 104

రాఘవ , గోపాల్ గుంటూరులో పట్నం బజారులో హొటల్ కి కావాల్సిన సామాన్లు కొంటారు.

105 EXT/INT. RAGHAVA HOTEL - DAY 105

బల్లాలు, కుర్చీలు తెచ్చి హొటల్ లో సర్దుతారు.

106 EXT/INT. RAGHAVA HOTEL - DAY 106

"ఇచ్చట బొంబాయి చట్నీ ఫేమస్" అని బోర్డ్ పెడతారు. అది చూసి వాళ్ళే నవ్వుకుంటారు.

107 EXT/INT. SECOND HAND VEHICLE SHOP - DAY 107

రాఘవ తనకి అవసరానికి ఒక activa తీస్కున్నాడు.

108 EXT/INT. RAGHAVA HOTEL - DAY 108

రాఘవ హొటల్ లోనే వెనక్క పక్కన ఉన్న రూమ్ ని వాడి కోసం set చేసుకుంటాడు. మంచం, దోమ తెర, బట్టలు, సర్దుకుంటాడు.

109 EXT/INT. RAGHAVA HOTEL - DAY 109

హొటల్ లో పని చెయ్యడానికి శివ అనే ఒక కుర్రాడిని, దోసలు వేసే మాష్టర్ ని పనిలో పెట్టుకుంటాడు.

110 EXT/INT. RAGHAVA HOTEL - DAY 110

"రాఘవ టిఫిన్ సెంటర్" అని బోర్డు రాయించి షట్టర్ పైన పెట్టిస్తాడు. దాన్ని గర్వంగా చూసుకుంటాడు. Low angle shot. (Similar to shankar vilas shot)

(SONG STOPS)

111 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 111

సంధ్య అప్పుడే తల స్నానం చేస్సి, వచ్చి, ఎండలో నిలబడి, ముందుకి వంగి, జుట్టుని ముందుకి వేసి, టవల్ తో కొట్టుకుంటోంది.

రాఘవ వచ్చి గేటు తీస్తాడు. రాఘవ రాగానే జుట్టు తుడుచుకోవడం ఆపేసి లేచి నిలబడింది. ఉదయం సూర్యుడి కిరణాలు ఆమె సగం ఆరిన జుట్టు మీద పడి బంగారు రంగులో అందంగా మెరుస్తున్నాయి.

రాఘవ
మావయ్య...?

సంధ్య
ఇంట్లో ఎవరు లేరు..

రాఘవ తన చేతిలో ఉన్న invitation card ఇస్తాడు.

రాఘవ
వచ్చే వారం హొటల్ opening ఉంది..

సంధ్య card తీసుకుని చూస్తూ కొంచం ప్రసన్నంగా నవ్వింది.

ఒక్క క్షణం సైలెన్స్. ఇద్దరిలోనూ మొహమాటం. మాట్లాడుకోలేనితనం

(CONTINUED)

CONTINUED: 2

రాఘవ (CONT'D)
థాంక్స్.

సంధ్య తల ఎత్తి ఎందుకు అన్నట్టు చూస్తుంది.

రాఘవ (CONT'D)
రిజిస్ట్రేషన్ అప్పుడు ఫోన్ చేసినందుకు...

సంధ్య "పర్లేదు" అనబోయింది.

రాఘవ (CONT'D)
సారీ..

"ఎందుకు?" అన్నటు చూసింది.

రాఘవ (CONT'D)
నేను నిన్ను చాలా సార్లు ఇబ్బంది పెట్టాను.

సంధ్య చిన్న చిరునవ్వు. మొహమాటం ఇంకా ఉంది

సంధ్య
పర్లేదు బావా.

బావా అనగానే రాఘవ ఆశ్చర్యపోతాడు. సంధ్యకేసి చూస్తాడు. తను మంచి స్మైల్ తో చూస్తోంది.

సంధ్య (CONT'D)
All the best!

అంటుంది. రాఘవ నవ్వుతు వచ్చి బండి ఎక్కుతాడు. గోపాల్ కూడా నవ్వుతు ఉంటాడు.

(SONG CONTINUES)

112 EXT/INT. RAGHAVA HOTEL - DAY 112

హొటల్ దగ్గర సూర్యోదయం తో పాట మళ్ళీ మొదలవుతుంది.

Hotel Opening Day

సూర్యోదయాన్ని డైరెక్ట్ గా చూపించకూడదు. "రాఘవ టిఫిన్ సెంటర్" బోర్డు మీదా, హోటల్ opening day కోసం చేసిన decoration మీదా, రంగు కాగితాల తోరణాల మీదా, పసుపు పూసిన కొత్త పొయ్యి మీదా, కొత్త వస్తువుల మీదా తొలికిరణాలు పడటం చూపించాలి.

113 EXT/INT. RAGHAVA HOTEL - DAY 113

కొండలరావు కుటుంబం, నాగేశ్వర రావు కుటుంబం, గోపాల్ కుటుంబం, మూర్తి , శీను, పద్మ, రాహుల్ అంతా వస్తారు. కొండలరావు కి కోపం తగ్గలేదు ఇంకా. మూతి ముడుచుకునే ఉంటాడు.

114 EXT/INT. RAGHAVA HOTEL - DAY 114

మూర్తి ఒక ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్ ఇస్తాడు. అందులో వినాయకుడు, జీసస్, మసీదు బొమ్మలు ఉంటాయి. రాఘవ దాన్ని కౌంటర్ వెనక గోడకి పెడతాడు.

115 EXT/INT. RAGHAVA HOTEL - DAY 115

రాఘవ కొంచం బెరుకుగానే కొండలరావుకి కొబ్బరి కాయ ఇచ్చాడు. కొండలరావు దాన్ని లక్ష్మికి ఇచ్చి కొట్టమని చెప్పి, బయట మామిడి చెట్టు దగ్గరికి వచ్చి కూచుంటాడు.

116 EXT/INT. RAGHAVA HOTEL - DAY 116

వచ్చిన అందరికి టిఫిన్ లు పెడతారు. లక్ష్మి హోటల్ పనులు చేస్తూ ఉంటుంది.

117 EXT/INT. RAGHAVA HOTEL - DAY 117

రాఘవ హోటల్ ని సంధ్య చాలా admiring గా చూస్తుంది. రాఘవ sincere గా పనులు చేసుకుంటూ ఉండటం గమనిస్తుంది. ఒకప్పటి లాగా ఆవారాగా లేడు రాఘవ. రాఘవ తిరిగి చూసేసరికి తల తిప్పేసుకుంటుంది. రాఘవ గమనించాడు సంధ్య తనని చూడటం. నవ్వుకుంటాడు. ఇద్దరి మధ్యలో చూపులతోనే chemistry నడుస్తోంది.

118 EXT/INT. RAGHAVA HOTEL - DAY 118

తరవాత అందరితో పాటు సంధ్య టిఫెన్ తింటున్నప్పుడు రాఘవ తననే గమనిస్తాడు.

119 EXT/INT. RAGHAVA HOTEL - DAY 119

బయట మామిడి చెట్టు కింద కూచున్న కొండలరావు దగ్గరికి నాగేశ్వరరావ్ వచ్చి కదిలించాడు. కొండలరావు అంత ఫ్రీ గా కనపడడు.

(SONG STOPS)

నాగేశ్వరరావ్ మాట్లాడాలా వద్దా అన్నట్టు ఇబ్బంది పడి, మళ్ళీ మొహం మీద ఒక స్మైల్ పెట్టుకుని

నాగేశ్వరరావ్
హోటలు సెట్ అప్ అదీ బా చేస్కున్నాడు బావా ఈడు

కొండలరావు కరిచేసేలా చూస్తున్నాడు. నాగేశ్వరావు ఫేస్ లో తప్పు చేసిన ఫీలింగ్ కనపడుతుంది

నాగేశ్వరర్రావు
బావా, నీకు మనసులో ఏవుందో నాకు తెలీదు.. ఆ లాండు రేట్ పెరుగుద్దని నాకు మాత్రం తెలీదు. ఇది వాస్తవం. నువ్వు నమ్మి తీరాలి

కొండలరావు
నీ అన్ని తెలివితేటలు లేకపోయినా.. మరీ అంత వెర్రిపూకుని కాదులే నాగేసరావ్.. నాకన్నీ అర్థమవుతాయి..

కొండలరావు గొంతు raise అయిపోతోంది. ఇంకాసేపుంటే కొట్టేవాడే నాగేశ్వరరావు ని. ఇంతలో లక్ష్మి అడ్డుపడింది.

లక్ష్మి
అయ్యో.. ఏందిది.. ఆగు..

(CONTINUED)

CONTINUED: 2

అని కొండలరావుని వెనక్కి లాగి హోటల్ లోపలి లాక్కు వెళ్ళింది.

నాగేశ్వరరావు
అయ్యో.. నేను చెప్పేది నిజం బావా..

నాగేశ్వరరావు చెప్పేది వినిపించుకోకుండా.

కొండలరావు
పక్కనోడి సొమ్ము కాజేసిన వాడేవడు బాగుపడడు. నాశనమైపోతావ్.

అని కోపంగా అరుస్తూ లోపలికి వెళ్ళిపోయాడు. నాగేశ్వరావు అవమానం జరిగిన వాడిలాగా చిన్నబుచ్చుకున్నాడు

(SONG CONTINUES)

120 EXT/INT. GUNTUR ROADS - DAY 120

రాఘవ సంధ్య బాగా దగ్గరవుతారు. సంధ్య ఒకప్పుడు కట్టిన ఫ్రెండ్ షిప్ బ్యాండ్ రాఘవ చేతికి ఇంకా ఉంది. గుంటూరులో బైక్ మీద తిరుగుతుంటారు. వాళ్ళిద్దరూ మళ్ళీ ఒక్కటయిపోయారు.

121 EXT/INT. RAGHAVA HOTEL - DAY 121

ఇంకో వైపు హోటల్ లో వస్తున్న చెత్తని శివ రెండు సందుల అవతల ఉన్న చెత్త కుండిలో కాకుండా, హోటల్ పక్కనే ఉన్న ఒక ఖాలీ స్థలము లో పడేస్తూ ఉంటాడు. అది మెల్లగా పెరుగుతూ ఉంటుంది.

122 EXT/INT. JAGARLAMUDI BRIDGE - DAY 122

రాఘవ, సంధ్య జాగర్లమూడి బ్రిడ్జి దగ్గర కూచుని ఉన్నారు. రాఘవ వొళ్ళో సంధ్య తల పెత్తి పడుకుని ఉంది. సంధ్య బుగ్గ నిమురుతూ, ఆమె కళ్ళలోకి చూస్తూ

రాఘవ
మరీ అలా ఆలోచన లేకుండా రోడ్డు మీద ఎలా చేసానో.. ఛీ..

సంధ్య
కుర్రతనం!

రాఘవ అవును అన్నట్టు తల ఊపాడు.

సంధ్య (CONT'D)
ఇంకా పోలేదు.!

Sarcastic గా అంది. రాఘవ సంధ్యని చూసాడు. నవ్వారు ఇద్దరు.

రాఘవ
ఇంక లేదులే.. నా హోటల్ ఫేమస్ అయిపోగానే మీ నాన్నతో మాట్లాడి పెళ్ళి చెసేసుకుందాం.

సంధ్య రాఘవ చేతిని తన చేతిలోకి తీసుకుంటుంది.

123 EXT/INT. RAGHAVA HOTEL - DAY 123

ఇంకో వైపు రాఘవ హొటల్ జనాలు మెల్లగా తగ్గుతూ ఉంటారు. రాఘవ రోజు ఉత్సాహంగా హొటల్ తెరవడం. జనం రాక డీలా పడటం.

124 EXT/INT. RAGHAVA HOTEL - DAY 124

సంధ్య మొదట్లో "బొంబాయి చట్నీ ఎప్పుడైనా రుచి చూసారా?" అని బోర్డు లు పెట్టి హొటల్ కి direction board లు పెడతాడు.

125 EXT/INT. RAGHAVA HOTEL - DAY 125

కానీ ఉపయోగం లేదు. సాంగ్ ఎండ్ అయ్యే టైం కి హొటల్ జనాలు లేక ఈగలు తోలుకునే పరిస్థితికి వస్తుంది.

126 EXT/INT. RAGHAVA HOTEL - DAY 126

నాగేశ్వరరావు హొటల్ మీదుగా బండి మీద వెళ్తూ హొటల్ లో జనాలు లేకపోవడం గమనిస్తాడు.

(SONG ENDS)

127 INT/EXT. NAGESWARA RAO HOUSE - EVENING 127

ఇంట్లో నాగేశ్వరరావు కళ్ళద్దాలు పెట్టుకుని ఫోన్ లో ఏవో చూస్తున్నాడు సోఫా లో కుర్చుని. కమల కింద కూర్చుని సంధ్య కి నూనె రాస్తి పేలు దువ్వుతోంది. వచ్చిన పేలని 'స్' 'స్' అని సౌండ్ చేస్తూ కుక్కుతోంది

కమల
ఎవరి తల్లోనించి ఎక్కిన్చుకున్నవే ఇన్ని పేలు?

అని ఊడిన జుట్టు తీసి కాళ్ళ సందుల్లో పెట్టుకుంటుంది

సంధ్య
రోజూ నీ పక్కనే పడుకుంటున్నా, నువ్వే ఎక్కిచ్చున్నావ్..

నాగేశ్వరరావు సోఫా దిగి సంధ్య దగ్గరికి వచ్చి ఫోన్ లో ఒక ఫోటో చూపించి

నాగేశ్వరరావు
ఈ కుర్రోడు ఎలా ఉన్నాడో చూడు

ఫోటో లో ఎవడో అబ్బాయి పెళ్లిచూపులు ఫోటో ఉంది. అప్పటిదాకా నార్మల్ గా ఉన్న సంధ్య కి కంగారు మొదలయింది..

సంధ్య
ఎవరు నాన్నా ఇతను? (incomplete వర్డ్స్)
ఎందుకు?

కమల
ఏదిటు చూపించు?

అని చూసి

కమల (CONT'D)
ఆ చక్కగా ఉన్నాడు.. విగ్రహం లాగా

(CONTINUED)

CONTINUED: 2

అని నవ్వుతుంది. నాగేశ్వరరావు వెళ్లి సోఫా లో కూర్చుని

నాగేశ్వరరావు
మా R and B లోనే Assistant Engineer గా
చేస్తున్నాడు. విజయవాడ! వాళ్ళ నాన్న కూడా
గవర్నమెంట్ జాబే.. రిటైర్ అయ్యాట్ట...

కమల
అబ్బో.. ఇంకేం! బానే ఉండి ఉంటుంది గా..

సంధ్య కి టెన్షన్ ఎక్కువైపోతుంది. నాగేశ్వరావు.. "4 స్థలాలు ఉన్నాయట మొత్తం" అని ఇంకా ఏదో చెప్పబోతోంటే మధ్యలో కట్ చేసి

సంధ్య
అప్పుడే ఎందుకు నాన్న పెళ్లి.. job చేద్దాం
అనుకుంటున్నాను.

నాగేశ్వరరావు
job ఆ.. అడుగుదాం లే అబ్బాయి వాళ్ళని..
పెళ్లి తర్వాత జాబ్ చేసుకోవచ్చు అంటే
మంచిదేగా..

సంధ్య
అసలయినా ఇప్పుడు

అని మాట పూర్తి కాక ముందే జడ పట్టుకుని లాగుతుంది వెనక నించి కమల.

కమల
ఇప్పుడే కదే సంబంధం వచ్చింది.. పెళ్ళికి
చాలా టైం పడతదిలే.. అన్ని కుదరాలిగా..
అయినా మంచి సంబంధాలు ఊరికే వస్తయ్యా
ఏందీ. ఇప్పుడైనా ఆ ల్యాండ్ కి వేల్యూ ఉంది
కాబట్టి ఈ మాత్రం మంచివైనా వస్తున్నాయ్

Slow zoom in on Sandhya face.

కమల గట్టిగా జడ వేస్తూ అంటుంది. సంధ్యకి గట్టిగా ఎదురు తిరిగి మాట్లాడే ధైర్యం లేదు. Helpless గా మూతి ముడుచుకుని కూర్చుంటుంది.

128 INT/EXT. RAGHAVA HOTEL - DAY 128

శివ రోడ్ మీద వచ్చేపోయే వాళ్ళని ఆపుతున్నాడు.

శివ
టిఫిన్ చేస్తారా సర్? మంచి హోటల్ ఉంది.

ఆ మనిషి విని కూడా తప్పుకుని వెళ్ళిపోయాడు. శివ ఇంకొకతన్ని ఆపి.

శివ (CONT'D)
సర్.. వేడి వేడి టిఫిన్లు ఉన్నాయ్ సర్..

అతను
ఆల్రెడీ తిన్నా.

శివ
పర్లేదు సర్.. ఇంకోసారి తినండి..
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

శివ (CONT'D)
బాగుంటుంది సర్..

అని అతని చెయ్యి పట్టుకుని లాగాడు.

అతను
పిచ్చా నీకు?

శివ
రండి సర్.. ప్లీజ్

అతను
వదలవయ్యా బాబు.

విదిలిచ్చుకుని వెళ్ళిపోయాడు.

రాఘవ హోటల్ లో జనాలు ఎవ్వరూ ఉండరు.

రాఘవ బయటికొచ్చి కస్టమర్స్ కోసం చూస్తూ ఉంటాడు ఎవరైనా వస్తున్నారా అని. Face లో disappointment క్లియర్ గా కనపడుతుంది. జనం ఎందుకు రావట్లేదో అర్థం కాట్లేదు రాఘవ కి.

కొంచెం షాప్ ముందుకొచ్చి బోర్డు వైపు చూస్తాడు. మామిడి చెట్టు అడ్డం వచ్చి "రాఘవ టిఫెన్ సెంటర్" లో "టర్" మాత్రమే కనపడుతోంది.

రాఘవ
ఒరేయ్ శివా! అసలు మన హోటల్ పేరు దూరం నించి కనిపిస్తుంది అంటావా?

శివ
రాఘవ టిఫిన్ సెంటర్ లో టర్ మాత్రమే కనపడతంది అన్నా..

రాఘవ
hmm.. అందుకే జనం రావట్లేదు..

శివ
చెట్టు కొట్టేద్దాం అన్నా..

రాఘవ ఒక్క క్షణం శివ వైపు చూసి, ఎదో అలోచించి

రాఘవ
ఉహు.. నువ్ అటు పో చెప్తా..

అని శివని రోడ్ మీదకి పంపి తను చెట్టెక్కుతాడు. ఒక పెద్ద కొమ్మ మీద బాడీ మొత్తం పెట్టి హోటల్ పేరుకి అడ్డుగా ఉన్న కొమ్మలని పక్కకి వంచుతాడు.

[Background లో ఒక బండోడు రెండు చెత్త కవర్లు వేసుకుని ఏటో వెళ్తూ ఉంటాడు.]

రాఘవ (CONT'D)
రేయ్ శివా ఇపుడు కనపడతందా?

అని కొమ్మ అటూ ఇటూ జరుపుతూ

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

రాఘువ (CONT'D)
ఇప్పుడు?.. ఇపుడు?.. దిక్కులు కాదు.. సరిగ్గా
చూడు ఎదవ.. ఈ కొమ్మరా.. ఈ కొమ్మ ఒక్కటి
కొట్టేస్తే సరిపోతుంది..

సంధ్య వస్తుంది అప్పుడే. హోటల్ చూస్తే ఖాలిగా ఉంటుంది. రాఘువ చూస్తే చెట్టు ఎక్కి ఏమిటో dance చేస్తున్నాడు. రాఘువ కిందకి చూస్తాడు. సంధ్య "ఏంటి ఇది?" అన్నట్టు expression ఇస్తుంది. రాఘువ కొంచెం ఇబ్బందిగా నవ్వేస్తాడు.

కట్.

129 EXT/INT. RAGHAVA HOTEL - DAY 129

రాఘువ
ఈ చెట్టు బాగా చిరాకు పెడుతోంది సంధ్యా..
నీడొస్తుంది కదా అని ఊరుకుంటున్నా.. అస్సలు
జనం రావట్లేదు.. దా కూచో.. ఎగ్ దోశ
తింటావా?.. మాస్టర్..

రాఘువ సంధ్యని హోటల్ లోపలి తీసుకొచ్చి కుర్చీ జరిపి కూర్చోబెడుతూ అంటున్నాడు.

సంధ్య interrupt చేస్తూ

సంధ్య
మా నాన్న నాకో సంబంధం తీసుకొచ్చారు.

రాఘువ షాక్. సంధ్య ఎదురుగా కూచుని

రాఘువ
అదేంటి!!! ఇంత సడన్ గా !?

సంధ్య
మీరిచ్చిన ల్యాండ్ ఏ.. దాని వేల్యూ
పెరిగిపోయింది కదా.. రేట్ ఉన్నప్పుడే నన్ను
అమ్మేద్దామని!!

రాఘువ
ఇప్పుడు ఏం చేద్దాం అనుకుంటున్నావ్?

సంధ్య blank face పెట్టింది

ఒక నిమిషం నిశ్శబ్దం. రాఘువ కి పరిస్థితి అర్థం అయ్యింది.

రాఘువ (CONT'D)
నేను గుంటూరు లో హోటల్ పెట్టాలని
చిన్నప్పుడూ మా అమ్మ దగ్గర బొంబాయి చట్నీ
చెయ్యడం నేర్చుకున్నప్పుడే డిసైడ్ అయ్యాను.
కాని అనుకున్నది ట్రై చేసి ఫెయిల్ అయితే
ఎక్కడ అందరి ముందు తక్కువైపోతానో అని
భయం ఉండేది.

pause

(CONTINUED)

Created using Celtx

రాఘవ (CONT'D)
నీ వల్లే నేను తెగించి ట్రై చేసా.. అలాంటిది నువ్వు ఎందుకు అన్నిటికీ సరెండర్ అయిపోతున్నావ్..?

మీ నాన్నకసలు చెప్పావా నీకిష్టం లేదని?

సంధ్య ఏం మాట్లాడలేదు.

రాఘవ (CONT'D)
భయపడుతూ కూర్చుంటే ప్రాబ్లం సాల్వ్ అవ్వదు సంధ్య. ధైర్యం చేసి చెప్పేసెయ్ నాకీ సంబంధం ఇష్టం లేదని.

రాఘవ చాలా convincing tone లో చెప్పాడు.

Slow zoom in on Sandhya face

130 INT. NAGESWARA RAO HOUSE -NIGHT 130

Slow zoom out from Sandhya face.

సంధ్య ఇంట్లో ఉంది. అప్పుడే నాగేశ్వరావు ఆఫీస్ నించి వచ్చాడు.

తను రాగానే సంధ్య లో టెన్షన్ మొదలైంది. భయంగానే దగ్గరికి వెళ్ళి "నాన్నా" అని పిలవబోతుంది.

నాగేశ్వరావు చొక్కా తీస్తూ

నాగేశ్వరావు
వాళ్ళు ఫోన్ చేశారు.. నిన్ను చూసుకోవడానికి వస్తారంట.

అని చెప్పి లోపలికి వెళ్లిపోతాడు. సంధ్యకి నోట్లో మాట నోట్లోనే ఆగిపోయింది.

131 INT. CELLPHONE SHOP - DAY 131

గోపాల్ గుంటూరు లో cellphone షాప్ కి వస్తాడు.

తను రాగానే గౌతమి face వెలిగిపోతుంది. వెంటనే తన bag open చేసి కాగితం మీద ఎదో అడ్రస్ రాయడానికి కూర్చుంటుంది.

గోపాల్ తనని చూసి చూడనట్టు.. చూడాలనిపించినా చూడకుండా డైరెక్ట్ గా కృష్ణ దగ్గరికి వెళ్తాడు.

గోపాల్
ఆ కృష్ణ.. ఇదుగో.. ఈ లిస్టు లో ఉన్న ఫోన్ లు తెప్పించి పెట్టు.

గౌతమి అడ్రస్ రాసేసి ఇటు తిరిగి చూసే లోగా గోపాల్ కనపడడు. వెళ్ళిపోతూ ఉంటాడు.

వెంటనే గౌతమి బయటికి వెళ్తుంది.

132 EXT. CELLPHONE SHOP - DAY 132

గోపాల్ బండి ఎక్కబోతుంటే

గౌతమి
గోపాల్..

అని పిలుస్తుంది. వాడు బండి ఎక్కబోతూ ఆగాడు. గౌతమి ఏం అడగబోతోందో వాడికి తెలుసు. ముందే తనే చెప్పేస్తాడు.

గోపాల్
మీరు ఏమనుకోవద్దు.. మీరంటే నాకిష్టం ఉండేది. మనిద్దరియ్యి జాతకాలు కుదిర్తే మీ ఇంటికొచ్చి మాట్లాడదాం అనుకున్నా.. కానీ అస్సలు కలవలేదు!! ఇయ్యన్నీ అయ్యే పన్లు కాదులెండి. వదిలేయండి

గోపాల్ కి explain చేయడం కూడా ఇబ్బంది గా ఉంటుంది.

రెండు ముక్కల్లో చెప్పేసి గౌతమి reaction కోసం కూడా చూడకుండా బండి ఎక్కి వెళ్ళిపోతాడు.

గౌతమి షాక్. తను అక్కడే ఆగుతుంది.

133 INT. CELLPHONE SHOP - DAY 133

అదే ఆలోచనతో లోపలికి వస్తుంది. కృష్ణ చూస్తూ ఉంటాడు ఇదంతా. ప్రమీలా తన వైపు ఆత్రంగా చూస్తోంది.

గౌతమి ప్రమీలని చూడకుండా బాత్రూం లోకి వెళ్ళిపోతుంది.

134 INT. WASH ROOM - DAY 134

ఏం జరిగిందో ఒక్కసారి రిమైండ్ చేసుకుంటుంది. చాల బాధ పడుతుంది. తన ప్రాబ్లెంస్ అన్నీ గుర్తొస్తాయో ఏమో ఏడుపొస్తుంది.

మళ్ళీ వెంటనే తేరుకుని.. కళ్ళు తుడుచుకుని.. వాటర్ తో Face కడుక్కుని.. గట్టిగా ఊపిరి తీసుకుని. స్ట్రాంగ్ గా Face expression పెట్టి వెళ్లి చాలా నార్మల్ గా తన వర్క్ చేసుకుంటుంది.

135 INT. CELLPHONE SHOP - DAY 135

ప్రమీల చిన్నగా గౌతమి పక్కకి వచ్చి

ప్రమీల
ఎంటే.. ఏమైంది.. అలా ఉన్నావ్ ఏంటి?

pause. అవతల నించి ఏమి reaction రాలేదు.

ప్రమీల (CONT'D)
నచ్చలేదు అన్నాడా?

కాదు అని expression ఇచ్చి

గౌతమి
నేను పుట్టిన తేదీ నచ్చలేదు అన్నాడు

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

అన్ని తన దగ్గర ఉన్న phone sets అన్నీ లోపల పెట్టడానికి వెళ్తుంది. ప్రమీల అలాగే చూస్తూ ఉండిపోతుంది.

136 EXT. GUNTUR ROADS - DAY 136

గోపాల్ ఎదో దీర్ఘమయిన ఆలోచన తో బండి నడుపుతున్నాడు. ప్రేమకి విశ్వాసానికి మధ్య అతను నలిగిపోతున్నాడు.

137 EXT/INT. RAGHAVA HOTEL - NIGHT 137

రాఘవ కొంచం చిరాగ్గా frustrated గా ఉన్నాడు. హోటల్ లో లైట్లు అన్నీ ఆపేసి, షట్టర్ దించి తాళం వేస్తున్నాడు. శివ ఒక స్టీల్ టబ్ పట్టుకుని వచ్చి..

శివ
అన్నా, ఇవన్నీ మిగిలిపోయినయి అన్నా.. ఎం చేయమంటావ్?

రాఘవ పళ్ళు కొరుకుతూ

రాఘవ
ఇడ్లీలు ఎవరో ఒకరికి ఇచ్చేయ్.. ఆ పిండి పులిసిపోయిందా? యాడన్నా చెత్త కుండీలో పారెయ్యి

తల తిప్పి చెట్టు వైపు చూస్తాడు. అది ఏమి ఎరగనట్టు అలాగే నిలబడి ఉంది. రెండు క్షణాలు దాన్ని చూసాడు.

ఒక గొడ్డలి పట్టుకుని వచ్చాడు. గట్టిగా ఊపిరి తీసుకున్ని ఒక వేటు వేసాడు. రెండో వేటు వెయ్యగానే ఒక మామిడి పిందె రాఘవ నెత్తి మీద టప్ మని పడింది. శివ కిసుక్కున నవ్వాడు.

రాఘవ కి కోపమొచ్చి వాడిని ఆ పిందె విసిరి తరిమాడు.

ఇంతలో గోపాల్ వస్తాడు. రాఘవ గోపాల్ ఒకల్లనోకల్లు చూసుకుంటారు.

138 EXT. RAGHAVA HOTEL - NIGHT 138

ఆ మామిడి చెట్టు కిందే ఇద్దరూ డల్ గా కూర్చుని ఉంటారు. లాంగ్ షాట్.

గోపాల్
పిచ్చా నీకేమన్నా?

రాఘవ అసహనంగా

రాఘవ
మరేందిరా లేపోతే.. పెట్టి రెండు నేలలవుతోంది.. maintenance కి కూడా రాట్లా డబ్బులు. జనాలకంటే ఈగలు, దోమలే ఎక్కువున్నాయ్.

గోపాల్
అలాగని చెట్టు కొట్టేస్తావా? కాస్త బుర్ర పెట్టరా.. రేప్పొద్దున హోటల్ develop అయితే దీని కిందే టేబుల్స్ వెయ్యోచ్చు.. మంచి నీడ!

139 EXT. RAGHAVA HOTEL - NIGHT 139

శివా ఆ పులిసిపోయిన పిండి ని వీళ్ళ హోటల్ పక్కన ఖాళీ స్థలంలో పడేస్తాడు. అప్పటికే అక్కడ ఎవడో చెత్త పడేసి పోతూ ఉంటాడు.

140 EXT. RAGHAVA HOTEL - NIGHT 140

గోపాల్ ఇంకా గౌతమి hangover లోనే ఉన్నాడు. low tone లోనే మాట్లాడుతున్నాడు.

గోపాల్
పెద్ద డైలాగులు కొట్టావ్ కదరా? ఎదో పెద్ద చెట్టు పుట్టా ఎదడ్డున్నా హోటల్ success చేస్తా అన్నావ్? అయిపోయిందా?

రాఘవ ఏం మాట్లాడలేదు.

గోపాల్ (CONT'D)
అంత ఓపిక లేకపోతే ఎట్లా రా? నువ్వు హోటల్ బెట్టగానే.. రాఘవ టిఫెన్ షాప్ పెట్టాడు అని గుంటూరు మొత్తం నీ షాప్ కాడ క్యూ కడతారనుకున్నావా?? ముందు జనాన్ని ఎట్లా attract చెయ్యాలో ఆలోచించు.. నా cellphone షాప్ కూడా ముందు పెట్టినప్పుడు ఇలానే ఉండే

రాఘవ మధ్యలోనే break చేస్తూ

రాఘవ
అరేయ్ ప్రతిదానికి నీ బొక్కలో cellphone షాప్ example చెప్పకురా

గోపాల్
నీ ఏమా, ఎదో బాధ నించి బయటికోస్తావని మంచి చెప్తుంటే.. నా కొడకా... హోటల్ నిలబడాలంటే patience కావాల.. wait చెయ్యి ఇంకొన్ని రోజులు..

రాఘవ
నేను చేస్తా రా.. మా మావే ఆగేలా లేడు.. దానికేదో సంబంధం కూడా తీసుకొచ్చాడు. భయమేస్తుంది రా.. పెళ్లి చేసేస్తాడేమో దానికి.. ఎదో ఒకటి చెయ్యాలి.

కట్.

141 INT. NAGESWARA RAO HOUSE -EVENING 141

సంధ్య పెళ్లి చూపులలో కూర్చుని ఉంటుంది. ముభావంగా.

ఆ AE సంబంధం వాళ్ళు పెళ్లి తర్వాత ఉద్యోగానికి సరే అన్నారు.

AE తండ్రి
ఉద్యోగం చెయ్యాల్సినంత అవసరం ఏముందండి.. కాలక్షేపం కోసం చేస్తానంటే చెయ్యమనండి.. దానికేం అభ్యంతరం.

142 INT. NAGESWARA RAO HOUSE - DAY 142

సంధ్య తనేస్కున్న నగలు అద్దం లో చూస్తూ ఎదో ఆలోచిస్తూ తీసుకుంటోంది. తన ఫేస్ లో ఇష్టం లేని తనం క్లియర్ గా కనిపిస్తోంది.

వెనక నించి కమల వేరే వాళ్ళతో ఫోన్ లో మాట్లాడుతోంది.

కమల
చాలా మంచి సంబంధం అక్కయ్య. అబ్బాయి కూడా చక్కగా ఉన్నాడు. పొడుగు అదీ..

సంధ్య expressions మారుతూ ఉంటాయ్.

కమల (CONT'D)
చాలా సంబంధాలు వస్తున్నాయి గానీ.. ఇదే బెస్టు అనిపించింది.. విజయవాడే కాబట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు చూసి రావొచ్చు కూడా.. వాళ్ళు ఒకే అంటే మన అదృష్టం అనుకోడమే.

సంధ్య చెవి రింగులు తీస్తు మౌనం గా వింటోంది.

ధైర్యం కూడదీసుకుని లేచి నాగేశ్వరావు దగ్గరికి వెళ్ళింది.

కొంచం భయం గానే

సంధ్య
నాన్న, నాకు ఈ పెళ్లి ఇష్టం లేదు.

నాగేశ్వరరావు
ఏ?

సంధ్య బిక్క మొహం వేసుకుని చూస్తోంది.

నాగేశ్వరావు
వాళ్ళు ఉద్యోగం చేసుకోడానికి కూడా ఒప్పుకున్నారు గా??

సంధ్య
నాకు ఇప్పుడప్పుడే పెళ్లి వద్దు నాన్నా

కమల
ఇప్పుడోద్దంటే.. మనకి కావాలనుకున్నప్పుడు వస్తాయా మంచి సంబంధాలు?

సంధ్య ఏం మాట్లాడట్లేదు.

నాగేశ్వరరావు
అయినా ఎందుకొద్దు... అసలు కారణం ఉండాలిగా?

కమల
ఆ.. చెప్పు!!

సంధ్య ఎదో పెద్ద బాంబు లాంటి విషయం చెప్పడానికి ఊపిరి తీసుకుంది.

143 INT/EXT. NAGESWARA RAO HOUSE - EVENING 143

గేటు ఓపెన్ చేసుకుని చిన్నా స్కూల్ బాగ్ తో లోపలికి వస్తాడు school నుంచి. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. బయట పిల్లలు cricket ఆడుతున్న అల్లరి వినిపిస్తోంది.

ఇంట్లో ఎవరు లేరు అని వాడు silent గా school bag పక్కన పడేసి bat తీస్కోబోతుంటే ఉన్నట్టుండి bedroom లోంచి పెద్ద పెద్ద అరుపులు

నాగేశ్వరరావు
చనువిచ్చాను కదా అని ప్రేట్రేగి పోతోంది. చెంప పగలగొడతా ఎవనుకున్నావో. ఏడుపాపు ముందు

బెడ్ రూమ్ లోంచి అరుపులు వినిపిస్తున్నాయి.

చిన్నా చిన్నగా బెడ్ రూమ్ తలుపు దగ్గరికి వచ్చి లోపల చూసాడు. లోపల సంధ్య కింద కూచుని ఎక్కెక్కి ఏడుస్తూ ఉంటుంది. కమల సంధ్యని భుజాలు పట్టుకుని ఓదారుస్తూ ఉంటుంది. నాగేశ్వరరావు కోపంగా అటు ఇటు తిరుగుతున్నాడు.

సంధ్య
నాన్న ఒక్కసారైనా నా ఇష్టం ఏమిటి అని ఆలోచించారా..

కమల
ఆయన మాత్రం నీ మంచి కోసమేగామ్మా చెప్పేది

నాగేశ్వరరావు
నువ్వేం దానికి నచ్చ చెప్పక్కర్లా. నేను రేపే వాళ్లకి ఓకే చెప్పేస్తాను.. మంచి రోజు చూసి పెళ్లి చేసెయ్యడమే.

కట్.

144 INT/EXT. RAGHAVA HOTEL - DAY 144

రాఘవ అప్పుడే వేసిన చిట్టి గారెలు, చిట్టి ఇడ్లీలు counter దగ్గర పెద్ద plates లో పెట్టి, పక్కనే బొంబాయి చట్నీ గిన్నెలో పెట్టి, Free అని board పెట్టాడు.

అప్పుడే వచ్చిన ఒక కస్టమర్

కస్టమర్
ఒక ఉల్లిపాయ దోశ.

రాఘవ
మాస్టర్ ఒక ఉల్లిదోస.. మీరు ఈ లోపు కూచుని ఇవి taste చూస్తూ ఉండండి.. నేను పంపిస్తా..

అన్ని ఒక plate లో రెండు చిట్టి గారెలు, రెండు ఇడ్లీలు పెట్టి, బొంబాయి చట్నీ వేసి ఇస్తాడు.

కస్టమర్
ఏంటిది?

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

రాఘవ
భొంబాయి చట్నీ సర్.. బాగుంటది..
తీస్కోండి.. free ఏ.

కస్టమర్
Free ఆ?

రాఘవ
హా free ఏ.

ఆ కస్టమర్ కొంచం అనుమానంగానే ప్లేట్ తీసుకుని వచ్చి కూచుని తినడం మొదలు పెట్టాడు. ఒక ముద్ద తిన్నాడో లేదో ఎదో వాసన వచ్చింది.

[Background లో ఒక బండోడు రెండు చెత్త కవర్లు వేసుకుని ఏటో వెళ్తున్నాడు]

కస్టమర్ కౌంటర్ లో ఉన్న రాఘవ దగ్గరికి వచ్చి

కస్టమర్
ఎంటండి ఈ కంపు? సరిగా క్లీన్ చేపించరా?

అని ప్లేట్ అక్కడ పడేసి వెళ్ళిపోయాడు. రాఘవ గట్టిగా ఊపిరి పీల్చి చూసాడు. ఎలకచచ్చిన కంపు కొడుతోంది.

రాఘవ
శివా.. ఎక్కడో ఎలక చచ్చింది చూడు.

టేబుల్స్ కింద వెతుకుతున్నారు ఇద్దరు ఎలక కోసం. రాఘవ ఫోన్ మోగింది. ఫోన్ ఎత్తాడు. సంధ్య ఏడుస్తోంది.

145 INT. NAGESWARA RAO HOUSE - DAY 145

INTERCUT BETWEEN NAGESWHARA RAO HOUSE AND RAGHAVA HOTEL

సంధ్య
బావా..

రాఘవ
హే సంధ్యా.. ఏమైంది?

సంధ్య
నేను చెప్పేసా బావా

రాఘవ
ఎం చెప్పావ్?

సంధ్య
చెప్పేసా మొత్తం మా ఇంట్లో.

రాఘవ
ఏం చెప్పావ్?

అయోమయంగా కంగారుగా అడిగాడు.

సంధ్య
నేను చేసుకుంటే రాఘవ బావనే చేసుకుంటా
(MORE)

(CONTINUED)

CONTINUED: 2

సంధ్య (CONT'D)
అని చెప్పేసా

రాఘవ
అదేంటి??? అప్పుడే ఎందుకు చెప్పావ్?

సంధ్య
నువ్వే కదా అన్నావ్ ధైర్యంగా చెప్పమని

రాఘవ
చంపేసావ్ సంధ్య. సంబంధం వద్దని చెప్పమన్నా.. మన గురించి చెప్పమన లేదు.

సంధ్య
ఎప్పుడైనా చెప్పేదే కదా.. నువ్వొచ్చి మాట్లాడు మా ఇంట్లో.

రాఘవ
ఏ మొహం పెట్టుకుని వచ్చి మాట్లాడమంటావే? మీ నాన్న దగ్గరికొచ్చి.. మావయ్యా నేను మా ఇంట్లో ఉన్న డబ్బంతా ఊడ్చి, ల్యాండ్ అమ్మేసి మరీ హోటల్ పెట్టి.. దాన్ని లాసుల్లో నడుపుతున్నాను... మీ అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేయండి... పిండి రుబ్బిస్తూ బాగా చూస్కుంటాను అని చెప్పనా?

సంధ్యకి ఏడుపు కంట్రోల్ అయ్యింది

సంధ్య
నన్ను ధైర్యంగా ఉండమని నువ్వు పారిపోతున్నావా ఇప్పుడు!?.. నువ్వొచ్చి మాట్లాడకపోతే మా నాన ఖచ్చితంగా ఈ సంబంధం ఫిక్స్ చేసేస్తాడు.

రాఘవ
అది కాదు సంధ్యా..

ఏదో చెప్పబోయాడు.

ఇంతలో నాగేశ్వరరావు సంధ్య ని అరుస్తూ ఆమె చేతిలో ఫోన్ లాగేసుకున్నట్టు సౌండ్ వస్తుంది. ఫోన్ కట్ అయ్యింది.

Pause. రాఘవ ఫోన్ పెట్టేస్తూ ఉంటాడు ఏదో ఆలోచిస్తూ.

146 EXT/INT. KONDALARAO HOUSE - DAY 146

కొండలరావు హాల్ లో కూచుని కొబ్బరి చిప్ప తింటూ టీవీ చూస్తున్నాడు.

రాఘవ అప్పటికే లక్ష్మికి చెప్పేసాడు. కొండలరావు కి చెప్పడానికి భయం భయంగా గదిలోకి వస్తున్నాడు. వెనక వంటింటి గుమ్మం దగ్గర లక్ష్మి నిలబడి ఉంది.

కొండలరావు ఇంటి ముందు గోపాల్ అరుగు మీద కూర్చుని ఉంటాడు. తన ముందు బైక్ పెట్టి ఉంటుంది.

(CONTINUED)

లక్ష్మి
ఇప్పుడు వద్దులేరా.. మీ నాన్నకి అసలే నాగేశ్వరరావు మీద ఇక్కడి దాకా ఉంది.

అని గొంతు దాకా చూపిస్తుంది. చిన్నగా గుసగుస చెప్తుంది. రాఘవ అయినా చెప్పెయడానికే సిద్ధపడ్డాడు.

రాఘవ
నాన్నా...

కొండలరావు తల ఎత్తి చూసాడు. టీవీ మోగుతూనే ఉంది. కొబ్బరి చిప్ప కొరికాడు.

రాఘవ (CONT'D)
నీతో ఒక విషయం చెప్పాలి.

కొండలరావు కొబ్బరి నములుతూ ఇంకా అలాగే చూస్తున్నాడు. టీవీ మోగుతూనే ఉంది.

రాఘవ (CONT'D)
ఆ టీవీ ఆపు కొంచం.

కొండలరావు
అదేం అడ్డం? చెప్పరా.

రాఘవ
అహ.. ఆపు చెప్తా.

కొండలరావు "ప్చ్" అనుకుంటూ కట్టేసాడు.

కొండలరావు
ఊ.. చెప్పు.

రాఘవ
ఆ.. నువ్వు కోప్పడకు.. మన.. నాగేశ్వరరావు మామయ్య ఉన్నాడు కదా..

కొండలరావు
ఉన్నాడు..!

కొండలరావు ముఖం సీరియస్ గా అయ్యింది.

రాఘవ
వాళ్ళ అమ్మాయి సంధ్య ఉంది కదా... (pause) సంధ్య నేను ఎప్పట్నుంచో... ఒకల్లనోకల్లం..

కొండలరావు అదే సీరియస్ expression తో చూస్తున్నాడు.

రాఘవ (CONT'D)
ఇష్టపడుతున్నాం.. మీకందరికీ ఇష్టమయితే పెళ్లి చేసుకుందాం అనుకుంటున్నాం.

అని చెప్పేసి రాఘవ కొండలరావుని చూడలేక తల దించుకుంటాడు.

బయట కూచున్న గోపాల్ తొంగి చూస్తున్నాడు కొండలరావు reaction కోసం. లక్ష్మి ఏం జరగబోతోందా అని కంగారుగా చూస్తుంది. గుమ్మం లో

(CONTINUED)

ఉన్న కుక్క కూడా చూస్తోంది కళ్ళు పెద్దవి చేసుకుని.

కొండలరావు సీరియస్ గా లేచి నిలబడి.

కొండలరావు
నీ బతుక్కి నువ్వు చేసిన మొట్టమొదటి మంచిపని ఇదే!!

రాఘవ మూసుకున్న కళ్ళు ఆశ్చర్యంగా తెరిచాడు. లక్ష్మికి కూడా ఆశ్చర్యం. కొండలరావు hanger కి ఉన్న షర్టు వేసుకుంటూ

కొండలరావు (CONT'D)
అరేయ్ గోపాలు.. బండి తీ రా

గోపాలు వెంటనే తేరుకుని బండి తీస్తున్నాడు.

కొండలరావు బయటికి నడిచాడు. రాఘవ లక్ష్మి వైపు చూసి షాక్. రాఘవ వెంటనే బయటికి పరిగెత్తి

రాఘవ
నాన్న.. ఎక్కడికి?

కొండలరావు
నాగేశ్వరరావు వాళ్ళింటికి.. ఇవ్వాళ ఆదివారమేగా.. (గోపాల్ వైపు చూసి)

రాఘవ ఇంత సడన్ reaction కి సిద్ధంగా లేడు. షాక్ లో

రాఘవ
ఎందుకు? నేను కూడా వస్తా ఉండు.

అని చెప్పులు వేసుకుంటూ ఉంటాడు.

కొండలరావు
ఏడకి రా నువ్వొచ్చేది. నీ పెళ్లి గురించి మాట్లాడటానికి నువ్వే వస్తావా? నవ్వుతారు వింటే ఎవరైనా.

రాఘవ
ఆ.. ఆడకి పోయి నువ్ ఏది బడితే అది మాట్లాడితే?? నేను రావాల్సిందే.!!

రాఘవ మారాం చేస్తున్నట్టు అడిగాడు. కొండలరావు ఒక్క చూపు చూస్తాడు. బండి ఎక్కుతూ

కొండలరావు
నాక్కు దెలుసు ఎక్కడ ఏం మాట్లాడాలో.. ఇది పెద్దోళ్ళ విషయం..

రాఘవ
ఆహా.. నేను కూడా వస్తా.

రాఘవ కొండలరావు దారికి అడ్డం పడ్డాడు.

కొండలరావు
సరే.. ఆడ నేను ఎం మాట్లాడినా నువ్వు
(MORE)



Created using Celtx

CONTINUED: 4

కొండలరావు (CONT'D)
మాత్రం నోరు తెరవకూడదు. అట్లయితేనే బండి
ఎక్కు

అంటాడు. రాఘవ "సరే" అన్నట్టు తల ఊపి బండి ఎక్కుతాడు.

147 INT/EXT. NAGESWARA RAO HOUSE - DAY 147

ఒక పిల్లాడు బయటి నుంచి స్వీటు హాటు కొనుక్కొచ్చాడు. మెయిన్ డోర్ లోంచి కాకుండా పక్కన సందులో నుంచి కిచెన్ తలుపు దగ్గరికొచ్చి కమల కి ఇచ్చాడు.

అప్పటికే కమల కాఫీ కలిపి గ్లాసులలో పోస్తోంది. పిల్లాడు రాగానే

కమల
ఆ ఇటీ.. ఇదిగో ఏదన్నా కొనుక్కో..

అని కవర్ తీసుకుని వాడి చేతిలో రెండు రూపాయల బిళ్ళ పెట్టింది. వాడు వెళ్ళిపోయాడు.

చిన్న ప్లేట్స్ లో ఒక స్వీట్ ముక్క, కొంచం బూంది పెట్టింది. ఆఫ్ స్క్రీన్ లో వాయిస్ లు వినిపిస్తూ ఉంటాయ్.

నాగేశ్వరావు
ఆ కాంట్రాక్టర్ గురించి ఏమైనా తెలిసిందా?

కొండలరావు
ఆడికి ఎనక చాలా మంది ఉన్నారు పెద్దోళ్ళు
సపోర్ట్ కి. పోలీసులు తినేసి కూర్చుని ఉంటారు.

నాగేశ్వరావు
ఓ సారి కలిసా ఈ మల్లికార్జునరావు ని.. మంచోడు
పాపం.. తెగ తిరిగే వాడు మా ఆఫీసు చుట్టూ.

హాల్ లో గోపాలు, కొండలరావు, నాగేశ్వరరావు సోఫా కుర్చీల్లో కూర్చుని ఉన్నారు. రాఘవ వెనక నిలబడి ఉన్నాడు. సంధ్య కోసం చూస్తున్నాడు. ఇంట్లో ఉన్నట్టు లేదు.

కమల tray లో కాఫీ, స్వీటు, హాటు పెట్టుకుని వచ్చి అందరికి ఇస్తోంది.

నాగేశ్వరావు కొండలరావుని అదోలా చూస్తున్నాడు. కొండలరావుకి అర్థమయ్యింది.

కొండల్లరావు
మొన్నేదో ఆవేశంలో కొంచం కోప్పడ్డాను బావా నీ
మీద.. ఏమనుకోబాకా.. తప్పు నాదే..

నాగేశ్వరరావు
అప్పుడప్పుడు అట్లా అవుతుంటాయి లే.. ఏం
చేస్తాం.. కానీ లే..

కొండలరావు
ఎక్కువ లాగకుండా వచ్చిన పని చెప్పేస్తా బావా.
మా రాఘవాకి మీ అమ్మాయిని అడుగుదామని
వచ్చా.. ఇద్దరూ ఒకర్నొకరు ఇష్టపడుతున్నారట

నాగేశ్వరరావ్ ఒక్కసారిగా షాకయినట్టు behave చేస్తాడు. కమల వైపు

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

షాకింగ్ గా చూసి

నాగేశ్వరరావు
మా అమ్మాయ్ నాతో ఒక్క మాట కూడా అనలేదే
!!

కొండలరావు
ఆడపిల్ల కదా.. భయపడుంటది లే బావా. వీడు
చెప్పాడు నాకు!!

రాఘవ బెరుకుగా ఒక స్మైల్ ఇచ్చాడు.

నాగేశ్వరరావు
ఈ మధ్య మాకు అన్ని చాలా పెద్ద సంబంధాలు
వస్తున్నాయి... మొన్న విజయవాడ వాళ్ళ
సంబంధం ఒకటొచ్చింది. మా R and B లోనే
Assistant Engineer గా చేస్తున్నాడు
అబ్బాయి. ఆ సంబంధానికి మేమ్ము ఓకే చెప్పేసాం
బావా. ముహూర్తాలు పెట్టుకునే స్టేజి లో ఉంది.

నాగేశ్వరరావు intention అర్థం అవుతోంది. ఆయనకీ కొండలరావు సంబంధం చిన్నది లాగా అనిపిస్తోంది. కొండలరావుకి డిఫెన్సు లో పడ్డాడు.

కొండలరావు
అనకూడదు గాని.. పీటల వరకు వచ్చినవే
ఆగిపోతున్నాయ్. ఇద్దరూ ఇష్టపడ్డారు.. అది
కూడా చూడాలిగా..

నాగేశ్వరావు
నువ్వే నా position లో ఉండి ఆలోచించు
బావా.. ఒకవైపు ఆ AE సంబంధం.. కుర్రాడికి
గవర్నమెంట్ జాబు.. ఇంకో వైపు వీడు..
ఎవరికిచ్చి చేస్తావ్?

రాఘవని తక్కువ చేసి మాట్లాడాడు నాగేశ్వరరావు. రాఘవకి కోపం వస్తోంది కానీ భరిస్తున్నాడు.

ఇంతలో గోపాల్ బూందీ తింటూ

గోపాల్
నిజాలు మాట్లాడితే.. మీరు చెప్పే సంబంధాల
వాళ్ళంతా మీరిచ్చే కట్నం కోసం వచ్చే batch
అండి..

అంటాడు. వెంటనే కొండలరావు ఒక్క చూపు చూస్తాడు గోపాల్ వైపు. నాగేశ్వరరావు అందుకుని

నాగేశ్వరరావు
ఓహో.. అయతే మీరు కట్నం అస్సలు
తీసుకోరన్నమాట!! ఏంటి బావా నిజమే!!??

అనగానే గోపాల్ కొండలరావు వైపు నీళ్ళు మింగుతూ చూస్తాడు.

కొండలరావు react అయ్యేలోపే.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

రాఘవ
అవును మావయ్య.. నాకు రూపాయి కట్నం అక్కర్లేదు. సంధ్య ని ఇవ్వండి చాలు

రాఘవ అప్పటి దాకా కొండలరావు కోసం నోరు మూసుకుని ఉన్నాడు. ఒక్కసారిగా బల్ల గుద్దినట్టు చెప్పాడు. కొండలరావు ఒక్క చూపు చూసాడు రాఘవ వైపు.

నాగేశ్వరరావు
ఏది.. ఆ మాట మీ నాన్నని అనమను.

నాగేశ్వరరావు కి అర్థం అయిపోయింది కొండలరావు కట్నం కింద ఆ పొలం వెనక్కి తీసుకుందాం అనే plan తో నే వచ్చాడు అని.

పరిస్థితి చెయ్యి దాటిపోతోంది అని అర్థమయ్యింది కొండలరావు కి.

కొండలరావు
నాయస్సర్రావ్.. కట్నాలు గురించి మాట్లాడుకోవాల్సిన టైం కాదు ఇది. చెప్పుకోట్లేదు కాని.. మా వాడికి ఎం తక్కువ లేదు... ఈ హోటల్ గాని క్లిక్ అయితే నెలకి లక్ష దాక సంపాదిస్తాడు.

నాగేశ్వరావు కి ఒళ్ళు మండిపోతుంది.

నాగేశ్వరరావ్
నేను రోజూ వీడి హోటల్ మీదగానే ఆఫీసుకి వెళ్ళేది.. చూస్తూనే ఉన్నాగా ఎంత గొప్పగా నడుస్తుందో.. చక్కగా ఏదైనా ఉద్యోగం చేసుకోక హోటల్ పెట్టాడు.. ఈగలు తోలుకుంటున్నాడు..

రాఘవ మౌనం గా తల దించుకుని ఉన్నాడు. పుండు మీద కారం చల్లినట్టు ఉంది. కోపం వస్తోంది.

కొండలరావు
బిజినెస్ లు అన్నాక..

ఏదో చెప్పబోయాడు

నాగేశ్వరరావ్
మమ్మల్ని ఇంక ఇబ్బంది పెట్టొద్దు బావా.. మేము ఆ సంబందానికే ఫిక్స్ అయ్యాం.

కొండలరావు
మనం అనుకుంటే సరిపోదుగా నాయస్సర్రావ్.. పిల్లలిష్టం కూడా చూస్కోవాలిగా. సరే మీ ఇంట్లో ఆ పద్ధతి లేనట్లుంది లే.. మేవు బయల్దేరతాం...

అని లేచాడు. అందరు లేచారు. రాఘవ ముఖం కందగడ్డ లా అయ్యింది. నాగేశ్వరావు ఏమి మాట్లాడట్లేదు.

Created using Celtx

148 EXT. GUNTUR ROADS - DAY 148

రాఘువ ముఖం మాడ్చుకుని బండి నడుపుతున్నాడు. వెనక కొండలరావు, ఆ వెనక గోపాలు కూర్చుని ఉన్నారు. కొండలరావు గోపాల్తో ఆవేశంగా

కొండలరావు
నిన్ను తెచ్చినందుకు నా చెప్పుతో నన్ను కొట్టుకోవాలి. అసలు కట్నం గురించి ఎవడేత్తమన్నాడు.. ధరిద్రప్పుండా కొడకా... పెద్ద ఎదవ నా కొడుకుని తెస్కొచ్చాను...

రాఘువ
వాడన్నదాంట్లో తప్పేవుంది

కొండలరావు
అసలు నిన్ను మాట్లాడద్దన్నానా? బుడంకాయ నాయ్యాలా.. నువ్వు మధ్యలో దూరి నాకు కట్నం అక్కర్లేదు అంటే.. మాట్లాడతన్న నేను ఎర్రిపూకునా? అందుకే నిన్ను రావోద్దనింది.. పనికిమాలిన ఎదవలు.

కట్.

149 INT/EXT. RAGHAVA HOTEL - DAY 149

రాఘువ, గోపాల్, కొండలరావు హోటల్ కి వచ్చే టైం కి లోపల జనాలు ఎవ్వరూ ఉండరు. కంపు బాగా పెరిగిపోయి ఉంటుంది.

అసలే కోపం గా ఉన్న రాఘువ శివ తో

రాఘువ
ఇంత వరకు ఒక చచ్చిన ఎలకని ఎతకలేకపోయారు. పనికి మాలిన ఎదవల్లారా.. అనవసరం గా పన్లో పెట్టుకున్నా మిమ్మల్ని

శివ కొంచం భయం భయం గా

శివ
కంపు ఎలక సచ్చింది కాదు. అదుగో అటు చూడు

అని కొంచం పక్కకి తీసుకెళ్ళి చూపిస్తాడు.

పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద చెత్త కుప్ప పేరుకుపోయి ఉంటుంది.

రాఘువ షాక్. రెండు క్షణాలు మాటలు లేకుండా అలాగే చూస్తాడు.

రాఘువ
ఇంత పెద్ద చెత్త కుప్ప ఎక్కడ్నించి వచ్చింది రా? ఇంతక ముందు లేదుగా!!!

శివ
సారీ అన్నా... ఖాళీ స్థలమే కదా అని చెత్త ఇక్కడ పారేస్తున్నా.. కాలనీ వాళ్ళందరికీ ఇక్కడే వెయ్యడం అలవాటు అయిపోయునట్టుంది.. ఇంత ప్రాబ్లం అవుద్ది అనుకోలేదన్నా.. సారీ..

(CONTINUED)

Created using Celtx

అని ఎదో చెప్పబోతు ఉంటాడు.

రాఘవ కి ఆ చెత్త కుప్పలో వాళ్ళ హొటల్ టిఫిన్ కవర్ లు, అరిటాకులు కూడా కనపడతాయి.

రాఘవ కోపం గా పళ్ళు కొరుకుతూ ఫోన్ తీసి కాల్ చేస్తాడు.

రాఘవ
హలో మున్సిపాలిటీ ఆ.. ఇక్కడ ఆదిత్య నగర్ రెండో లైనులో పెద్ద చెత్త కుప్ప ఉంది.. ఏం పీకుతున్నారు.. బొక్కలో గవర్నమెంటు జాబోళ్ళు.. బిల్డప్ లు ఎక్కువ పని తక్కువ.. క్లీన్ చేపిస్తారా లేదా?

మున్సిపాలిటీ
ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నావే.. క్లీన్ చెయ్యాలంటే రిక్వెస్ట్ గా అడగాలి.. పనోడ్ననుకున్నావా? నీ దిక్కున్న చోట చెప్పుకో..

అని ఫోన్ పెట్టేస్తాడు.

రాఘవ పళ్ళు కొరుకుతూ తల పట్టుకుంటాడు.

కొండలరావు
ఎవడి మీద కోపం ఎవడి మీద చూపిస్తే ఎట్టా? క్లీన్ చెయ్యండి ఇంక. ఎం చేస్తాం?

అని

కొండలరావు (CONT'D)
అనవసరంగా గుంటూరు లో హొటల్ పెట్టాడు.. పనికిమాలిన యదవ..

అని గోణుకుతూ గోపాల్ బండి ఎక్కి వెళ్ళిపోతాడు.

150 EXT/INT. RAGHAVA HOTEL - DAY 150

Montage cuts. రాఘవ మనుషుల్ని పెట్టించి, తను కూడా చెయ్యి వేసి మొత్తం క్లీన్ చేస్తాడు.

మధ్య మధ్యలో సంధ్య కి ఫోన్ చేస్తూ ఉంటాడు. Switch off వస్తోంది.

నీట్ గా క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లి, అకడ ఒక బోర్డు కూడా పెడతాడు. 'ఇచట చెత్త వెయ్యరాదు' అని.

151 EXT/INT. RAGHAVA HOTEL - MORNING 151

Next day Morning.

రాఘవ హొటల్ తెరిచాడు. గట్టిగా ఊపిరి తీసుకుని చూసాడు. వాసన రావట్లేదు.

Face డల్ గా నే పెట్టుకుని కౌంటర్ సర్దుతున్నాడు. అప్పుడప్పుడే జనం రావడం స్టార్ట్ అయ్యింది.

రాఘవ హొటల్ ఎదురు ఉన్న ఇంట్లో నుంచి ఒక బండోడు పార్ట్ వేస్కొని

(CONTINUED)

CONTINUED: 2

చెత్త కవర్లు పట్టుకుని బయటికి వచ్చాడు.

రాఘవ వాడిని గమనిస్తున్నాడు.

వాడు ఫోన్ చూసుకుంటూ బాగా అలవాటు అయినట్టు ఆ place కి వెళతాడు.

రాఘవ సీరియస్ గా గమనిస్తూనే ఉన్నాడు.

వాడు ఫోన్ చూస్కుంటూ బోర్డు చూస్కోకుండా ఆ కవర్లు విసిరేస్తాడు. అవి ఆ బోర్డు కి తగిలి బోర్డు కూడా కింద పడిపోయింది. వాడు అదేమీ పట్టించుకోకుండా వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

రాఘవ షాక్ అయ్యి చూస్తున్నాడు.

152 EXT. RAGHAVA HOTEL - DAY 152

రెండు CUT లు పడేసరికి అక్కడ మళ్ళీ పెద్ద చెత్త కుప్ప తయారయ్యింది.

153 EXT/INT. RAGHAVA HOTEL - DAY 153

రాఘవ తల పట్టుకున్నాడు.

154 INT. R AND B OFFICE - DAY 154

R and B office లో నాగేశ్వరరావ్ తన టేబుల్ దగ్గర ఏవో ఫైల్స్ సర్దుతున్నాడు. చెవికి భుజానికి మధ్య ఫోన్ పెట్టుకుని ఉన్నాడు. అవతలి వాళ్ళు ఫోన్ ఎత్తడం లేదు.

వెనకాల టేబుల్ లో ఇద్దరు కూచుని కుర్చీల్లో జారిగిలబడి మాట్లాడుకుంటున్నారు.

నాగేశ్వరరావు ఫోన్ పక్కన పెట్టేసి ఫైల్స్ తీసుకుని Senior officer రూమ్ లోకి బయలు దేరుతాడు.

టేబుల్ మీదే వదిలేసిన ఆయన ఫోన్ మోగుతుంది. లోపల నుంచి నాగేశ్వరరావు కంగారుగా వచ్చి ఫోన్ ఎత్తుతాడు.

నాగేశ్వరరావు
సార్ నమస్తే సార్.. అదే చాల రోజులైంది కదా. ముహూర్తాల గురించి మాట్లాడదామని.. ఎప్పుడు పెట్టుకుందాము ఏందీ వివరం కోసం చేశా లెండి

సంబంధం వాళ్ళు
బాత్రూమ్కి బోయా లెండి. మీరు మరోలా అనుకోకండి. ఈ సంబంధం వద్దనుకుంటున్నావండి..

నాగేశ్వరరావ్
అయ్యో అదేంటండి. మొన్న సరే అన్నారు గా. మళ్ళీ ఏమైంది?

అవతలి వాళ్ళు ఏదో చెప్పారు నాగేశ్వరరావు ముఖం లో కంగారు.

వెనక ఉన్న వాళ్ళ దగ్గరికి పరిగెత్తాడు. కెమెరా stays. Nageswara rao having indistinct conversation with someone over there. Getting shocked and standing up.

(CONTINUED)

CONTINUED: 2

CUT

155 INT. NAGESWARA RAO HOUSE - NIGHT 155

ఇంట్లో కమల, నాగేశ్వరరావు డల్ గా గోడకి ఆనుకుని కూర్చుని ఉన్నారు.

కమల
సరిగా కనుక్కున్నారా. సంతమాగలూరు దేనా?

నాగేశ్వరరావు
ఊ.! ఆ ఊరి MLA గాడు ఆ పక్కనే 50 ఎకరాలు కొన్నాడంట. ఈ హైవే ప్లాన్ ఆ ల్యాండ్ కి దగ్గరల్లో మర్పించుకుంటున్నాడంట. ఇంకొన్ని రోజుల్లో అఫిషియల్ గా కూడా అనౌన్స్ చేస్తారు.

కమల ఆలోచిస్తుంది

కమల
ఇంక పోయినట్టేనా ఆ సంబంధం?

నాగేశ్వరరావు
పోకా? నిన్ను, నన్ను చూసి చేస్కుంటారనుకున్నావా?

కమల ఆలోచించి

కమల
మనమే మరీ అత్యాసకి పోయామనిపిస్తుంది.. దానిక్కూడా రాఘవ అంటేనే ఇష్టం. అబ్బాయి మంచోడే.. కొండలరావు సంబంధమే చేద్దాం..

నాగేశ్వరరావు
ఛి. మొహం మీద ఉమ్మేస్తాడు కొండలరావు.. ఎ మొహం బెట్టుకుని ఎల్లమంటావ్?

కమల
ఈ మొహమే పెట్టుకుని వెళ్లి అడుగు. చేతిలో ల్యాండ్ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్టు మట్టాడారు. ఓ మెట్టు దిగితే ఏంగాదు.

నాగేశ్వరరావు ఆలోచిస్తున్నాడు.

156 INT. RAGHAVA HOTEL - DAY 156

రాఘవ హోటల్లో శివ కి బొంబాయి చట్నీ చెయ్యడం నేర్పిస్తున్నాడు. శివ గాడు బాండీలో నీళ్లన్నీ ఒకేసారి పోస్తుంటే ఆపుతాడు.

రాఘవ
ష్... నీళ్లన్నీ ఒకేసారి పొయ్యకూడదు రా.. శనగపిండి కలవదు.. గడ్డలొస్తాయి..

శివ
అన్నా నువ్వు కంగారు పెట్టకన్నా..

రాఘవ
నీ బొంద.. ముందు మంట తక్కువ పెట్టు..
(MORE)

(CONTINUED)

CONTINUED: 2

రాఘవ (CONT'D)
చిన్నగా పోయ్.. ఇంకెప్పుడు నేర్చుకుంటావ్
చట్నీ?

అని చెయ్యి పట్టుకుని పోసి చూపిస్తున్నాడు. కొండలరావ్ నుంచి ఫోన్ వస్తుంది.

పక్కి వెళ్తూ

రాఘవ (CONT'D)
ఇవ్వాళ నువ్వు సరిగా చెయ్యలేదో చస్తావ్ చెప్తున్నా

అంటూ ఫోన్ ఎత్తాడు.

కొండలరావు
రే.. అర్జెంటు గా ఇంటికి రా..

రాఘవ
ఏమైంది నాన్నా?

కొండలరావు
మూసుకుని రా బే.

అని ఫోన్ పెట్టేసాడు.

157 EXT/INT. KONDALARAO HOUSE - DAY 157

రాఘవ గోపాల్ బండి మీద వచ్చి కొండలరావు ఇంటి ముందు ఆగారు.

రాఘవ
ఇంత అర్జెంటుగా రమ్మన్నాడు మళ్ళీ ఏం పెంట
పెట్టాడో మా నాన్న

ఇంటి గుమ్మం లో చాలా చెప్పులు ఉన్నాయి. అవి చూపిస్తూ

గోపాల్
ఎదో సంబంధం తీసుకొచ్చినట్టు ఉన్నాడు రా నీకు

రాఘవ ముఖం సీరియస్ గా పెట్టి లోపలికి వస్తాడు.

అక్కడ నాగేశ్వరర్రావు, కమల కొండలరావు వాళ్ళ ఇంట్లో ఉంటారు. నవ్వులు.
లక్ష్మి అందరికి కాఫీ ఇస్తుంది. మూర్తి కూడా ఉన్నాడు అక్కడ.

నాగేశ్వరరావు
ఇప్పటికిది మూడోదమ్మాయ్.. వాతం మళ్ళీ. ఓ
మంచి రోజు చూసి ఆ ల్యాండ్ అమ్మాయి పేరు
మీద మార్చేస్తా బావా.. పెళ్లి తర్వాత అది మీదే
ఇంక!!

కొండలరావు
ఆ ల్యాండ్ ది ఏముంది లే బావా పెళ్లి ముఖ్యం
కాని. నువ్వన్నట్టే చేద్దాం లే.!!

రాఘువకి ఏం జరుగుతోందో అర్థం కాక అక్కడే గుమ్మం దగ్గరే నిలబడిపోయాడు.
నాగేశ్వరావు రాఘవని చూసి

(CONTINUED)

Created using Celtx

నాగేశ్వరరావు
ఒరే.. వచ్చా!? దా స్వీట్లు తీస్కో

అని మళ్ళీ కొండలరావు వైపు తిరిగాడు. రాఘవ పర్లేదు అన్నట్టు expression ఇచ్చి ఒక మూలకి వెళ్లి నిలబడ్డాడు.

రాఘవ కి అసలేం జరుగుతుందో అర్థం కాలేదు. వాళ్ళ మాటలు చూస్తే అప్పటికే పెళ్లి కుదిరిపోయినట్టు ఉంది.

ఫోన్ తీసి చూస్తే missed కాల్స్. సంధ్య నించి messages ఉన్నాయి.

సంధ్య
Na phone naaku vacchesindoch....

unnavaaaaaaaaa

reyyyyy... bavagaaa

రాఘవ అక్కడ ఉన్న group ని ఫోటో తీస్తాడు వాళ్లకి తెలీకుండా. సంధ్య కి పంపుతాడు.

రాఘవ
mee naanna enti ikkada unnadu?

వెంటనే సంధ్య నించి రిప్లై.

సంధ్య
aunu maa naanna enti akkada unnadu?

నాగేశ్వరరావు
ఈ కాలం పిల్లలు మన మాట వినరు అని ఫిక్స్ అయిపోయా బావా..

అని నవ్వి

నాగేశ్వరరావు (CONT'D)
వీడ్నే చేసుకుంటా లేదంటే చస్తా అని కూర్చుంది!!!

కమల
ఇప్పుడు వాళ్లకి మనం భయపడాల్సి వస్తోంది

కొండలరావు
ఆ మాట మాత్రం వాస్తవం. మా నాన్న తో ఎదురుగా మాట్లాడాలంటే వణికి పోయే వాళ్ళం మేవు. ఇప్పుడు!!

అని satire గా నవ్వి రాఘవ వైపు చూస్తే.. రాఘవ సంధ్య కి మెసేజ్ పెడుతూ ఉంటాడు.

రాఘవ
yeme.. nenu lekapothe chastaa annaavaa? antha love aa naa meeda??

అని.



Created using Celtx

CONTINUED: 3

సంధ్య
nenem alaa analede?

రాఘవ
mari mee nanna enti ilaa antunnaadu?

కొండలరావు నాగేశ్వరావు ని దెప్పి పొడుస్తున్నట్లు

కొండలరావు
అవును.. ఏదో AE సంబంధం పెద్ద సంబంధం
వచ్చింది అన్నావ్ కదా? అదేమయ్యింది?

నాగేశ్వరరావు ఇరుకున పడ్డాడు. కవర్ చేసుకునే ప్రయత్నంలో నోరు జారాడు

నాగేశ్వరరావు
ఏ మాట కామాట చెప్పుకోవాలి బావా.. నిజానికి
నాకే సంబంధం ఇష్టం లేదు.. నాకు ఆ AE
సంబంధమే నచ్చింది.. కానీ దాని మొండి పట్టుకి
ఇంక తగ్గక తప్పలేదు!! మనం ఏం చేసినా
పిల్లల కోసమే కదా..

నాగేశ్వరావు నోరు జారుతున్నాడు అని కమల కి అర్ధమయ్యి కొంచం ఇబ్బందిగా
ముఖం పెట్టింది.

నాగేశ్వరావు ఇలా అంటుండగానే రాఘవ ముఖం మాడిపోయింది. పక్కనే
నిలబడిన గోపాల్ కి అర్ధమయ్యింది ఇది రాఘవ కి నచ్చదని.

రాఘవ ఆవేశంలో ఏదో ఒక పెంట చేస్తాడని గోపాల్ వాడి చెయ్యి పట్టుకుని
control చెయ్యబోయాడు.

రాఘవ చెయ్యి విడిపించుకుని కొండలరావు ఏదో అనేలోపే దురుసుగా ముందుకు
వచ్చి కలగజేసుకుని గట్టి గొంతుతో

రాఘవ
అంత ఇష్టం లేకుండా అయితే ఒప్పుకోనక్కర్లేదు
మావయ్యా

షాక్ అంతా.!

రాఘవ హర్ట్ అయ్యాడు అని నాగేశ్వరావు కి అర్ధం అయ్యింది.

కవర్ చేసుకోవడానికి ఇలా అన్నాడు.

నాగేశ్వరరావు
ఒరే!! ఊరికే అన్నా లేరా..

రాఘవ
ఊరికే కాదు లే మావయ్యా.. మనసులో ఉన్న
మాటే అన్నావ్. మొన్న కదా ఆ AE గాడి తో
పోలిస్తే నేను వేస్ట్ అన్నావ్!?

నాగేశ్వరరావు
ఆహ.. నా ఉద్దేశం

రాఘవ వినిపించుకోలేదు.

(CONTINUED)

CONTINUED: 4

రాఘువ
మీ ఉద్దేశం ఏదైనా.. తొందరేం లేదు.. మీకు నా మీద, నా హోటల్ మీద నమ్మకం వచ్చాకే చేసుకుంటా. అప్పటిదాకా పెళ్లి లేదు ఏం లేదు.

అని లోపలికి వెళ్ళిపోయాడు రాఘువ.

నాగేశ్వరరావుక్కి మాట రాలేదు ఇంక. కొండలరావు వైపు చూసాడు. కొండలరావు కూడా షాక్ లో ఉన్నాడు.

అంతా మౌనం. అందరి expressions blank.

CUT

158 EXT/INT. KONDALARAO HOUSE - DAY 158

కొండలరావు ఇంటి బయట షాట్. లోపల్నించి అరుపులు వినిపిస్తూ ఉంటాయ్. distant వాయిస్.

కొండలరావు
నేనంటే పగ ఈడికి. ఎడ్డెం అంటే తెడ్డెం,. పోయిన జన్మలో నా శత్రువు అయ్యుంటాడు ఈడు.

ఇంటి లోపల రాఘువ చేతులు కట్టుకుని తల దించుకుని నిలబడి ఉన్నాడు. Adamant గా ఉంది అతని expression.

కొండలరావు ఎదురుగా నుంచొని రాఘువ ని తిడుతూ ఉన్నాడు. పక్కనే లక్ష్మి ఉండి కంగారుగా చూస్తోంది.

కొండ్లలరావు (CONT'D)
మొన్న ఈడు పెళ్లి చెయ్యి అంటేనేగా ఆడి దగ్గరకి పోయి ఎదవనయ్యింది?? అప్పుడు గుర్తురాలేదా ఈడి హోటల్.. నీకు నన్ను ప్రశాంతంగా ఉంచడం ఇష్టం లేదు. వాళ్ళంతట వాళ్ళు సంబంధానికి వస్తే.. ఎంత బలుపుగా మాట్లాడాడు ఈడు??

MATCH CUT ON RAGHAVA

159 EXT. GOPAL HOUSE - DAY 159

రాఘువ అలాగే చేతులు కట్టుకుని, తల దించుకుని నిలబడి ఉన్నాడు. ఎదురుగా గోపాల్ తిడుతున్నాడు.

గోపాల్
ఆవేశం వస్తే బుర్ర పని చెయ్యదా రా నీకు? ఏది పడితే అది వాగుతావా? నీ యబ్బ.. అప్పటికీ చెయ్యిపట్టుకుని లాగుతూనే ఉన్నా..

MATCH CUT ON RAGHAVA

160 EXT/INT. RAGHAVA HOTEL - DAY 160

రాఘువ అలాగే చేతులు కట్టుకున్ని, తల దించుకుని నిలబడి ఉన్నాడు. ఎదురుగా సంధ్య కోపం+బాధ తో మాట్లాడుతోంది

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

సంధ్య
నేను ఇంత కష్టపడి మా నాన్న ని ఒప్పిస్తే అంత సింపుల్ గా ఎలా కాదన్నావు నువ్వు???

రాఘవకి ఇంక సహనం నశించింది.

రాఘవ
మీ నాన్న.. నేనొక పనికిమాలిన వాడిని అన్నట్టు మాట్లాడాడు. నేను దానికి ఎలా ఒప్పుకుంటాను అనుకున్నావ్ అసల?

సంధ్య
ఏం? అంటే ఏమైంది? ఓ మాట పడితే పోతావా?

రాఘవ
నేనంతే సంధ్య.. నేను ఎవరి జోలికీ వెళ్ళను. నన్ను తక్కువ చేసి ఎవరైనా మాట్లాడితే మాత్రం కంట్రోల్ చేస్కోడం నా వల్ల కాదు ముందే చెప్తున్నా. అది మీ నాన్నైనా అంతే.

ఆవేశంగా అన్నాడు రాఘవ. షాక్ సంధ్య. pause.

సంధ్య
అలా అంటే ఎలా బావా.. మా నాన్న రేపు నాకు ఇంకో సంబంధం తీసుకొస్తే?

రాఘవ
అంత సీన్ లేదు.. అలా ఏం జరగదు.

సంధ్య
జరిగితే ఎం చేస్తావ్?

రాఘవ
అంతా దాకా వస్తే అప్పుడు నేను చూస్కుంట.

రాఘవ దగ్గర ఆ ప్రశ్నకి సమాధానం లేదు. మొండిగా దాటవేస్తున్నాడు.

సంధ్య
ఏందీ నువ్వు చూస్కునేది. నీ దగ్గర దానికి answer లేదు. అందుకే దాటేస్తున్నావ్!!

రాఘవ
ఎహే. ఏందీ ఇందాకట్నించి నీ torture. హోటల్ బాగాయితేనే పెళ్లి.! లేదంటే లేదు!!

అని గట్టిగా ఒక అరుపు అరుస్తాడు. ఉలిక్కిపడుతుంది. కళ్ళల్లో నీళ్ళు ఒక్కసారిగా.

సంధ్య
(కోపం బాధతో) నీ హోటల్ బాగయినా నేను మాత్రం నిన్ను చేస్కోను.

అని వెళ్ళిపోతుంది.

రాఘవ "ప్చ" అనుకుని ఆవేశం control చేసుకుని సంధ్యకి ఎదురు వెళ్లి ఆపి.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

రాఘవ
సంధ్య సారీ.. అలా అనకుండా ఉండాల్సింది... చూస్తున్నావ్ కదా.. నా situation... పొద్దున్నేస్తే ప్రాబ్లెమ్స్.. ఓ పక్క హోటల్ కి జనం ఎందుకు రావట్లేదో అని నేనేడుస్తుంటే.. మన పెళ్లి ప్రాబ్లం.. తర్వాత ఈ చెత్త ప్రాబ్లం.. నువ్వైనా అర్థం చేసుకుని నాక్కొంచం టైం ఇవ్వు.. నా చట్నీ జనాల్లోకి వెళ్ళాలంటే టైం పడతది కదా.. ఈలోపే నన్ను...

అని ఇంకా ఏదో మాట్లాడుతుంటే...

సంధ్య
నీ చట్నీ అంత గొప్పగా ఏం ఉండదు బావా.

మాట్లాడుతున్న రాఘవ ఆగిపోతాడు.

సంధ్య (CONT'D)
నేను తిన్నా గా.. నీ దానికంటే మా సందు చివర తోపుడు బండోడు బ్రహ్మాండంగా చేస్తాడు. అదే నమ్ముకుని హోటల్ పెడితే మాత్రం.. నేల మీదకి రా. గాల్లో మేడలు కడితే లాభం లేదు.

అని వెళ్ళిపోతుంది.

రాఘవకి నోట మాట రాలేదు. తన బలమే తన చట్నీ. సంధ్య నుంచి అంత మాట expect చెయ్యలేదు. అలా నిలబడిపోతాడు. Long pause

161 EXT. PEDAKALAVA BRIDGE - DAY 161

అంజయ్య ఊరి బయట పొలాల మధ్యలో సైకిల్ తొక్కుతూ ఏటో వెళ్తున్నాడు. పై జేబులో ఫోన్లో పాటలు వింటూ వెళ్తున్నాడు.

ఇంతలో తనకి ఒక ఫోన్ వచ్చింది. ఒక చేత్తో ఎత్తి ఇంకో చేత్తో సైకిల్ హేండిల్ పట్టుకుని మాట్లాడతన్నాడు.

అవతలి వాడు ఏమన్నాడో వినపడదు. అంజయ్య మాత్రం కోపం గా Face పెట్టి

అంజయ్య
ఉన్నదంతా ఇప్పిస్తా.. తీస్కో వచ్చి. సురేంద్ర చిట్టి డబ్బులిత్తేగా నా కాడైనా వచ్చేది

అని అంటూ ఎదురుగా ఎవర్నో చూసి ఒక్కసారిగా షాక్ అవుతాడు. ఎదురుగా పెదకాలవ బ్రిడ్జి మీద ఎవరో మనిషి నిలబడి ఉంటాడు.

చూస్తే మల్లికార్జున రావు. మాసిన గడ్డంతో ఉంటాడు. బ్రిడ్జి మీద నిలబడి ఉంటాడు.

అంజయ్య (CONT'D)
యాయ్.. ఓయ్.. మల్లికర్జున్రావ్...

అని కంగారు గా అరుస్తూ ... హేండిల్ కంట్రోల్ తప్పి కింద పడిపోతాడు.

మల్లికార్జున నీళ్ళలోకి దూకేస్తాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

అంజయ్య ఫోన్ కింద పడిపోతుంది. పట్టించుకోకుండా.. దెబ్బలు ఎం తగిలాయో చూస్కోకుండా ఫాస్ట్ గా పరిగెత్తుకెళ్ళి కాలవలో దూకేస్తాడు అంజయ్య. పెద్దగా అరుచుకుంటూ..

అంజయ్య (CONT'D)
మల్లికార్జున్రావ్ కాలవలో దూకేసాడు ఈరయ్యా

అని. అక్కడ గేదలు తోముకునే వీరయ్య చూసి వెంటనే నీళ్ళలోకి దూకేస్తాడు.

ఈత కొట్టి వెతుకుతూ ఉంటాడు. పైకి లేచి అటు వైపు దూకిన వీరయ్య తో

అంజయ్య (CONT'D)
దొరికాడా?

అని మళ్ళీ మునిగి వెతుకుతూ ఉంటాడు.

162 INT/EXT. GOPAL CELLPHONE SHOP - DAY 162

గోపాల్ షాప్ లో ఎదో phone repair చేస్తూ ఉంటాడు. ఎవరో ఒకాయన పరిగెత్తుకుంటూ వచ్చి

ఒకాయన
ఒరే మీ పెదనాన్న పెదకాలవ లో దూకేసాడంట్రా

గోపాల్ వెంటనే ఎక్కడిదక్కడ వదిలేసి పరిగేడతాడు ఫాస్ట్ గా.

163 EXT. VILLAGE ROADS - DAY 163

తన పరుగునే చూపిస్తాం. Long take. తన Face expressions మారిపోతూ ఉంటాయ్.

164 EXT. PEDAKALAVA BRIDGE - DAY 164

గోపాల్ ఆయాస పడుతూ పెదకాలవ దగ్గరికి వచ్చేసరికి అప్పటికే జనం గుమిగూడి ఉంటారు.

మల్లికార్జున రావు body ని అప్పుడే బయటికి తీసారు.

అంజయ్య కళ్ళు ఎర్రగా అయిపోయాయి. ఆయాస పడుతూ పక్కన కూచుంటాడు.

సురేంద్ర వచ్చి ఏడుస్తుంటే అంజయ్యే భుజం పట్టుకుని ఓదారుస్తున్నాడు.

ఆ body ని చూసి గోపాల్ షాక్. వెంటనే ఏడ్చేయడు. నిజం మింగుడు పడే కొద్దీ ఏడుపు తన్నుకొస్తుంది. ఒక్కసారిగా కుప్పకూలిపోయి ఏడ్చేచేస్తాడు.

ఒక pause. Long Shot లో జనాలు గుమిగూడి ఉన్నారు. అక్కడ అంతా నిశ్శబ్దం. ఆకాశం లో ఉరుముల శబ్దం వినపడుతోంది.

165 EXT. VILLAGE NEW ROADS - DAY 165

మల్లికార్జునరావు వేయించిన కొత్త రోడ్ల మీద వాన కురుస్తోంది.

166 EXT/INT. PANCHAYATI OFFICE - DAY 166

వాన పడుతూనే ఉంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

కొండలరావు, మూర్తి, గోపాలు ఇంకా ఊళ్ళో వాళ్ళు కొంతమంది పంచాయితి ఆఫీస్ ముందు కూర్చుని ఉంటారు.

గోపాల్ ఏద్దో దీర్ఘం గా ఆలోచిస్తున్నాడు. తనకి cut shots గుర్తొస్తున్నాయ్. "నీ జాతకం లో నువ్వు mla అవుతావ్ అని ఉంది పెదనాన్న..", "నీకెందుకు నువ్వు కనీసం 80 ఏళ్ళు బతుకుతావ్., ఎం దిగుల్లేదు" అనే మాటలు గుర్తొస్తున్నాయ్. బాధపడుతున్నాడు.

పక్కనించి ఒకడు

ఒకడు
ఏందీ రా ఇంత పని చేసాడు మల్లికార్జునరావు.. పాపం...

ఒక pause.

ఒకడు (CONT'D)
ఏద్దైనా గానీ సావు దాకా తెచ్చుకొని ఉండాల్సింది కాదు.

సలాం
బతికుండి ఊర్లోకొస్తే.. నానా మాటాలు అని మనమే చంపుకుతినేవాళ్ళం. ఎలా అయినా ఒకటే.. ఇంకా ఇదే నయ్యం ఆయనకి..

అంటాడు సలాం. మూర్తి దీర్ఘంగా ఆలోచించి తలాడిస్తాడు.

ఒకడు
ఎరా గోపాలు.. mla అవుతాడన్నావ్.. 80 ఏళ్ళు బతుకుతాడన్నావ్.. ఏంది రా ఇట్టా అర్ధాంతరంగా సచ్చిపోయాడు?

గోపాల్ మౌనం. కళ్ళమ్మట నీళ్ళు.

కొండలరావు
ఏందీ మూర్తి గారు ఈ జీవితం... నాకు ఏది పట్టుకున్నా దరిద్రమే. ఆడ మావోడి పరిస్తితి కూడా అట్టనే జచ్చింది.. ఆ హొటల్ ఏమి బాగా నడవడం లేదు!!

మూర్తి
మనమేం చేయగలం కొండల్రావ్.. అంతా పైనోడి ఆట!!

ఒక pause ఇచ్చి

మూర్తి (CONT'D)
నువ్వేమి దిగులు పడక...అంతా మెల్లగా సర్దుకుంటాయి లే..

కొండలరావు కాదు అన్నట్టు తల ఊపి..

కొండలరావు
ఎదో ఎక్కడో తప్పు జరుగుతోంది మూర్తి గారూ. ఎక్కడో తప్పు జరుగుతోంది

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 3

Cut to Raghava face.

("ఆశ మనిషిని నడిపిస్తుంది" - పాట మొదలు)

(Song Essence - మధ్య తరగతి వాళ్ళ జీవితాలని ఆశ ఏ నడిపిస్తుంది. ఎదో చెయ్యాల్లనే/సాధించాలనే/సంపాదించాలనే ఆశే మనల్ని కష్టపడ్డే లా చేస్తుంది. ఆ ఆశ తీరనప్పుడు, అడ్డంకులు వచ్చినప్పుడు మనం నిరాశలో కూరుకుపోతాము. మళ్ళీ రేపు బాగుంటుంది అనే ఆశే మనల్ని మళ్ళీ మన జీవితాలని చక్క దిద్దుకునేలా ఉసిగొల్పుతుంది. (ఇక్కడ ఆశ అంటే అత్యాశ కాదు. మెరుగైన జీవితంకోసం ఆశ పడటం మనిషి సహజ లక్షణం)

167 EXT/INT. RAGHAVA HOTEL - DAY 167

వాన పడుతోంది.

రాఘవ హొటల్ లో ఒక్క కస్టమర్ కూడా లేడు. రాఘవ దిగాలుగా కూచుని దీర్ఘాలోచనలో ఉన్నాడు. పైన పావురాల గూడుని చూస్తున్నాడు.

168 INT. NAGESWARA RAO HOUSE - DAY 168

నాగేశ్వరరావు సంధ్యకి పెళ్లి చూపుల ఫోటోలు తీయిస్తుంటాడు. ఏడుపు ముఖం పెట్టుకునే ఫోటోలు దిగుతూ ఉంటుంది సంధ్య.

matrimony బ్రోకర్ వచ్చాడు. అతనితో ఎదో discuss చేస్తూ ఉంటాడు నాగేశ్వరావు. సంధ్య ఫొటోస్ ఇస్తాడు.

సంధ్య sad గా చూస్తుంది.

169 EXT/INT. VILLAGE TEMPLE - DAY 169

వాన పడుతోంది.

గోపాల్ ఊరి గుడిలో కూచుని ఉన్నాడు. పూజారి విగ్రహానికి పూజలు చెయ్యడం చూస్తున్నాడు. కాని మనసు ఎక్కడో ఉంది.

170 EXT/INT. MALLIKARJUNA RAO HOUSE - MORNING 170

వాన పడుతోంది.

వానలో కూడా అంజయ్య పాలు పొయ్యడానికి మల్లికార్జునర్రావు ఇంటికి వచ్చాడు. సురేంద్ర పాల గిన్నె ఇస్తే అందులో పాలు పోస్తూ తల ఎత్తి చూసాడు.

సురేంద్ర చిన్న smile ఇచ్చాడు. [Meaning I want to forget what happened between us]

అంజయ్య కూడా స్మైల్ ఇచ్చాడు. [Meaning I am glad you said that]

అంజయ్య బయలుదేరాడు.

171 EXT. GUNTUR ROADS - DAY 171

వాన పడుతోంది. గౌతమి ఉద్యోగానికి నడుచుకుంటు వెళ్తోంది.

దార్లో ఆ ఆటోవాడు ఆమె పక్కగా ఆటో పోనిచ్చి "వస్తావా" "ఆటో ఎక్కు కాబోయే పెళ్ళానివేగా" అంటూ ఇంకా ఏవో అంటూ HARASS చేస్తాడు.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గౌతమి తప్పుకుని అక్కడి నుంచి వెళ్ళిపోతుంది.

172 INT/EXT. GOPAL HOUSE - DAY 172

గోపాల్ డల్ గా కూర్చుని ఉంటాడు. ఎదో ఆలోచిస్తున్నాడు. వాళ్ళ అమ్మ కాఫీ ఇచ్చి..

గోపాల్ అమ్మ
ఇంకెన్ని రోజులు షాపు కట్టి కూర్చుంటా?
పోయినోడు ఎటూ రాడు గా. అయ్యా.. లే..

గోపాల్ కదలలేదు. తల దించుకుని ఆలోచిస్తున్నాడు.

అప్పుడే పక్కనించి మెల్లగా ఎవరో నడుచుకుంటూ వెళ్ళడం గమనిస్తాడు.

తల ఎత్తి చూస్తే వాళ్ళ బామ్మ. లేచి మెల్లగా నడుస్తుంది.

వాన వెలిసింది.

బామ్మ నాలుగేళ్ళుగా ఇంటిలోపలె ఉంది. కాళ్ళలోకి శక్తి రాగానే నడుచుకుంటూ గేటు దాకా వెళ్లి బయట పచ్చిగాలి పీల్చి బోసి నవ్వు ఏసుకొని నవ్వుతోంది.

చిన్న పిల్లలు మొదటిసారి నడుస్తుంటే వచ్చే ఆనందం ఆమె Face లో కనపడుతుంది.

గోపాల్ కి ఒక్కసారిగా మబ్బులు తొలిగినట్టు అవుతుంది. తన face లో ఎదో realization.

బండి స్టార్ట్ చేస్తాడు.

173 INT/EXT. CELLPHONE SHOP - DAY 173

వాన వెలిసింది. నేల ఇంకా తడిగానే ఉంది.

గుంటూరు లో cellphone షాప్.

గోపాల్ బండి మీద వచ్చి ఎదురుగ చెట్టు నీడలో బండి పెట్టి, షాప్ లోకి వెళ్ళే ముందు ఒక్క నిమిషం prepare అయ్యి లోపలికి వెళ్తాడు.

cellphone shop లో ఎప్పట్లాగే కృష్ణ గోపాల్ ని చూడగానే పలకరించబోతాడు. గోపాల్ కృష్ణ ని పట్టించుకోకుండా direct గా గౌతమి దగ్గరికి వెళ్తాడు.

తను ఫోన్ లు సర్దుతూ ఉంటుంది. గోపాల్ రాగానే చూసి చూడనట్టు తన పని తాను చేస్కుంటూ ఉంటుంది.

గోపాల్ ధైర్యం తెచ్చుకుని

గోపాల్
గౌతమి.. మీతో మాట్లాడాలి ఒకసారి మొన్నొచ్చిన
బట్టల షాప్ దగ్గరికి వస్తారా?

గౌతమి ఏమీ మాట్లాడదు. తన పని తను చేసుకుంటుంది. ignore చేస్తున్నట్టు clear గా అర్థమవుతోంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గోపాల్ (CONT'D)
మిమ్మల్నే అండి.. వస్తారా ఒకసారి? మాట్లాడాలి

అని భయపడుతూనే అడుగుతాడు. కృష్ణ చూస్తూ ఉంటాడు ఇది విచిత్రంగా. గౌతమి కి మండి

గౌతమి
ఎలా కనిపిస్తున్నా మీ కంటికి? మీరు ఎక్కడికి పిలిస్తే అక్కడికి వచ్చేదాన్లా కనపడుతున్నానా?

అంటుంది. షాక్ అవుతాడు గోపాల్.

Shop లో ఉన్న వాళ్ళంతా గోపాల్ వైపు చూస్తారు.

చమటలు పట్టేస్తాయ్. చేసేది లేక బయటికి నడుస్తాడు.

174 EXT. DOSALA BANDI - DAY 174

వాన వెలిసింది. నేల ఇంకా తడిగానే ఉంది.

రాఘవ లేచి సంధ్య చెప్పిన వీధి చివర తోపుడు బండి దగ్గరకి వెళ్తాడు. చిన్న బండి మీద stove పెట్టుకుని పుల్లట్లు వేస్తున్నాడు ఆయన. జనం బాగా ఉన్నారు దాని చుట్టూ.

జనాలని తోసుకుని ఒక దోస, పల్లి చట్నీ వేయించుకుని పక్కకి వచ్చి కూచుంటాడు రాఘవ.

నోట్లో పెట్టుకోగానే రాఘవ కి చిన్నప్పుడు లక్ష్మి చేసి పెట్టిన చట్నీ గుర్తొస్తుంది. అంత కమ్మగా ఉంది అది.

రాఘవ కి తను చేసిన తప్పు అర్థం అవుతుంది.

175 INT/EXT. RAGHAVA HOTEL - DAY 175

రాఘవ లక్ష్మి కి ఫోన్ చేసి

రాఘవ
అమ్మా, నా చట్నీ నిజంగా బాగుంటదా?

కళ్ళలో నీళ్ళు తిరుగుతాయ్ రాఘవ కి ఎందుకో తెలీకుండా.

176 INT. KONDALARAO HOUSE - DAY 176

INTERCUT BETWEEN RAGHAVA HOTEL AND KONDALARAO HOUSE.

లక్ష్మి
ఏంట్రా ఏమైంది ఉన్నట్టుండి?

రాఘవ
ఏమో మా.. నాన్న చెప్పింది నిజం.. నా లాంటోడు ఇక్కడ పదికొకడు ఉన్నాడు. నాకంటే తోపుడు బండోడి దగ్గర చట్నీ బావుంది. అది బొంబాయి చట్నీ కూడా కాదు.. అయినా కానీ..

లక్ష్మి
అది కాదు నానా.. ఏ బొంబాయి చట్నీ అయినా
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

లక్ష్మి (CONT'D)
ఇంకో బోడి చట్నీ అయినా.. ముద్ద నోట్లో పెట్టుకున్నప్పుడు కమ్మగా ఉండాలి. అదే ముఖ్యం. శ్రద్ధ పెడితే మనకే తెలిసిపోద్ది.,.. మనం చేసింది బావుందీ, లేనిది.. నువ్వు పని మీద శ్రద్ధ పెట్టు. పేరు మీద కాదు. మనం చేసే పని బావుంటే పేరు అదే వస్తది.

రాఘవ మౌనం.

లక్ష్మి (CONT'D)
ఎక్కువ ఆలోచించబాక.. అయ్యా.. ఓ సారి ఇంటికొచ్చి పో...లేకపోతే

రాఘవ
ఈ హోటల్ బాగయ్యేదాక వచ్చేదే లేదు మా

అని ఫోన్ పెట్టేస్తాడు. కొండలరావు ఏంటి అన్నట్టు చూస్తాడు.

లక్ష్మి
పాపం వాడు హోటల్ గురించి బాగా దిగులుపడుతున్నాడు. ఒక్కడే అయిపోయాడు.

అంటుంది. కొండలరావు ఆలోచనగా చూసాడు లక్ష్మి వైపు. కొండలరావు Face మీద close up. మౌనం. subtle గా emote అవుతాడు.

రాఘవ phone పెట్టేసి deep గా ఆలోచిస్తున్నాడు

(Song Essence - 50 ఏళ్ళ మధ్య తరగతి మనిషి అనుభవం వెనక ప్రయాణం చూడు. తను ఈదిన కష్టాలు.. చేసిన త్యాగాలు చూడు.

ఎదురుదెబ్బలతో గట్టిబడిన శరీరం అది.

ఇది మిడిలు క్లాసు మేలోడీస్... మిడిలు క్లాసు మేలోడీస్..)

177 INT/EXT. RAGHAVA HOTEL - DAY 177

(పాట tempo పెరుగుతుంది)

వాన ఆగిపోయింది. సూర్యుడోచ్చాడు. [SKY SHOT]

రాఘవ హోటల్ లో కిచెన్ లోపలికి వెళ్లి గడి పెట్టేసుకున్నాడు. చాలా శ్రద్ధతో చట్నీ చెయ్యడం మొదలు పెడతాడు. Extreme Close Ups.

178 INT. KONDALARAO HOUSE - DAY 178

తను చిన్నప్పుడు వాళ్ళమ్మ దగ్గర నేర్చుకున్నప్పుడు ఎంత శ్రద్ధతో చేసాడో అంత శ్రద్ధతో చేస్తాడు ఇప్పుడు. Back to basics. Flash cuts to past.

179 INT. RAGHAVA HOTEL - DAY 179

చట్నీ చేసుకుని taste చూస్తాడు. తనకే నచ్చలేదు. "ప్చ్" అనుకుని చేసింది అంతా పారబోసి, మళ్ళీ చెయ్యడం మొదలుపెడతాడు.

ఎన్నిసార్లు చేసినా రాఘవ కి నచ్చదు. Frustrate అవుతాడు.

Created using Celtx

180 EXT/INT. RAGHAVA HOTEL - DAY 180

ఇంతలో కొండలరావు, లక్ష్మి రాఘవ హోటల్ కి వస్తారు. శివని రాఘవ ఎక్కడ అన్నట్టు చూస్తారు. వాడు లోపల కిచెన్ వైపు చూపిస్తాడు. వాళ్లకి పరిస్థితి అర్థం అయ్యింది. హోటల్ పనులు అందుకుంటారు.

181 EXT/INT. RAGHAVA HOTEL - DAY 181

రాఘవ frustrationతో కిచెన్ లోంచి బయటికి వస్తాడు. లక్ష్మి ఎదురుపడుతుంది. రాఘవ ఏం మాట్లాడకుండా బయటికి వచ్చి మామిడి చెట్టు కింద కూచుని ఆలోచిస్తుంటాడు.

182 EXT - RAGHAVA HOTEL - DAY 182

మెల్లగా గాలి వీచి, పచ్చి మామిడి కాయ ఒకటి రాలి, వాడి నెత్తి మీద పడి, నేల మీద పడుతుంది. రాఘవ ఒక్కసారి దాన్నీ, తల ఎత్తి చెట్టునీ చూస్తాడు.

దాన్ని చూడగానే రాఘవ కి ఏదో ఆలోచన వస్తుంది.

183 INT. RAGHAVA HOTEL - DAY 183

వెంటనే దాన్ని తీసుకుని చెక్కు వలిచి బాగా గుజ్జు చేసి బొంబాయి చట్నీ లో వేసి కలిపి చేస్తాడు.

నోట్లో పెట్టుకుని రుచి చూస్తాడు. Face లో Frustration పోయింది.

కిటికీ లోంచి బయటికి చూస్తాడు. లక్ష్మి ఎవరో కస్టమర్ తిన్న ప్లేట్ లు తీస్తూ ఉంటుంది. రాఘవకి మంచిగా అనిపించదు.

184 INT. RAGHAVA HOTEL - DAY 184

వాళ్ళ కోసం దోశలు వేసి, అప్పుడే చేసిన చట్నీ plate లో పెడతాడు. లక్ష్మి కొండలరావుల దగ్గరికి వచ్చి

రాఘవ
అమ్మా.. మీరేం పనులు చెయ్యొద్దు.. కూచోండి

అని కూచోబెట్టి plate ఇస్తాడు తినమని. కొండలరావు కూచోకుండా పని చేస్తుంటే బలవంతంగా లాగి కూచోబెడతాడు.

కొండలరావు ముఖం చిట్లించుకునే తినడానికి కూచుంటాడు.

రాఘవ లోపలికి వెళ్లినట్టు వెళ్లి దూరం నుంచి వాళ్లనే గమనిస్తూ ఉంటాడు.

కొండలరావు దోస ముక్క తీసుకుని చట్నీలో ముంచుకుని నోట్లో పెట్టుకుంటాడు.

చట్నీ రుచి కమ్మగా నాలుకకి తగిలి, చిట్లించుకుని ఉన్న ముఖంలో "బాగుంది" అనుకుంటున్నట్టు ఒక చిన్న చిరునవ్వు వస్తుంది. మళ్ళీ as usual serious face పెట్టి దోస తినడంలో మునిగిపోతాడు.

రాఘవ కి కొండలరావు ముఖంలో వచ్చిన చిన్న expression change కొండంత confidence ఇస్తుంది. తను అనుకున్నది సాధించగలను అని నమ్మకం కుదురుతుంది.

(పాట ఎండ్)

Created using Celtx

185 INT/EXT. RAGHAVA HOTEL - DAY 185

కొండలరావు చేతులు కడుక్కుంటుంటే రాఘవ లక్ష్మి పక్కకి వచ్చి..

రాఘవ
అమ్మా.. నేను బానే ఉన్నా.. నేనేమైపోతానో అని
మీర్లు దిగులు పడి ఇక్కడకి రానక్కరలేదు..
ఊళ్లోనే ఉండండి..

లక్ష్మి ఏదో అనే లోపే... కొండలరావు పుక్కిలిచ్చి ఉమ్మేసి.. మొహం
కడుగుతూ...

కొండలరావు
ఛడిసావ్ లే... మీ అమ్మ గోల పడలేక
తీసుకొచ్చా... రేపు హొటల్ ఎవడు పెడతాడు.
సాయంత్రం ఏడింటి బస్సు కి పోవాలి

అని లోపలి వెళ్తాడు.

రాఘవ
నీకేవడు చెప్పాడు అసల... నేను అమ్మ కి
చెప్తున్నా

అంటుంటే.. లక్ష్మి రాఘవ చెయ్యి నొక్కి

లక్ష్మి
నిన్నటిన్నుంచి ఈనే.. పోదాం పోదాం..
వాడేట్టున్నాడో అని ఒకటే గోల.. ఇప్పుడు చూడు
మళ్ళీ ఎవస్తున్నాడో...

అని నవ్వుతుంది. రాఘవ deep face.

186 EXT. RAGHAVA HOTEL - EVENING 186

కొండలరావు వాళ్ళు ఊరు వెళ్తున్నారు. ఆటో వచ్చింది.

లోపల లక్ష్మి ఆల్రెడీ కూర్చుని ఉంది. రాఘవ bags ఆటో లో పెడ్తున్నాడు.

వెనక నుంచి కొండలరావు రాఘవ భుజం మీద చేయ్యేస్తాడు. రాఘవ వెనక్కి
తిరిగాడు.

కొండలరావు చాలా casual మాటలు low tone లో చెప్తాడు

కొండలరావు
కష్టాలు వస్తూ ఉంటాయ్. పోతూ ఉంటాయ్ రా.
మన పని మనం నిజాయితిగా చెయ్యాలి.. అదే
ముఖ్యం. ఏంది..?!

రాఘవ వైపు సూటిగా చూడకుండా చెప్తూ ఉంటాడు. ముక్కు చీదుతాడు...

కొండలరావు (CONT'D)
చట్నీ కూడా బానే చేస్తున్నావ్ లే.. కష్టపడు..!!

సరే అన్నట్టు అంటాడు రాఘవ. కొండలరావు ఆటో ఎక్కుతూ

(CONTINUED)

CONTINUED: 2

కొండలరావు (CONT'D)
జాగ్రత్త. ఏమైనా అవసరం అయితే ఫోన్ చెయ్.
ఎక్కడ బడితే అక్కడ తిరగాబాక

కొండలరావు ఇంతవరకూ ఎప్పుడు అలా మాట్లాడలేదు. రాఘవ emotional అయ్యాడు.

ఆటో స్టార్ట్ అయింది. లక్ష్మి ఆటో లో వంగి..

లక్ష్మి
టయం కి తినయ్య!

రాఘవ ఇప్పటిదాకా ఆపుకున్న బాధ బయటికొచ్చింది. కళ్ళమ్మట నీళ్ళు...

187 EXT - RAGHAVA HOTEL - DAY 187

వెనక్కి తిరిగి హోటల్ వైపు చూసాడు. కొద్దిగా జనం ఉన్నారు. అతనికి hopeful గా అనిపించింది.

ఆ చెట్టు మొదలు కి ఉన్న గాట్లు చూస్తాడు. తను కొట్టిన గాట్లే అవి. చెట్టుని తన అరచేత్తో నిమురుతూ తల ఎత్తి కృతజ్ఞతగా చూసాడు.

పక్కన ఖాళీ స్థలం వైపు చూసాడు. ఎవడో అక్కడ చెత్త వేసి వెళ్తున్నాడు.

Face లో expression serious గా మారుతుంది.

188 EXT. RAGHAVA HOTEL - NIGHT 188

హోటల్ పక్కన చెత్త కుప్ప ఉన్న ఖాళీ స్థలంలో రాఘువ చెత్త తట్టల్లోకి ఎత్తుతున్నాడు. ముఖానికి కర్చీఫ్ కట్టుకుని ఉన్నాడు. సిరియస్ గా చెత్త క్లీన్ చేస్తున్నాడు ఒక్కడే.

పక్కనే శివ టార్చి లైటు పట్టుకుని నిలబడి నిద్ర మత్తులో మాట్లాడుతునాడు . తన Face నే చూపిస్తాం

శివ
అన్నా.. 12 అయ్యిందన్నా.. దయ్యాలు
పోలీసులు తిరిగే టయం అన్నా..ఇప్పుడు
ఎందుకన్నా ఇది?

కుక్కలు అరుస్తున్నాయ్. రాఘవ చెత్త క్లీన్ చేస్తున్నాడు.

శివ (CONT'D)
అన్నా.. కుక్కలు కూడా అరుస్తున్నాయ్.
నాకసలే కుక్కలంటే భయ్యం అన్నా..
చిన్నప్పుడు నాకు ఒంటెలు సరిగా ఒచ్చేది కాదు.
నా పుట్టినరోజు అని మా నాన జింక సర్కం లాంటి
సోక్కా తెచ్చాడు. అది ఏస్కోని స్కూలుకి బోతే 12
కుక్కలు ఒకేసారి యెంటబడ్డాయ్. రెండు లీటర్లు
పోసా ఆ దెబ్బకి.

అని నవ్వుతాడు. అది భయం నవ్వు. రాఘవ నవ్వట్లేదు. తన పన్లో ఉన్నాడు. కుక్క అరుస్తుంది.

శివ (CONT'D)
ఇపుడు నాకు ఒంటెలు బానే వస్తాన్నాయ్
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

శివ (CONT'D)
అన్న.. పోదాం పా రేపు సూస్కోవచ్చు గా ఇది

రాఘవ
ఆపరా.. దా ఈ చెత్త ఆ సంచి లో ఏయ్.

అని పైకి లేచి

రాఘవ (CONT'D)
ఇంక్క ఇదే లాస్ట్. ఈ సారి ఈ ప్రాబ్లం ఎందుకు పోదో నేనూ చూస్తా!!.

శివ షాక్.!!!

189 EXT/INT. RAGHAVA HOTEL - MORNING 189

Next Day Morning.

రాఘువ హొటల్ తెరిచాడు. గట్టిగా ఊపిరి తీసుకుని చూసాడు. వాసన రావట్లేదు. హమ్మయ్య అనుకుని కౌంటర్ సర్దుతున్నాడు.

అప్పుడప్పుడే జనం రావడం స్టార్ట్ అయ్యింది.

రాఘువ హొటల్ ఎదురు ఉన్న ఇంట్లో నుంచి ఆ బండోడు షార్ట్ వేస్కొని చెత్త కవర్లు పట్టుకుని బయటికి వచ్చాడు.

రాఘవ వాడిని గ్రమనిస్తున్నాడు. వాడు ఫోన్ చూసుకుంటూ బాగా అలవాటు అయినట్టు ఆ ప్లేస్ కి వెళతాడు.

రాఘవ eager గా చూస్తున్నాడు.

అతను కవర్లు చెత్త కుప్పలో వెయ్యబోయ్యి అక్కడ ఎదో చూసి మనసు మార్చుకుని వెనక్కి వెళ్ళిపోయాడు.

రాఘవ ముఖంలో చిరునవ్వు మొదలయ్యింది.

రాఘవ మీద SLOW TRACK IN.

190 EXT. RAGHAVA HOTEL - DAY 190

హొటల్ కష్టమర్ల తో నిండి పోయింది.

191 INT. RAGHAVA HOTEL - DAY 191

రాఘవ మీద SLOW TRACK IN. రాఘవ స్మైల్ పెరిగింది.

192 EXT. RAGHAVA HOTEL - DAY 192

హొటల్ ఇంకా డెవలప్ అయ్యింది. చెట్టు కింద కూడా టేబుల్స్ వేసాడు.

193 INT. RAGHAVA HOTEL - DAY 193

రాఘవ మీద SLOW TRACK IN. రాఘవ స్మైల్ ఇంకా పెరిగింది.

194 EXT. RAGHAVA HOTEL - DAY 194

హోటల్ ఇంకా డెవలప్ అయ్యింది. అటు పక్క ఇటు పక్కా ఇంకా షెడ్లు వేసాడు.

195 INT. RAGHAVA HOTEL - DAY 195

రాఘవ మీద SLOW TRACK IN. రాఘవ స్మైల్ ఇంకా పెరిగింది. తను అనుకున్నది సాధించాను అని ధీమా కనిపిస్తుంది అతని ముఖంలో. ఎవరో కస్టమర్ "ఎగ్ దోస" అని అరిచాడు.

196 INT. CAR - DAY 196

ఆ AE సంబంధం కుర్రాడు కోపంగా కార్ నడుపుతున్నాడు. పక్కన వాళ్ళ నాన్న వెనక వాళ్ళ అమ్మ కూచుని ఉన్నారు.

AE
వచ్చిన ప్రతి సంబంధం ఇలాగే తిప్పి కొడతారా మీరు? కులం కలవలేదు, గోత్రం కలవలేదు, జాతకం కలవలేదు.. అమ్మాయి ముక్కు బాలేదు మూతి బాలేదు.. అన్నీ బాగుంటే కట్నం సరిపోలేదు.. !!

AE తండ్రి
మరి పెళ్ళంటే అవన్నీ..

AE
మాట్లాడకండి!! యదవ చాదస్తం.. నాకు ఆ అమ్మాయి నచ్చింది. ఆ అమ్మాయినే చేసుకుంటా.. వాళ్ళ నాన్న కూడా సరే అన్నాడు.. మీరు అక్కడ నోరు మూసుకుని ఉండండి చాలు.

AE తల్లి
కనీసం రాహుకాలం పోయాకయినా బయలుదేరాల్సింది రా..

చర్రున వెనక్కి తిరిగి కోపంగా చూస్తాడు.

197 EXT/INT. MARKET - DAY 197

గుంటూరు మార్కెట్. సంధ్య కూరగాయలు కొంటూ ఉంటుంది. రాఘవ ఫాస్ట్ గా సంధ్య దగ్గరికి వస్తాడు.

రాఘవ
ఫోన్ ఎత్తవేంటి. ఎన్ని సార్లు ట్రై చేసానో తెల్సా? మళ్ళీ ఫోన్ తీసేసుకున్నారా?

సంధ్య ఏం మాట్లాడదు.

రాఘవ (CONT'D)
నీకో గుడ్ న్యూస్ చెప్దామని రెండ్రోజుల్నించి ట్రై చేస్తున్నా.

సంధ్య ఎం మాట్లాడకుండా అటూ ఇటూ తిరుగుతూ ఉంటుంది.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

రాఘవ (CONT'D)
ఏంటి ఎం మాట్లాడవు?

సంధ్య
ఎం మాట్లాడాలి? నీతో నేను మాట్లాడటానికి ఏమి లేదు

అది కాదు అన్నట్టు expression ఇస్తాడు.

సంధ్య (CONT'D)
అయినా ఏం చెప్తావ్.. మహా అయితే హొటల్ బాగయ్యి ఉంటుంది అంతే గా.

Excite అయిన Face పెట్టి

రాఘవ
అదే!! అది చెప్దామనే వచ్చా.. భలే కరెక్ట్ గా చెప్పావే.

సంధ్య
అది కాక ఇంకేం చెప్తావ్ లే. నువ్వు మారవ్

అని గొణుక్కుంటూ వెళ్తుంది.

రాఘవ
ఇప్పుడు ఎందుకు అంత కోపం నా మీద?

సంధ్య
ఛి ఛి.. నువ్వంటే కోపం కాదు.. చిరాకేస్తోంది...

రాఘవ
నువ్ అలా అంటే నేనేం చెప్పేది? ముందు నేను చెప్పేది వింటావా అసలు.

సంధ్య కూరగాయలు అమ్మే అతనితో

సంధ్య
బెండకాయలు ఎట్లా?

అమ్మేవాడు
80

సంధ్య
రెండు kgలు తీస్కుంటా 150 చేస్కో

రాఘవ
(కోపంగా) నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే బెండకాయలు బేరమాడతావేంది

సంధ్య
ఉపయోగపడే పని ఇదే బెటర్.

రాఘవ కోపం గా ఒక్క చూపు చూస్తాడు.

Created using Celtx

198 EXT. CELLPHONE SHOP - DAY 198

Wholesale Cellphone Shop బయట గోపాల్ ఎదురుచూస్తున్నాడు. కొంచం అసహనంగా ఉన్నాడు. ఈరోజు ఎలా అయినా తేల్చెయ్యాలి అన్నట్టు ఉన్నాడు.

షాప్ నించి గౌతమి బయటికి వస్తుంది. తను రాగానే తనని ఆపుతాడు.

గోపాల్
గౌతమి I'm sorry. ఒక్క రెండు నిమిషాలు నేను చెప్పేది వినండి

ప్రమీల
గోపాలు.. ఏందీ రోడ్డు మీద గోల? ఇది మీ వూరు కాదు

గోపాల్ కోపం గా ఒక్క చూపు చూస్తాడు. ప్రమీల సైలెంట్ గా పక్కకి వెళ్తుంది

గోపాల్
ప్లీజ్ అండి.. ఒక్క రెండు నిమిషాలే.. మీకొకటి చెప్పాలి.. ప్లీజ్

Almost కాళ్ళ మీద పడినంత పని చేసాడు గోపాల్. గౌతమి ఒక pause ఇచ్చి..

గౌతమి
ఏం చెప్తావ్? ఆ? అయినా నేను నచ్చలేదు, నా ప్రవర్తన నచ్చలేదు అంటే నేను అర్థం చేసుకోగలను. నేను పుట్టిన తేదీ నచ్చలేదంటే?!! అది నన్ను అవమానించినట్టే కదా!! అది నా చేతుల్లో ఉందా??

గోపాల్
నేను చేసింది తప్పే అండి. నేను ఎదవనే. ఈ జాతకాలు అవీ కరెక్ట్ కాదు అని అర్థమయ్యింది ఇపుడు. ఇన్ని రోజుల్నించి తిరుగుతున్నా కదా.. అయినా నువ్వు చెప్పు.. మీరు చెప్పండి.. తప్పులు ఎవరు చెయ్యరు? మనిషి manufacturing లోనే ఆ గుణం ఉంది

గౌతమి అసహనంగా తల పట్టుకుంటుంది

గోపాల్ (CONT'D)
ఒకే ఒకే .. matter లోకి వచ్చేస్తా.. మీరంటే నాకిష్టం అండి. నేను మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా.. ఇంక life లో జాతకాలు జోలికి వెళ్ళను. మీకు ఇష్టమయితే..

గౌతమి
నాకీ సుత్తంతా వినే ఓపిక లేదు గోపాలు... గారు. మీరు ఎం మాట్లాడాలి అనుకున్నా.. మా ఇంటికొచ్చి మాట్లాడుకోండి.

అని bag లో ఉన్న చిట్టీ తీసి వాడి మొహాన కొట్టి వెనక్కి తిరుగుతుంది.

గోపాల్ చుట్టూ చూస్తాడు. కృష్ణ లోపల్నించి చూస్తూ ఉంటాడు.

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్ కి మండుతుంది. ఆ చిట్టి ని పట్టించుకోకుండా గౌతమి వెనకాలే వెళ్తూ

గోపాల్
నేను ఇన్ని రోజుల్నుంచి బతిమాలుతున్నా ఇంత బెట్టు చేస్తే ఎలా?

గౌతమి పట్టించుకోకుండా ముందుకి నడుస్తూనే ఉంది. పక్కనే ప్రమీలా గోపాల్ ని చూసి తల కొట్టుకుంటూ శబ్దం రాకుండా చెప్తుంది.

ప్రమీల
ఆ చిట్టి తీసుకో.

గోపాల్ కి అప్పుడు వెలిగింది.

గోపాల్
అవును ఇంటికొచ్చి మాట్లాడమంది కదా!!!
అడ్రస్ రాసిచ్చిందేమో..

అని అప్పుడు నాలిక కర్చుకుని, వెనక్కి తిరిగి చిట్టి పడిపోయిన చోటికి వస్తూ

గోపాల్ (CONT'D)
చెత్త నా కొడకా.. రాఘవ గాడి ఆవేశం నీకు అంటుకుందేంది రా

అని తనని తనే తిట్టుకుని, చూస్తే ఆ చిట్టి ఎక్కడ పడిపోయిందో కనపడదు. వెతుకుతాడు.

వెనక్కి చూస్తే సందు చివర గౌతమి ప్రమీల ఆటో ఎక్కి బయలుదేరారు.

గోపాల్ ఇంక చిట్టి కోసం వెతకడం మానేసి బండి వేసుకుని గౌతమిని ఫాలో అవుదాం అని బయలు దేరతాడు.

సందు తిరగాగానే నాలుగు రోడ్ల జంక్షన్ ఉంటుంది. ఆటో ఎటు వెళ్లిందో తెలియదు. గోపాల్ ఒక రోడ్డు లోకి తిరుగుతాడు.

199 INT. CAR - DAY 199

AE కుర్రాడు కార్ ఆవేశంగా నడుపుతున్నాడు.

AE
ముప్పైయేళ్ళు వస్తున్నాయి నాకు. నాకు తెల్లీదా నాకెలాంటి అమ్మాయి కావాలో.. యేదో పెద్దోళ్ళు కదా అని మీకొదిలేస్తే.. మీరు మీ పనికిమాలిన ఆచారాలు

200 EXT/INT. GOUTAMI HOUSE - DAY 200

గౌతమి ఇంటి దగ్గరికి నడుచుకుంటూ వస్తుంది. ఇంటి ముందు ఒక ఆటో ఆగి ఉంది.

లోపలకి వచ్చి చూస్తె ఆటో వాడు, గౌతమి వాళ్ళ నాన్న ఉంటారు. గౌతమి వాళ్ళ నాన్న తాగేసి ఉంటాడు.

గౌతమి రాగానే.. వాళ్ళ నాన్న

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గౌతమి నాన్న
అమ్మా.. నేన్చెప్పానే.. ఆటో కుర్రోడు.. కోటి నాగులు.. ఇతనే.. పెళ్లి సంగతి మాట్లాడదాము అని నేనే రమ్మన్నా.. అబ్బాయి బంగారం అమ్మా.. కట్నం కూడా ఏమి వద్దంటమ్మా..

గౌతమి ఆటోవాడిని చూస్తుంది. వాడు సిగ్గుపడుతూ ఉంటాడు. గౌతమికి చిర్రెత్తుకొస్తుంది.

గౌతమి ఏమి మాట్లాడకుండా bag పక్కన పెట్టి, దొడ్లోకి వెళ్లి, బ్మాత్రూం డోర్ ఓపెన్ చేసి, అందులో ఉన్న పుల్లల చీపురు కట్ట తీసుకుని లోపలికొచ్చి ఒక్కసారిగా ఆటోవాడి మొహాన చీపిరు కట్ట విసిరి కొడుతుంది.

గౌతమి
పోరా బయటికి!!

ఆటో వాడి మొహాన పడుతుంది ఆ చీపిరి.

వాడు వెంటనే ఛీ ఛీ అనుకుంటూ బయటికి నడుస్తాడు. బయటికి వెళ్లి ఆటో ఎక్కుతాడు. అతని వెనాకాలే గౌతమి నాన్న కూడా వచ్చి ఆటో ఎక్కుతాడు.

ఆటో వాడు చీదర ముఖం పెట్టుకుని ఆటో స్టార్ట్ చేస్తాడు.

201 INT. AUTO - DAY 201

ఆటో చాలా స్పీడ్ గా గుంటూరు రోడ్ల మీద వెళ్తోంది. ఆటో వాడు తిడుతూ ఉంటాడు

ఆటో వాడు
నీ ఏమ్మా.. నీ కూతురికి ఎంత బలుపు.. లంజ ముండ. దొడ్లు కడిగే చీపురు నా మూహం మీద యేస్తదా...

గౌతమి నాన్న
రేయ్.. నా కూతుర్నేం అనబాక. అది బంగారం.

ఆటో వాడు
నీ ఎబ్బా.. నాకు నీ కూతురు వద్దు.. దాని బంగారము వద్దు.. నా డబ్బులు నాకిచ్చేయ్

గౌతమి నాన్న
డబ్బులా? ఎం డబ్బులు? నాకేప్పుడిచ్చావ్?

ఆటో వాడు
రేయ్.. ఏం డబ్బులా?.. లక్ష రూపాయలు అప్పు ఇవ్వలే నేను నీకు?

గౌతమి నాన్న
లక్షా? హేహే.. ఎప్పుడిచ్చావ్ రా? ఎవడ్రా సాక్ష్యం?

ఆటో వాడు
కథలు దెంగకు నా కొడకా.. గుద్ద పగులుద్ది.

గౌతమి నాన్న
ఏందిరా ఎక్కువ మాట్లాడతన్నావ్? ఆపరా
(MORE)

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

గౌతమి నాన్న (CONT'D)
చూసుకుందాం.. నీ యబ్బ.

అంటాడు.

202 EXT. GUNTUR ROAD JUNCTION- DAY 202

ఆటో ఒక మెయిన్ రోడ్డ్ మధ్యలో ఆగింది. ఆటో వాడు గౌతమి నాన్న ఆవేశంగా కిందకి దిగి అరుచుకుంటున్నారు.

ఆటో వాడు
ముసలి నాకొడక.. చంపుతా..
ఏమనుకుంటున్నావో

గౌతమి నాన్న
చంపుతాడంట.. మొనగాడు. ఏది చంపరా
చూద్దాం

అని ఆటో ముందు రోడ్ మీధ పడుకుంటాడు. చుట్టూ జనాలు మూగుతారు. ట్రాఫిక్ జాం. అందరూ తలో మాటా అంటారు.

ఆటో వాడు అవన్నీ పట్టించుకునే మూడ్ లో లేడు. పిచ్చ కోపంలో ఊగుతున్నాడు.

ఆటో వాడు
రేయ్ లేరా...

గౌతమి నాన్న
చంపుతా చంపుతా అన్నావ్ కదరా.. ఎక్కిరా
చూదాం.. మీదకేక్కి

ఒకడు
ఏవయ్యా.. లే... ట్రాఫిక్ మొత్తం జాం నీ వల్ల.

ఆడు కదలడు.

ఇంతలో ఆరడుగులు ఉన్న ట్రాఫిక్ constable వచ్చి అటో వాడిని చొక్కా పట్టుకుని లాగి ఒక్కటి పీకుతాడు.

అంతే ఆ దెబ్బకి గోతమి నాన్న కూడా లేచి నిలబడతాడు.

ఆటో వాడికి చెంప ఎర్రగా అయిపోయింది. కోపం నషాళానికి అంటింది వాడికి. కానీ పోలిసోడిని ఏమి అనలేక ఆటో ఎక్కి కూచున్నాడు.

గౌతమి నాన్నని పోలీసోడు పక్కకి లాగేసాడు.

పోలీసోడు
పోనీ!!!

ఆటో వాడు వెళ్లబోతుంటే

గౌతమి నాన్న
అరేయ్.. నన్ను ఇంట్లో దింపేసి పోరా.

అంటాడు. అందరూ నవ్వుతారు. ఎన్ని ఎసా బాబాయ్ అంటారు.

Created using Celtx

203 INT. CAR - DAY 203

AE
ఈ మూఢనమ్మకాల వల్లే దేశం ఇలా
సంకనాకిపోతోంది. చదువుకున్నోళ్ళు..

కార్ ఏదో రిపయిర్ వచ్చి ఆగిపోయింది. వెంటనే

AE తల్లి
అపశకునం.!! రాహుకాలం లో బయలుదేరొద్దురా
అంటే వినలా

దిగి బోనెట్ తెరుస్తూ వాళ్ళ అమ్మ వైపు చిరాగ్గా చూస్తాడు.

204 INT. AUTO - DAY 204

ఆటో వాడు పిచ్చి కోపంలో ఫాస్ట్ గా డ్రైవ్ చేస్తూ ఎవరికో ఫోన్ చేసాడు.

ఆటో వాడు
రేయ్. ఆ ముసల్నాకొడుకు డబ్బులు ఇవ్వకుండా
నాటకాలు ఆడతన్నాడు. ఎక్కడున్నారు?.. నేను
నాజ్ సెంటర్ కాడికి వస్తన్నా. ఇయ్యాల ఆడి
అంతు తేల్చాలి.

అని ఎవరితోనో ఆవేశంగా మాట్లాడుతున్నాడు.

205 EXT/INT. ARUNDELPET 4TH LANE - DAY 205

AE వాళ్ళు ఆటో ని ఆపుతారు. కంగారుగా ఉంటుంది వాళ్ళ Face. ఆటో వాడు
చెవిలో ఫోన్ తీసి పట్టుకుని.

AE
కార్ ఆగిపోయింది. అర్జెంటు గా ఎల్లాలి బాబు.
వస్తావా

ఆటో వాడు
ప్చ్.. రాను.

AE
అర్జెంటు పని. ఇటువైపు ఆటో లు కూడా
రావట్లేదు.. కొంచెం చూడయ్యా

ఆటో వాడు
1000 అవుద్ది

సరే అని ఎక్కి కూర్చుంటారు. ఆటో వాడు వింతగా చూస్తాడు. ఫోన్ లో
మాట్లాడుతూనే పోనిస్తాడు.

ఆటో వాడు (CONT'D)
తీస్కుకున్న అప్పుకి బదులు వాడి కూతురిని ఇచ్చి
పెళ్లి చేస్తా అన్నాడు.. తాగుబోతు నాయాలు..
ఇంటికి పిలిచి అవమానించాడు రా.. ఇప్పుడసలు
డబ్బులేప్పుడు ఇచ్చావ్ అంటున్నాడు.. లంజ
కొడుకు..

కట్.

206 INT. AUTO - DAY 206

మెలికలు తిరుగుతూ సూపర స్పీడులో వెళ్తోంది ఆటో.. వెనక కూర్చున్న వాళ్ళు అటూ ఇటూ ఊగుతూ ఉంటారు.

AE తల్లి
ఓ పది నిమిషాలు లేట్ అయినా పర్లేదు. వెళ్తే చాలు..

అని టెన్షన్ పడుతూ ఉంటాడు. వీడు వినిపించుకోడు.

Wrong route లో పోనిస్తాడు.

AE తండ్రి
బాబూ.. రాంగ్ రూట్ ఇది. పట్టుకుంటే ఇంకో గంట లేట్.

అని చెప్తున్నా పట్టించుకోకుండా ఫాస్ట్ గా డ్రైవ్ చేస్తూ

ఆటో వాడు
గుంటూరు కి కొత్తా? పట్టుకునేంత scene లేదు ఇక్కడ

అని వెనక్కి తిరిగి నవ్వుతూ అంటాడు.

ఆటో వాడు (CONT'D)

AE తల్లి
రే చెప్పరా

AE కుర్రాడు మాత్రం determined గా కూచుని ఉన్నాడు.

ఇంతలో ఒక టర్న్ వస్తుంది.

Auto driver టర్న్ ఫాస్ట్ గా తిప్పుతాడు వెంటనే ఒక బైక్ వచ్చి టాప్ అని గుద్దుకుంటుంది.

207 EXT. MARKET ROAD - DAY 207

ఆటో వాడు "నీ యమ్మా" అనుకుంటూ కిందకి దిగుతాడు. ఆటో ముందు డొప్పకి చిన్న సొట్ట పడింది.

ఆటో ఎదురుగా గోపాల్ బండి మీద నుంచి కింద పడి ఉన్నాడు.

బండి హేండిల్ పాడయింది. గోపాల్ కి చెయ్యి దోక్కుపోయింది. రక్తం వస్తోంది.

గోపాల్
చెత్త నా కొడకా.. కళ్ళు దొబ్బాయా?

అని లేచి తిట్టే లోపే ఆటో వాడే వచ్చి

ఆటో వాడు
నీ యబ్బ.. సొట్ట బెట్టావ్.. టర్నింగ్ అప్పుడు చూసుకోవాలని తెలిదా??

(CONTINUED)

CONTINUED: 2

అని ఆటో వాడే రివర్స్ లో తిడుతుంటే వెంటనే

గోపాల్
రేయ్.. నా కొడక్కా.. నువ్వు రాంగ్ రూట్ లో వచ్చి గుద్ది.. మళ్ళీ నన్నంటావెంది బె.. గుద్ద బలిసిందా?

అనగానే ఆటో వాడు చొక్కా పట్టుకుని

ఆటో వాడు
ఏందీ రా బూతులు తిడతన్నావ్.. కొడితే గోడకతుక్కుంటావ్ పెయింట్ లాగా

అని చెంప మీద కొడతాడు గట్టిగా.

గోపాల్ కింద పడ్తాడు. ధిమ్మ తిరిగింది సడన్ గా దెబ్బ పడేసరికి. తేరుకుని చూసేసరికి ఆటో వెళ్ళిపోతోంది కూడా.

గోపాల్ లేచి బండి స్టార్ట్ చేద్దామంటే హేండిల్ విరిగి ఉంటుంది.

వీడి ఇగో హర్ట్ అయ్యి ఉంటుంది. వెంటనే రాఘవ కి ఫోన్ చేస్తాడు.

208 EXT/INT. MARKET - DAY 208

రాఘవ సీరియస్ గా సంధ్య ముందుకు వెళ్లి

రాఘవ
సంధ్య ఇది సీరియస్..

అని సీరియస్ గా Face పెట్టి

రాఘవ (CONT'D)
మనిషనే ప్రతీ వాడికి ఏదో ఒక డిఫెక్ట్ ఉంటుంది. నాకూ ఉన్నాయ్. ఇంక లవ్ అంటే ఏందీ? అది accept చెయ్యడమే కదా.. అయినా నేను మారకపోతే అనుకోవాలి. నేనూ మెల్ల మెల్లగా మారుతున్నా.. ఎవడూ పర్ఫెక్ట్ కాదు కదా.. ఎమ్మటే మారిపోవాలంటే ఎలా?

మధ్యలో గోపాల్ కాల్ వస్తుంది. కట్ చేస్తాడు.

సంధ్య
ఆపుతావా?? ఇంటర్ నించి చూస్తున్నా.. మారతావని.. ఏది మారినా నీ పొగరు మాత్రం మారలా..

మళ్ళీ గోపాల్ కాల్ వచ్చింది. కట్ చేస్తాడు.

రాఘవ
కాసేపు నాతో వస్తావా ప్రశాంతంగా కూర్చుని మాట్లాడుకుందామ్..

సంధ్య
నేనింటికెళ్ళాలి. అర్జెంటు పనుంది. ఇప్పటికే లేట్ అయింది చాల

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

మళ్ళీ ఫోన్ వచ్చింది. చిరాకు పుట్టి ఎత్తాడు.

రాఘవ
ఏంట్రా??

209 EXT. MARKET ROAD - DAY 209

INTERCUT BETWEEN MARKET ROAD AND MARKET

గోపాల్
అరేయ్ నన్ను ఒకడు కొట్టాడు రా.. రక్తం వస్తోంది.

రాఘవ ముఖం కోపంగా మారుతుంది.

రాఘవ
అవునా..? ఎవడాడు.. ?? అలా ఎలా?? ఎక్కడున్నావ్ నువ్వు?

సంధ్య కి ఏమి అర్థం కాలేదు. రాఘవ నే చూస్తోంది.

గోపాల్ చుట్టూ చూసి..

గోపాల్
మార్కెట్టు ముందు

రాఘవ
నేనూ అక్కడే ఉన్నా. బయటికొస్తున్నా ఆగు

అని ఫాస్ట్ గా బయటికి వెళ్తాడు. సంధ్య కూడా రాఘవ వెనకాలే వస్తుంది.

210 EXT. MARKET ROAD - DAY 210

రాఘవ తన బండి మీద ఎక్కిన్చుకుంటాడు గోపాలని. గోపాల్ ఒక ఆటో చూపిస్తాడు. అది అపుడే సిగ్నల్ పడితే దాటి వెళ్తుంది. దాన్ని వెంట పడతారు.

సంధ్య బయటికి వచ్చి చూసేసరికే రాఘవ వాళ్ళు బండి మీద వెళ్తుంటారు. సంధ్యకి ఏమి అర్ధం కాలేదు. ఇంటికి వెళ్దాం అని ఆటో ని పిలుస్తుంది.

211 EXT. GUNTUR ROADS - DAY 211

ఆటో వెనకాల, బండి మీద రాఘవ గోపాల్ ఇద్దరు వున్నారు. దాన్ని over take చేద్దాం అని chase చేస్తున్నారు.

212 INT. AUTO - DAY 212

ఆటోలో AE తల్లి కంగారు పడుతూ అంటోంది

AE తల్లి
అరే నా మాట వినరా.. కావాలంటే ఇంకో సారి వెళ్దాం రా.. కార్ పాడయిపోయ్యిందా.. ఇప్పుడేమో యాక్సిడెంటా.. రాహుకాలంలో వెళ్తే పనులు అవ్వవురా..

AE కుర్రాడు మాత్రం "యేం జరిగినా ఆగేది లేదు" అన్నట్టు ఉన్నాడు.

213 EXT. ARUNDELPET 3RD LANE - DAY 213

ఆటో almost నాగేశ్వరరావు వాళ్ళింటి సందు లోకి వచ్చేసరికి రాఘవ వాళ్ళు ఆటో ని దాటి బండి అడ్డంగా ఆపుతారు.

రాఘవ బండి దిగి ఆటో వాడి చొక్కా పట్టుకుని బయటికి లాగి

రాఘవ
ఈడేనా కొట్టింది? రేయ్ దిగారా. రాంగ్ రూట్ లో వచ్చి గుద్దింది కాక మవోడ్ని కొట్టావంటా??

ఆటో వాడు
ఓయ్.. ఆడే ఉండు. నేను రాంగ్ రూట్ లో రాలా.. ఆడే వచ్చాడు. నాటకాలు ఆడబాక.

గోపాల్
నా కొడకా... అబద్ధం చెప్తున్నాడు ఆడు

రాఘవ వాడి కాలర్ పట్టేస్కుంటాడు

ఆటో వాడు
ఓయ్.. నేనేం అబద్ధం చెప్పట్లా.

వీళ్ళు గొడవ పడుతుంటే AE తండ్రి దిగి సర్ది చెప్పబోతాడు.

AE తండ్రి
బాబు.. గొడవలెందుకు వదిలెయ్యండయ్యా

ఆటో వాడు
ఏంది మనుషులని ఏసుకొస్తే భయపడతాను అనుకున్నావా? నాకూ ఉన్నారు మనుషులు.. ఒక్క ఫోన్ కొడితే చాలు?

అని ఆటో వాడు కూడా రాఘవ కాలర్ పట్టుకోబోతాడు.

రాఘవ
కొట్రా ఫోన్.. కొట్రా..

అని ఆటో వాడిని ఒక్కటి పీకుతాడు రాఘవ. జనం గుమిగూడారు.

ఆటో వాడు
ఓయ్.. మీద చెయ్యి వెయ్యకు చెప్తున్నా..!!

అప్పుడే సంధ్య ఆటో లో అటు మీదుగా వెళ్తూ ఈ గొడవ చూసి ఆపుతుంది.

రాఘవ ఆటోవాడిని ఇంకోటి కొట్టబోతుంటే AE కుర్రాడు మధ్యలో దూరి

AE
బాబు.. మేము ఎల్లాల్సిన పనుంది. గొడవెందుకు బాబు

అని ఆపబోతుంటే ఆటో వాడ్ని కొట్టబోయి by mistake అతన్ని కొడతాడు రాఘవ.

అది చూసిన సంధ్య కొంపలు మునిగిపోయినట్టు వెంటనే పరిగెత్తుకొచ్చి రాఘవ ని ఆపుదామని కావలించుకుని వెనక్కి లాగుతూ

(CONTINUED)

CONTINUED: 2

సంధ్య
బావా ఆగు బావా. ఎందుకంత ఆవేశం నీకు. పెళ్లి చూపులుకి వస్తే కొట్టేస్తావా.

రాఘవ షాక్. సంధ్య వైపు చూసి

రాఘవ
పెళ్లి చూపులేంది?

AE కుర్రాడు బుగ్గ మీద చెయ్యి పెట్టుకుని

AE
మీరు నాగేశ్వరరావు గారి అమ్మాయి సంధ్య కదా!!

సంధ్య రాఘవ ని వాటేసుకునే అవును అన్నట్టు తల ఊపుతుంది.

రాఘవ, సంధ్య, AE ఒకరి మొహాలు ఒకరు చూసుకుంటారు షాక్ లో.

214 EXT/INT. NAGESWARA RAO HOUSE - DAY 214

సంధ్య, రాఘవ నడుచుకుంటూ వస్తున్నారు. సంధ్య చేతిలో కూరగాయల బుట్ట ఉంది.

రాఘవ
అంటే నన్ను వద్దని వేరే పెళ్లి కి డిసైడ్ అయిపోయావ్.!!? నీకు నామీద లోవ్వ్ లేదు

సంధ్య
సిగ్గుండాలి ఆ మాట అనడానికి!! లక్ష సార్లు చెప్పా మా నాన్న గురించి. విన్నావా!? ఇప్పటికీ నీ హోటల్ బాగు అవ్వకపోతే నా పెళ్లి ఫిక్స్ అయిపోయేది

మాట్లాడుకుంటూ ఇంటికి వచ్చారు.

రాఘవ
ఎంటే ఎదో lucky ఛాన్స్ మిస్ అయినట్టు ఫీల్ అవుతున్నావ్. హ్యాండ్ ఇస్తావా ఏంటి

గిచ్చుతుంది. "ఆబా మావయ్యా" అని అరుస్తాడు.

ఇంటి దగ్గరికి రాగానే కొంచం సీరియస్ ముఖాలు పెట్టి జరగబోయే గొడవకి సిద్ధపడినట్టు. గేటు ఓపెన్ చేస్తారు.

కమల పెళ్ళిచూపుల వాళ్ళు వస్తున్నారు అనుకుని welcome స్మైల్ లో ఎదురు వచ్చి రాఘవ సంధ్య ని చూసి ఆగిపోతుంది.

నాగేశ్వరరావు లోపలి నుంచే

నాగేశ్వరరావు
వచ్చేసారా?

అంటూ బయటికి వచ్చి రాఘవ సంధ్య ని చూసి నిలబడిపోతాడు. ముఖం లో రంగులు మారిపోతు ఉంటాయి.

(CONTINUED)

Created using Celtx

CONTINUED: 2

రాఘవ
మావయ్యా, మొన్న అన్నవేవీ మనసులో పెట్టుకోకు.. డిసెంబర్ లో మంచి ముహూర్తాలు ఉన్నాయంట.. మంచిరోజు చూస్కుని మాట్లాడుకుందామా

అనగానే నాగేశ్వరరావు ఉగ్రంగా చూపు చూస్తాడు.

(THE END)

215 EXT/INT. GRUHAPRAVESAM HOUSE - DAY 215

గృహప్రవేశం బామ్మ ని ఇప్పుడు కిందకి దించుతున్నారు.

రాఘవ, సంధ్య కింద నిలబడి ఉన్నారు. స్వీట్స్ ఇస్తున్నారు శీను కి.

సంధ్య కి కొత్తగా పెళ్లి అయినట్టు కనపడుతోంది. బామ్మ కిందకి విష్ణు సహస్ర నామమ్ చదువుతూ రాఘవ వాళ్ళని చూసి

బామ్మ
సంధ్యా.. బ్యాంకులో ఉద్యోగం వచ్చిందటగా.. చాలా సంతోషం..

చిన్న కుదుపు వచ్చింది.

బామ్మ (CONT'D)
చిన్నగా దింపండిరా మీ మొహాలు మండ.

రాఘవ వైపు చూసి

బామ్మ (CONT'D)
రాఘవా.. కాశీ వెళ్తున్నా. మీ పెళ్ళికి వద్దామనుకున్నా. కానీ ఎక్కడా ఒపికుండట్లా.!!

సంధ్య
అయ్యో పర్లేదు బామ్మా.. కాశి నించి వచ్చాక ఇంటికి ఓ సారి రావాలి

బామ్మ
ఆ!!

వాళ్ళు నవ్వుకుంటూ బామ్మ గట్టిదే అనుకుంటూ బయలుదేరారు.

216 EXT. RAGHAVA HOTEL - DAY 216

అలా బండి మీద వస్తూ ఒక చిన్న గుడి దగ్గర ఆపారు.

బండి స్టాండ్ వేసి రాఘవ అక్కడే నిలబడ్డాడు. సంధ్య చెప్పులు విప్పేసి దండం పెట్టుకుని కొబ్బరికాయ కొట్టింది.

దండం పెట్టుకున్నాక అక్కడ్నించి నడుచుకుంటూ కొంచెం పక్కనే ఉన్న రాఘవ హోటల్ వైపు నడిచారు. Long shot. హోటల్ లో జనాలు ఫుల్ ఉన్నారు.

శివ
రా వదిన..

(CONTINUED)

CONTINUED: 2

రాఘవ
మాస్టర్.. మా ఆవిడకి మాంచి ఎగ్ దోస.

Long Shot. జనం కిటకిట లాడుతున్నారు రాఘవ హోటల్లో. టిఫిన్స్ కోసం తోసుకుంటున్నారు.

హోటల్ ని కొంచం develop చేసారు. ఆ మామిడి చెట్టు కింద కూడా టేబుల్స్ వేసారు.

అలా zoom out చేస్తే హోటల్ పక్కన చెత్త కుప్ప ఉండాల్సిన స్థలంలో చిన్న గుడి ఉంటుంది.

10 secs hold. Full high music.

217 EXT/INT. KONDALARAO HOUSE - DAY 217

రాఘవ ఇంట్లో సందడిగా ఉంటుంది. బంతిపూలు తోరణాలు కట్టి ఉంటాయ్ ఇల్లంతా. కొంచం వాడిపోయి ఉంటాయ్.

లక్ష్మి బయట కూర్చున్న వాళ్ళకి కాఫీ ఇస్తోంది.

కొండలరావు, మూర్తి, నాగేశ్వరరావు, గోపాల్ అక్కడే బయట కుర్చుని ఉన్నారు.

ఇంతలో కొండలరావు కి ఒక మెసేజ్ వచ్చింది. సాయి బాబా బొమ్మ ఉంది.. ఈ మెసేజ్ ని 10 సెకండ్స్ లో 10 మందికి షేర్ చేస్తే శుభవార్త వింటారు అని ఉంది.

వెంటనే దాన్ని డిలీట్ చేసి చిరాగ్గా జేబులో పెట్టుకుంటాడు "ఎదవ మెసేజ్ లు" అని.

మూర్తి జిల్లా ఎడిషన్ ఓపెన్ చేసాడు

కొండలరావు
ఇదుగో మూర్తి గారు, కాసేపు పేపరు చదవబాకండి. ఇంతకు మునుపు వొచ్చిన మెసేజ్ మళ్ళీ వచ్చింది.

మూర్తి
కాసేపాగి చదివితే ఇందులో ఉన్న న్యూస్ మారిపోద్దా? భలే వాడివయ్యా

పేపర్ తిరగేయగానే expression మార్చేస్తాడు.

మూర్తి (CONT'D)
"అధికారుల రోడ్డాట"

అని న్యూస్ ఫాస్ట్ గా చూస్తూ..

మూర్తి (CONT'D)
ఇదో కొండలరావు నువ్వన్నట్టే సంతమాగులూరు హైవే గురించే న్యూస్..

కొండలరావు
ఎదిటియ్యి..

(CONTINUED)

CONTINUED: 2

అని లాక్కుంటాడు.

నాగేశ్వరరావు కాఫీ మింగుతూ కంగారు గా లుక్ ఇస్తున్నాడు. ఇప్పుడు పెద్ద బాంబు లాంటి news బయటికి రాబోతోంది అని.

పేపర్ లాగేస్కోని బడ బడా ఫాస్ట్ గా చదువుతూ ఉంటాడు అర్థం కాకుండా

కొండలరావు (CONT'D)
ఈడు ఎవంటాడు మూర్తిగారు ఫైనల్ గా..

మూర్తి
ఆ mla అక్కడే ఒక లాండు కొన్నాడంట..
ఆయనకి తగ్గట్టుగా highway plan
మార్పించాడంట. ఆ విషయం మీడియా కి లీక్
అయ్యింది. అదో పెద్ద రచ్చ అయ్యేసరికి..
ఇప్పుడు ఆ plan లో మార్పు ఏం లేదు పాత
plan ప్రకారమే రోడ్డు వేస్తారు అని రాసారు.

నాగేశ్వరరావు షాక్. కాఫీ తాగేవాడు కాస్తా కొరబోతుంది

కొండలరావు
ఇంతకీ మన ల్యాండ్ రేట్ ఉన్నట్టా పోయినట్టా

మూర్తి
ఉంది లే కొండల్రావ్ ఎప్పుడూ అదే గోలా

కొండలరావు
అమ్మా... ఏందీ నా దరిద్రం పోయినట్టుందిగా

అని నాగేశ్వరరావు వైపు చూసి నవ్వి కొండలరావు నాగేశ్వరరావు తోడ మీద కొడతాడు.

నాగేశ్వరరావు
అమ్మాయొచ్చిన వేళా విశేషం బావా.

అని ఇబ్బంది గా నవ్వుతాడు.

కొండలరావు
అవునవును. (నవ్వి) ఒక్క నిమిశం గుండె
ఆగినట్టైంది బావా

ఇబ్బందిగా నవ్వుతాడు నాగేశ్వరరావు.

218 INT. GOUTAMI HOUSE - DAY 218

గోపాల్, గోపాల్ వాళ్ళమ్మ, బామ్మ, రాఘవ గౌతమి వాళ్ళ ఇంట్లో ఉన్నారు.

గౌతమి వాళ్ళ నాన్న తాగేసి ఉన్నాడు. గోపాల్ వేనక రాఘవ నించొని ఉన్నాడు.

గౌతమి నాన్న
అంతా బానే ఉంది గానీ.. మీది మాది ఓ కులం
కాదుగా. ఆట్టా సేస్కోడం మా ఇంటా వంటా
లేదు.. మేవు అసలే పరువు గలోళ్ళం

అంటాడు.

(CONTINUED)

CONTINUED: 2

గౌతమి వాళ్ళ నాన్న వైపు సీరియస్ గా చూస్తుంది.

ఒక్కసారిగా రాఘువ, గోపాల్ షాక్. ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూస్కుంటారు.

219 EXT. MALLIKARJUNA RAO HOUSE - DAY 219

సురేంద్ర ఊరు అందరి ముందు అంజయ్య కి డబ్బులిస్తాడు. చాలా మర్యాదగా ఇస్తాడు.

సురేంద్ర
ఇదిగో అంజయ్య నీ డబ్బులు.. కాస్త ఆలస్యం అయ్యింది ఏమనుకోబాకూ..

అంజయ్య సంతోషంగా నవ్వుతాడు. పక్కన ఉన్నోళ్ళు ఆశగా చూస్తూ

ఒకడు
లక్ష కే సంవత్సరం తీస్కుంటే ఇక నా మూడ్లక్షలు ఎప్పుడిస్తావబ్బాయ్?

సురేంద్ర
మొన్నేగా ఆ కాంట్రాక్టర్ గాడు దొరికాడు.. ఆ కేసు తెలనివ్వండి అందరికి ఇచ్చేస్తా..

అని లోపలికి వెళ్ళిపోయాడు.

అంజయ్య ముఖంలో వెయ్యి వాట్ల వెలుగు. దండం పెట్టేసి సైకిల్ మీద ఫాస్ట్ గా వెళ్తాడు.

220 EXT. MURTHY HOUSE - MORNING 220

మూర్తి ఇంటి బయట బట్టలు సర్దుకుని సూట్ కేసు లతో రెడీ గా ఉంటాడు.

అంజయ్య
పంతులు గారు సురేంద్ర డబ్బులిచ్చేసాడు

అని తనకి ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తాడు

అంజయ్య (CONT'D)
ఏందీ ఊరు బోతన్నారా?

మూర్తి
ఆ అమెరికా.. మనవడు బుట్టాడ్రా. ఇక వెళ్ళక తప్పేలా లేదు!

కట్.

221 EXT. GUNTUR CENTER - DAY 221

రాఘువ, గోపాల్ బండి మీద వెళ్తూ ఒక సెంటర్లో ఆపుతాడు రాఘువ.

రాఘువ
వెళ్లి అడగరా

గోపాల్ బండి దిగి, ఒక బడ్డీ కొట్టు దగ్గర పేపర్ చదువుతున్న ఒక పెద్దాయన్ని

(CONTINUED)

CONTINUED: 2

గోపాల్
మాష్టారు.. ఇక్కడ దగ్గరలో ఏదైనా మంచి టిఫిన్ సెంటర్ ఉందా?

ఆ పక్కనున్నోడు లేచి

పక్కనోడు
ఈ పక్క సందులో straightగా పొయ్యి రైట్ తిరుగు.. ఓ పెద్ద చెట్టు వస్తది.. చెట్టు వెనకాల కనపడకుండా ఒక హోటల్ ఉంటద్ధి. రాఘవ టిఫిన్ సెంటర్.. ఆడ తిను.. చట్నీ అదిరిపోద్ది

అనగానే గోపాల్ ఆశ్చర్యం లో ఎనక్కి తిరిగి చూస్తాడు. ఫాస్ట్ గా వచ్చి

గోపాల్
నా కొడకా.. నిజంగానే చెప్పుకుంటున్నారు రా నీ గురించి..

రాఘవ
మరేమనుకున్నావ్? ఎక్కు

రాఘవ కూలింగ్ గ్లాస్సెస్ పెడతాడు స్టైల్ గా. గోపాల్ బండి ఎక్కుతాడు. బండి స్టార్ట్ చేసి వెళ్తారు.

222 EXT. RAGHAVA HOTEL - DAY 222

ఇద్దరూ కలిసి బండి మీద రాఘవ హోటల్ కి వస్తారు.

వీళ్ళ హోటల్ ఎదురుగా కొత్తగా ఎవరో టిఫిన్ సెంటర్ పెడుతూ ఉంటారు. హోటల్ పేరు మీద కర్టెన్ లాంటిది కప్పి ఉంటుంది.

గోపాల్
నీకెవరో competition కి వస్తున్నట్టున్నారు రోయ్

రాఘవ చూసి నవ్వుతాడు.

రాఘవ
రానీరా.. మన చట్నీ ని కొట్టేవాడు లేడు.

బండి దిగి లోపలి వెళ్తాడు రాఘవ. గోపాల్ వెనక్కి తిరిగి

గోపాల్
నాకు బజ్జి పట్రా రా

ఇంతలో ఎదురు హోటల్ వాళ్ళు పేరు మీద గుడ్డ తీస్తారు.

చూస్తే "న్యూ రాఘవ టిఫిన్ సెంటర్" అని ఉంటుంది.

చూసి ఇద్దరు షాక్. ఇద్దరికీ కోపం వస్తుంది ఫుల్లుగా.. గోపాల్ వెంటనే పెద్దగా అరుస్తూ

గోపాల్ (CONT'D)
రేయ్ .. ఎవడ్రాడు మా హోటల్ పేరు పెట్టుకున్నాడు.. నా కోడకల్లార

అని అరుస్తూ ఫాస్ట్ గా అవతల వైపు కి నడుస్తాడు. వెనక రాఘవ ఫాలో

(CONTINUED)

అవుతాడు.

THERE IS NO END

DIP TO BLACK